ఆంధ్రసచిత్రవార పత్రిక

“డిస్నీలాండ్”

30-11-62


★

25 నయాపైసలు





పేజీ తిప్పాలని కోరేవారందరూ చేతులెత్తండి!



NGB/8B-TEL


ఇదంతా ఎలా? నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకులో సుశీల డబ్బు దాచుకున్నది. మొదట 5 రూపాయలతోనే ఆ బ్యాంకులో సుశీల సేవింగ్స్ ఖాతా ప్రారంభించుకుంది. ఆమె డబ్బు సురక్షితంగా వుండడమేగాక పాలీనా నూటికి 3 రూపాయలు వడ్డీకూడా లభించింది. ప్రతి నెలా ఎంత మిగుల్చుకొనగలిగితే అంతా ఆ బ్యాంకిలో సుశీల దాచుకొనేది. కాగా కొద్దికాలంలోనే అది పెద్ద మొత్తమైంది. ఆమె తెలివైనది. భవిష్యత్తుకు, తన కుటుంబానికి, ముమ్ముందు సౌఖ్యం అనుభవించడానికిగాను ఆమె దాచుకొనడం ప్రారంభించింది.

మీ కుటుంబంకొరకై డబ్బు దాయాలని మీ రెన్నడైనా ఆలోచించారా?

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిడ్.,

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది – మెంబర్ల బాధ్యత పరిమితం

బ్రాంచిలు: మద్రాసు: 3, నార్త్ బీచ్ రోడ్డు; 378 నేతాజీ సుభాస్ చంద్రబోస్ రోడ్డు, (లామెడ్స్ బ్రాంచి); 6, ఆర్మీనియన్ స్ట్రీట్; 158, మౌంట్ రోడ్డు. హైదరాబాద్: అబీడ్ రోడ్.



ఈ పుస్తకం ఉచితం

కుటుంబ నియంత్రణ వల్ల సులభంగా వినూత్న భోగ భాగ్యాలను మీరెలా పొందగలరో యిది తెల్పుతుంది

'ప్లాన్డ్ ఫామిలీస్' (పరిమితమైన సంసారములు)-యీ పుస్తకం వివాహితులందరు చదువతగినది. ఇందు ఎంతో గడ్డు సమస్యలు స్పష్టముగా చర్చింపబడినవి.

ఇది యదార్థమైనది – డ్యూరెక్స్ గర్భ నిరోధక సాధనముల గూర్చి వివరాలున్నాయి యిది ఉచితం! వేరే పుస్తకం కొరకు యీ కూపను పోస్టు చేయండి

ఎల్. డి. సైమూర్ & కొ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
డిపార్టుమెంటు ASVP వల్కన్ ఇన్సూరెన్స్ బిల్డింగ్స్,
చర్చిగేటు, బొంబాయి-1

డ్యూరెక్స్, డ్యూరోపాక్ గర్భ నిరోధక సాధనములకు ఏజంట్లు
దయచేసి "ప్లాన్డ్‌ఫామిలీస్" ఉచిత ప్రతి ఒకటి నాకు సాదారణ కవరులో పంపుడు. నేను వయోజనుడను.

పేరు & విలాసము ____________________
(ఇంగ్లీషులో) ____________________

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్‌తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4" × 2", 4" × 4" చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి.



పెప్స్ గొంతు మరియు

గుండె బిళ్లలను మీరు సేవించేయెడల మీ దగ్గు త్వరితంగా పోవును

పెప్స్‌ను చప్పరించి, పొగ్గుని నివారించే ఔషధముల సువాసనకల ఆవిరులను ఆస్వాదించండి, అవి గొంతు నొప్పి, రొమ్ము పడిసెము, దగ్గు చేత జలుబునుగలిగించే క్రిములను చంపును. పెప్స్ రక్షణ నివారణను గలిగించి క్రిములను నిర్మూలించును.



ఇందులో హానికర మైనదేమీ లేదు పిల్లలకు సురక్షితంగా ఇవ్వవచ్చును. రొమ్ము పడిసెములు గొంతు నొప్పి, పడిసెము, అధిక కఫము జలుబులను దగ్గులను త్వరితంగా నివారించును

అందరు వ్యాపారులందరివద్ద అమ్మబడుచున్నవి
టి. జె. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లిమి

సోల్ ఏజంట్లు : దాదా & కంపెనీ,
86, [illegible] వీధి, మద్రాసు—1.

జల్లుకొనిని ప్రతిసారీ ఈ టాల్కం పౌడరు మీ చర్మానికి రెట్టింపు రక్షణ సమకూరుస్తుంది



కుటికురా టాల్కం పౌడరు మూలంగా మీకు చేకూరే లాభం యిదే. మీ చర్మానికి ఇది రక్షణ కల్పించిన విధంగా, మరే పౌడరూ కలిగించదు. దీనికి కారణం కుటికురాలో తగుమాత్రం ఔషధాలు కలియటమే.

కుటికురా చెంటిని పేయనీయదు. చికాకు కలిగించే చర్మాన్ని శాంతపరుస్తుంది. చెమటపట్టించే చమటను పీల్చి, మిమ్ము రోజంతా పూవులా సువాసనగా వుంచుతుంది. దీనికి చేర్చిన ఒక ప్రత్యేకమైన సువాసన మీకెంతో ఉత్తేజాన్ని కలిగిస్తుంది. ఈ నాడే ఒక కుటికురా డబ్బా కొనండి. ఈ టాల్కం పౌడరుకు 110 సంవత్సరాల సాంప్రదాయముంది.

కుటికురా

కుటుంబానికి అంతటికీ పనికివచ్చే బహుళ ప్రయోజనకరమైన టాల్కం పౌడరు

కుటికురా ఆయింట్‌మెంట్. పుండ్లను మాన్పుతుంది. చంటి పూతనూ, చర్మపురదనూ మాన్పి చర్మారోగ్యాన్ని కాపాడుతుంది

NATIONAL C.30162A

ఉత్తరాలు

ముఖచిత్రం

9—11—62 తేది సచిత్ర వారపత్రిక ముఖచిత్రమునందలి "మా అబ్బాయి బాగా ఎదిగినట్టున్నాడే" కార్టూనునందలి హాస్యము మా కర్థము గాకున్నది. దానిని విశదీకరించెదరా ?

జయా (హైదరాబాద్)

* * *

ఈ సంచికలో మా అభిమాన సినీ నటుడు బాలయ్యతో పరిచయం చాల బాగుంది. శ్రీమతి బాలయ్య ఫోటో ప్రచురించినందుకు చాల సంతోషం.

రాధ, విజయ (కాములాపురం)

* * *

రాజశ్రీ ముఖచిత్రము కనుల విందుగా ఉన్నది.

చివటం వీరరాఘవరావు, ముచ్చెర్ల నాగేశ్వరరావు, (విశాఖపట్నం)

కార్టూన్

16—11—62 సంచికలో ఒక కార్టూన్ శ్రీ మహావిష్ణు శేషతల్పము ఆ లక్ష్మీదేవిచేత చాలా అసభ్యంగా అన్నట్లు చిత్రీకరించినది వేశారు. పురాణ దంపతులను ఆక్షేపించేవి వేయడం ఏమీ బాగా లేదు. మీమీద మాకున్న గౌరవం తగ్గుతూ ఉంది.

పి. మనవాళ్లయ్యనాయుడు (విశాఖపట్నం)

చదువు ప్రావు

ఏమండీ ! చదువుప్రావుగారూ ! మీరు ఈమధ్య పత్రికలో కనబడుటలేదేమండీ ? కొంపదీసి చైనా వాళ్లతో యుద్ధం చేయటానికి వెళ్లారేమిటి.

ఎం. సత్య (హైదరాబాద్)

సరాగమాల

16—11—62 వ తేది సంచిక 'సరాగమాల' శీర్షికలో వి. ఎ. కె. రంగారావుగారు "పెండ్యాల ఇంతవరకు సినిమాలలో కాని, ప్రైవేటు రికార్డులలో కాని పాడలేదు" అని వ్యక్తం చేశారు. కాని, "ప్రభో! మరల నలుకవేలా ?" రికార్డు పెండ్యాల వారు పాడినదే అనుకుంటాను.

ఎ. ఎస్. రావు (అసన్‌సోల్)

* * *

ఈమధ్య రెండు వారములుగా సరాగమాలలో రంగారావుగారు అనుకరణ సంగీతం వినిపించే వారిలో కేవలం ఒక్క దక్షిణామూర్తి గారినే విమర్శించటం ఏమి భావ్యంగా లేదు. తెలుగు సినిమా రంగంలోని సంగీత దర్శకులలో అనుకరణ సంగీతం వినిపించేవారు ఒక్క దక్షిణామూర్తిగారే కాదు. దాదాపు ఉన్న సంగీత దర్శకులంతా ఎప్పుడో ఒక్కసారి కాకపోతే ఒక్కసారైనా అనుకరణ సంగీతం వినిపించినవారే. సంగీత దర్శకులు శ్రీ ఎస్. రాజేశ్వరరావుగారు "భలేరాముడు" లో, "దాగుడు మూతలు దాలుసురా" అనే పాట శంకర్ జైకిషన్ సంగీతం వినిపించిన "మ్యాధిల్లీ" లోని భాంగ్రా పాటకు అనుకరణ కాదా ? "రాణి రత్నప్రభ" లో "అనురాగము విండిన ఈ రేయి" అనే పాట "నౌరంగ్" లో సి. రామచంద్ర వినిపించిన "ఆ దిల్‌సె దిల్" అనే పాటకు అనుకరణ కాదా ? శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు 'భాగ్యరేఖ' లో వినిపించిన "మనసూగే ప్రియ తను ఊగే" అన్న పాట "నాగిన్" లో హేమంత్ కుమార్ వినిపించిన "తన్‌డోలెమెరామన్ డోలే" అనే పాటకు అనుకరణ కాదా ? "వెలుగు నీడలు"లో "హాయి హాయిగా జాబిల్లి రేయి" అనే పాట 'నయా సంసార్' లో చిత్రగుప్త వినిపించిన "చందాలోరియా సెగేరి" అనే పాటకు కాపీ కాదా ? ఇక ఘంటసాల—వారిని తీసుకుంటే వీరిచ్చే సంగీతంలో కాపీ పాట లేకుండ ఉండదేమో అని అనిపిస్తుంది. వారి "శభాష్‌రాముడు", "శాంతినివాసం", "శభాష్‌రాజా" లలో ఒక్కొక్కదానిలో 6 అనుకరణ పాటలకు తక్కువ లేవు. గనుక విమర్శ చేసేముందు ఒక్కరినే కాకుండా అందరిని దృష్టిలో పెట్టుకొని విమర్శిస్తే బావుంటుంది.

నాగమణి (చిలకలపూడి)

* * *

దాదాపిక పెలస్నర క్రిందట పాతకు లోకరు 'లగ్‌తీ నహీహై దిల్‌మేరా' అన్నపాట (మహమ్మద్ రఫీ పాడినది కాక వేరొకటి) గురించి వివరా లడిగారు. నాకు తెలిసినంతమటుకు వ్రాస్తున్నాను. 'హబీబ్ అహ్మద్' అనే గాయకుడు పాడారాపాటను) రికార్డు నెం. ఎన్ 88048 (హెచ్. ఎమ్. వి.) దీనికి సంగీత దర్శకత్వం 'సరస్వతీదేవి' అట. విని తీరవలసిన రికార్డులలో ఇదొకటి.

ఇదే పాటను పాకిస్తానీ గాయకుడు 'సలీమ్ రజా', అమరసైగల్ కూడా పాడారు. కాని వరుసలు (ట్యూన్) వేరుగా ఉన్నవి. వివరాలు మాత్రం నాకు తెలియలేదు. ఎవరైనా తెల్పితే సంతోషిస్తాను. సరాగమాల రంగారావుగారి రికార్డుల ప్రశ్నకు సమాధాన మిస్తారనే ఉద్దేశ్యం, ఈ జాబు అలస్యంగా వ్రాయవలసి వచ్చింది.

జి. రవీంద్రబాబు (సీలాపి)

* * *

"సువర్ణసుందరి" సినిమాలో జిక్కి పాడిన "జగదీశ్వరా, పాహి పరమేశ్వరా" అనే పాటలోని సాహిత్యము సినిమాలో ఒకరీతిగాను, రికార్డులో మరియొక రీతిగాను కనుపించుచున్నది. అది ఏమిటంటే "ప్రమధులు పాడ, ఫణిగణమాడ" అని సినిమాలో ఉంటే, రికార్డులో "రారా మునీంద్ర, భోగము తీర" అని ఉంది. రికార్డులోని పాట సాహిత్యము సినిమాలో వినిపించకుండ "ప్రమధులు పాడ, ఫణిగణమాడ" అనే సాహిత్యములో పాడించుటకు గల కారణ మేమిటో తెలియజేస్తారా. అదే సినిమాలో రాక్షసుని పాట "కన్నెపిల్ల మక్కువ విన్నావా కమండలము" పాడిన గాయకు డెవరో తెలియజేస్తే సంతోషిస్తా.

ముక్కిరెడ్డి లక్ష్మీసుందరి (కాకినాడ) ★

రచయితలకు విజ్ఞప్తి

రచయితలు తమ రచనలతోను, రేఖా చిత్రముల తోను, తగినన్ని తపాలా బిళ్ళలు అంటించి, చిరునామా వ్రాసిన కవర్లు జతచేసి పంప గోరుతాము. అట్లా పంపితేనే నిరాకరించిన రచనలను మరి కొంత త్వరగా త్రిప్పి పంపటం సాధ్యమవుతుంది.

కథ కాని కథల రచయితలకు విజ్ఞప్తి

రచయితలీశీర్షికకు కేవలం 'హాస్య సంఘటనల'నే పంపుతున్నారు. నిత్యజీవితంలో చిత్రవిచిత్రాలైన సంఘటనలెన్నో తటస్థిస్తూ ఉంటాయి. వాటిని గురించి కూడా వ్రాస్తే బాగుంటుందని రచయితలకు మనవిచేస్తున్నాము.

ఆంధ్రసచిత్రవార పత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

*

శుక్రవారం: 30—11—62
శుభకృత్ సం॥ మార్గశిర ॥ శు॥ తదియ
సంపుటము : 55 సంచిక : 13

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా
వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద (Sea Mail) రు. 20.00. (విమానంద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా: 135.00.)

*

విడిప్రతి : 25 న.పై.
సంవత్సర చందా : 13-0-0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
I, తంబుచెట్టి వీధి, మద్రాసు-1



ముఖచిత్రం.

మనలోమాట

ఇటీవల మేము జరిపిన పోటీలో రెండవ బహుమతిపొందిన నవల త్వరలోనే ప్రారంభించగలమని పోయినవారం వ్రాశాము. ఈ నవలకు సంబంధించిన వివరాలు వచ్చేవారం ప్రచురిస్తాము!

*　　*　　*

ఒక పాఠకునివద్దనుంచి వింత సూచన ఒకటి వచ్చింది. పత్రిక వెల ముప్పది నయాపైసలుచేసి, ఎక్కువగా వచ్చిన అయిదు నయాపైసలూ 'జాతీయ రక్షణ నిధి'కి పంపమని ఈ పాఠకుని సలహా! కాని, నిధికి ఇచ్చే విరాళాలు నేరుగానే ఇస్తే బాగుంటుందని మా అభిప్రాయం...

*　　*　　*

న్యూస్‌ప్రింట్ కొరతవల్ల, ఆరు మాసములకు తక్కువ చందా అంగీకరించలేకపోతున్నాము. స్థానిక ఏజంటువద్ద చందాదారులయ్యే పాఠకులు ఈ విషయాన్ని గమనించ కోరుతున్నాము.


లోకంపోకడ



ఆహా! చూశారా? అదండీ పెకింగు శత్రునికి ప్రజలుచేసే సన్మానం!

విషయానుక్రమణిక


రష్యా
చైనా దురాక్రమణ అనే
తత్వం గోడ
శాంతి పథకాలతో తలబాదుకుంటున్న నాసర్
భారతసైనిక ఖైదీలను లోపల వుంచిబాం బాగా చూస్తు
కాని నన్నొకమారు చూడనిస్తారా?
రెడ్ క్రాస్
మనవాళ్ళు భారతీయుల చేతుల్లో కుప్పలు కుప్పలు హతమై పోతున్నారు బాస్!
OOMMEN



శ్రీ మాన్స్‌ఫీల్డ్ నాయకత్వాన మన దేశంలో పర్యటిస్తున్న అమెరికన్ సెనెటర్ల సంఘం.

పొదుపు బోధిస్తూ పొదుపు చేయని ప్రభుత్వం

శ్రీ కృష్ణ

మన రాజధాని 'కృష్ణమీనన్ బహిష్కరణోద్యమం'నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్నది. కేంద్రమంత్రివర్గంనుండి తప్పుకున్ననాడు (ఆ సంగతి ఇంకా గెజిట్‌లో వేయలేదు) శ్రీకృష్ణమీనన్ ధైర్యంగా ప్రజల కంటబడ్డారు. అంతేకాదు. తన రాజీనామా దరిమిలా మంత్రివర్గంమీద విశ్వాసం కోరుతూ ప్రధానమంత్రి చేసే ప్రసంగం వినేందుకు లోక్‌సభకు హాజరయ్యారు. అయితే రాజీనామా అంగీకరించినట్లు అధికార ప్రకటన వెలువడిన రోజునుంచి ఆయన లోక్‌సభకు హాజరుకావటం మానేశారు. ఏం చేస్తాం మరి! ఆయన రక్షణవిధానమంతా వెనకడుగే వేసిందాయె!... అందుకనే మహారాష్ట్ర ముఖ్యమంత్రిగాఉన్నవ్యక్తి శ్రీ చవాన్‌ను రక్షణ మంత్రిగాను, ఆయనకు సలహాదారుడుగా పదవీవిరమణచేసిన జనరల్ థోరాట్‌ను నియమించటం జరిగింది. శ్రీ కృష్ణమీనన్ తన సేవలను సరిగా ఉపయోగించనీయని కారణంగా పదవీవిరమణ చేసిన వైస్ఎయిర్‌మార్షల్ లాల్‌ను విమానాల కొనుగోలు అధికారిగా నియమించారు. విదేశాల్లో మన రాయబార కార్యాలయాలకు సైనిక సలహాదార్లుగా వున్నవారిని వెనక్కు పిలిపించాలనే విషయంకూడా పరిశీలనలో ఉంది.

శ్రీ కృష్ణమీనన్‌ను గురించి ఏవో నాలుగైదు గాలివార్తలు వినిపిస్తున్నాయి. ఆయన్ను ప్రణాళికా సంఘంలో సభ్యుడుగా ఉంచే విషయాన్ని వ్యాఖ్యాతలు, ఐక్యరాజ్యసమితిలో మన ప్రతినిధి వర్గ నాయకుడుగా ఉంచేవిషయం ప్రధాని శ్రీ నెహ్రూ స్వయంగానూ పరిశీలిస్తున్నారట. ప్రణాళికా సంఘ సభ్యత్వం విషయం కొంత సులభకేం సంబంధంలేదు. కేంద్ర మంత్రివర్గంలోని సభ్యులకు, ప్రణాళికా సంఘ సభ్యులకు మాత్రమే ప్రవేశం ఉంటున్నది. ఉదాహరణకు శ్రీ టి. ఎన్. సింగ్ విషయం తీసుకుందాం. ఆయన లోక్‌సభ సభ్యుడుగా ఉండగా, పబ్లిక్ అకౌంట్సు కమిటీ అధ్యక్షుడుగా ఉండేవారు; ప్రణాళికా సంఘ సభ్యుడుగా నియామకం జరిగిన వెంటనే ఆయన తమ పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాల్సివచ్చింది. ప్రధానమంత్రి మామూలుకు భిన్నంగా ఏదైనా క్రొత్త సంప్రదాయాన్ని నెలకొల్పితే చెప్పలేం; లేకపోతే శ్రీ కృష్ణమీనన్ ప్రణాళికాసంఘ సభ్యత్వానికో, లోక్‌సభ సభ్యత్వానికో వీళ్ళు వదులుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత నిబంధనల ననుసరించి ఆయన మంత్రివర్గంలో లేకుండా ప్రణాళికా సంఘ సభ్యుడుగా, లోక్‌సభ సభ్యుడుగా ఉండే అవకాశం సున్న! కాకపోతే శ్రీ మీనన్ పూర్తి కాలాన్ని వినియోగించే ప్రణాళికా సంఘ సభ్యుడుగా, క్రమంగా వేతనాన్ని పుచ్చుకుంటూ, కేంద్రమంత్రి గౌరవాన్ని పొందితే పొందవచ్చు.

ఇక సమితిలో మన ప్రతినిధివర్గ నాయకత్వం అనేది ప్రధానమంత్రి ఇచ్చేనజరానా అవుతుంది ఎటూ ఈ విషయం రానేవచ్చింది గనుక— దేశంలో ప్రతి వర్గం, అశేష ప్రజానీకం (కమ్యూనిస్టులు మాత్రం కాదు) మాకు నమ్మకంలేదో అని మొత్తుకుంటున్నప్పుడు ఆ వ్యక్తిని సమితిలో మన ప్రతినిధివర్గ నాయకత్వం వహించమనటం సమంజసమా అనేది ఆలోచిస్తే మంచిది. ఆయన చేసే ఏ ప్రకటనకైనా 'ఈతడు ప్రజాభిమానం కోల్పోయిన వ్యక్తి, దేశాని కితని నాయకత్వం అక్కర లేదు'' అనే పేరుతో సవాలు చేయవచ్చు.

ఇంతకీ అర్థంకాని విషయంల్లా ఒక్కటే. పార్టీ, ప్రజలు, మా కక్కర్లేదు పొమ్మన్నాని పదవి నుండి బయటకు పంపినా, ఇంకా శ్రీ మీనన్ ఇలాంటి చిల్లర హోదాలకు ఎందుకు ప్రాకులాడుతున్నట్లు? ఈ పరిస్థితుల్లో ఇంకొక రెవరైనా ఐతే, ఈపాటికి తనంతట తానే రాజీనామా పారేసి వచ్చేవారు. ఆయ నిప్పుడు దేశాని కక్కర లేని వ్యక్తి. తాము దేశానికి చేయదలుచుకున్న సేవలు ఏవైనావుంటే ఇంకో రంగంలో సాగించాల్సిన సమయం ఇది.

అసలు సంగతి చెప్పాలంటే శ్రీ కృష్ణమీనన్ ఏ ఇతర కాంగ్రెస్ మంత్రులకూ తీసిపోరు. అంతా పొదుపు ఉద్యమాన్ని గూర్చి ఉపన్యాసా లిచ్చేవాళ్ళే. పైగా ఓ పద్దెనిమిది మంది మంత్రులు, పన్నెండు మంది సహాయ మంత్రులు, ఇరవై ఇద్దరు ఉప మంత్రులు ఇంకా ఓ ఏడుగురు పార్లమెంటరీ కార్యదర్శులు-వీళ్ళ కూటమి దేశంలో యుద్ధ ప్రయత్నాలు సాగించాలంటే తామంతా ఉట్టిగట్టుకుని ఉండాలని అభిప్రాయపడుతుంది! 'వీళ్ళందరికీ దేశంమీద ప్రేమ పొంగిపొర్లిపోతున్నందువల్లనే పాపం వీళ్ళు తమని పదవులనించి విడుదల చేయ వలసిందని ప్రధానమంత్రి నొక్కరూ అడగలేక పోతున్నారు. శ్రీమతి ఇందిరా గాంధీ మాదిరిగా ఏవో చిన్న చిన్న నగలిచ్చారా దేశానికి సేవ చేద్దామని ఎవ్వరూ అనుకోరు!

సరే! ఈ మహానాయక సంఘం ఏం చేస్తున్నట్లు? ఓ ఉపమంత్రి కేథరులు ఇటీవలనే కొన్నాళ్ళపాటు జపాన్‌కు వినోదయాత్ర చేసి వచ్చారు. మళ్ళీ ఆస్ట్రేలియా వెళ్ళేందుకు మూటాముల్లె సర్దుకుంటున్నారు. ఇంకో ఉపమంత్రి పదవిలో నియామకం అయి కాక ముందే భార్యాపుత్ర సమేతంగా బొంబాయి, పూనాలకు వెళ్ళారు. ఆ తరువాత సకుటుంబంగా కాస్త విశ్రాంతి తీసు కోవాలనిపించి కాశ్మీరు వెళ్ళారు. ఆ తరువాత, అజంతా గుహాలయాలు, రామేశ్వరం, ధనుష్కోటి, ఊటీ ఇత్యాది పుణ్యక్షేత్రాలం జుట్టి వచ్చేటందుకు తీర్థయాత్రకు వెళ్ళారు. పొదుపంటే ఇదే మరి! అవతల స్త్రీ పురుషులు మాతృదేశ సంరక్షణకు తమ సర్వస్వాన్ని ధారపోస్తున్నారు. 1962—63 సం. లో పన్నులు 71 కోట్ల దాకా పెంచినా, పన్ను చెల్లించేవాడు నోరు మూసుకుని ఊరుకున్నాడు. అటు యుద్ధరంగంలో మన జవానులు తమ జవసత్త్వాలను, ప్రాణాలను ధారపోస్తున్నారు. ఇక్కడ మన కాంగ్రెసు-మంత్రులు ముఖ్యంగా ఉపమంత్రులు దేశంమీద డబ్బుతో దేశాలంబడి తిరుగుతున్నారు! ప్రగతికోసం తీసుకున్న డబ్బు గతి ఇలా ఉంది.

ఆ అన్నట్లు అసలు సమస్యలో ఇది ఒక పాలు మాత్రమే. వీళ్ళంతా గాంధీ మహాత్ముని శిష్యులు గనుక, తాము అసమర్థులుగానో, అనవసరంగానో ఉన్నట్లు తోచినప్పుడు పదవులు తామే వదులుకుంటారని దేశం అనుకుంది. కాని ఆచరణలో మాత్రం అది పూజ్యంగా ఉంది. వీళ్ళిప్పుడు మనం 'తప్పుకోండయ్యా' అన్నా పోయేటట్లు లేరు. కాకపోతే ప్రధాన మంత్రి వీళ్ళను బయటికి పంపితే అప్పుడు నోరు విప్పుతారు. అసలు కొంతమందిని బయటికి పంపుతున్నారు కూడాను! ★



కోమలాదేవి

జరిగిన కథ

రామచంద్ర పురవాస్తవ్యుడు ప్రసాద రావుగారి కుమార్తె. నిర్మలకు అజంతా విహారాలకు వెళ్తుండగా త్రోవలో కారు చెడిపోయి ప్రయాణంసాగక బాధ పడుతున్న ఓ లెక్చరర్ ఆయనభార్య రుక్మిణమ్మతో పరిచయం ఏర్పడుతుంది. రుక్మిణమ్మగారు నిర్మలకు తన అక్కగారి కుమారుడు ప్రకాశ్‌తోను, వసంతకు వేట్లపాలెంలోని ఖదిపంతులుతో వివాహం జరుపిస్తుంది. నళినీ, కుసుమలకు కూడా ప్రసాదరావుగారు వివాహాలు చేస్తారు. కోడంటికం భరించలేని కుసుమను భర్త అనుమతిలో ప్రసాద రావుగారు ఇంటికి తీసుకువస్తారు. ప్రకాశ్‌ను మన స్థిమితం తప్పగా బొంబాయి పిచ్చి ఆస్పత్రిలో చేరుస్తారు. రాజారావుగారు తను తాతగారికి పిచ్చి ఉండేదన్న విషయాన్ని వెల్లడిస్తారు. భర్త వ్యసనాలకు లోనయ్యాడని విని కుసుమ ఆత్మహత్యకు పూనుకుంటుంది. ఈ సంగతి విన్న సుబ్బారావు అన్నను ఇంటినుంచి వెళ్ళగొట్టి, భార్యదగ్గరకు బయలేర్దాడు. డాక్టరు శాంత నిర్మలకు తనగాథ చెప్తుంది. నిర్మల చెల్లెలు వసంత చనిపోతుంది, రాథ అనే ఓ దిక్కులేని అమ్మాయి బిడ్డను నిర్మల పెంపడానికి తీసుకుంటుంది.

11

ఒక రోజు సాయంత్రం నిర్మల—వాళ్ళింటి కెవరో అతిథు లొచ్చారు. నిర్మల హాల్లో కెళ్ళింది. ఆ వచ్చిన వ్యక్తిని చూడగానే సంభ్రమాశ్చర్యం కలిగింది.

"లీల పిన్నీ" అంది.

"నాను లీల పిన్నినే" అంది వాళ్ళ లెక్చరర్ లీల నవ్వుతూ.

ముగ్గురు బిడ్డలను, భర్తను పరిచయం చేసింది లీల. అందర్నీ కూచోబెట్టింది నిర్మల. లోపల కెళ్ళి అత్తగారిని, మాలతిని పిలుచుకువచ్చి పరిచయం చేసింది. చాలసేపు బోలెడు కబుర్లు చెప్పుకున్నారు.

లీల—భర్తకు మిరియాలగూడకు అసిస్టెంటు ఇంజనీరుగా బదిలీ అయింది. హైదరాబాద్‌లో దిగారు. నిర్మలను చూచి వెడదామని వచ్చింది.

స్వతహాగా లీల చాల నెమ్మది గలది. ఎక్కువ మాట్లాడదు. ఇతరుల నేవిధంగాను నొప్పించదు. ప్రతి మాట, ప్రతి పని అర్థవంతంగా ఉంటాయి. అందుకే లీల అంటే నిర్మల కెంతో ప్రేమ, గౌరవం. అలాగే లీలకు కూడాను.

ఆ రాత్రి అక్కడే భోంచేసి వెళ్ళిపోయారు. నిర్మల వాళ్ళను గూర్చి ఆలోచిస్తూ పడుకుంది. లీల ఎంత ధన్యురాలు! ఆ కుటుంబం ఎంత ముచ్చ టగా ఉందో! ప్రేమించే భర్త, ముత్యాల్లాంటి బిడ్డలు, ఇక స్త్రీ వాంఛించదగ్గ వేమున్నాయి! లీలలాంటి వ్యక్తి జీవితం సుఖప్రదం కావటంలో ఆశ్చర్యంలేదు. తన విషయం అప్రయత్నంగానే మనోవీధిలోకి వచ్చింది. ఎంతసేపు ప్రయత్నిం చినా ఆ ఆలోచనల నుంచి దూరం కాలేకపోయింది.

ఆ రాత్రి నిద్రలేదు నిర్మలకు. తను లీలను చూచి ఈర్ష్య పడుతోందా? ఛీ—ఛీ—అంతటి నీచానికి అవినీతికి తను దిగజారకూడదు.

తెల్లవారింది. రెండు షర్టు—గుడ్డలు, ఓ గౌను గుడ్డ, మిఠాయి ఇచ్చి రమ్మనమని డ్రైవర్‌ని పంపింది నిర్మల. డ్రైవర్ గంటలో తిరిగి వచ్చి నిర్మలకు ఉత్తరం ఇచ్చాడు.

నిర్మల కవర్ చింపి చదవటం మొదలెట్టింది.

ప్రియమైన నిర్మలా,

పంపిన వస్తువులకు చాల థ్యాంక్సు. అసలు పం

47–పేజీ చూడండి



బాలీయరక్షణాధికారిగారు, డా॥ గార్కుశపాగర్ చీఫ్ ఇంజనీర్, ముఖ్యమంత్రి శ్రీ ఆకురాహారాయలు, ఖంగారం అందించారు.

నగరంలో బిచ్చగాళ్ళ బెడద: ఇళ్ళకొరత

బి. ఎల్. ఎన్.

చలి ఎదిరించేస్తోంది! వచ్చిపడింది శీతాకాలం ఇళ్ళలో ముసుగులు పెట్టుకుని పడుకుంటేనే వణుకు పుట్టుకొస్తోంది, వెన్నులోంచి. మరి ఈ ఏడాది కూడా విరుటమాదిరి శీతాకాలం విజృంభిస్తుందో ఏమోమరి! ఇళ్ళుండా ఉన్నవాళ్ళే ఏదోవిధంగ ఉండాలి సదరాం! పాపం వీధి బిక్షగాళ్ళ ఎట్లా ఉంటారా అనిపిస్తుంది! గొంతెత్తి కాయకష్టం చేసి, పొట్ట ముసురుకొనగానే ఏ పంచనో చేరి కాలక్షేపం చేస్తూ ఉంటారు. అలాంటి 'పంచలు' కూడా లేని నిరాశ్రయులు, బిచ్చగాళ్ళ హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాల్లో పగలల్లా విచ్చలవిడిగా తిరుగుతూనే ఉంటారు వెయ్యితాపుతూనే ఉంటారు. వినుకున్నా, కసురుకున్నా, ఏమీ ప్రయోజనం లేదు. ఒక్కక్షణం ఫుట్‌పాత్‌మీద ఎవరైనా నిలబడ్డారంటే, ఆయనముట్టా మూగారన్నమాటే! ఇక బస్సుస్టాండులలో సరే సరి! ధర్మం చెయ్యమంటారు. పిలుచిక్కితే అధర్మం చెయ్యటానికి వెనుకాడరు. ముసుగుతనం చేత కొంత, కొంత లేమితనం చేతను ఇలాంటి దొంగతనాలు విశృంఖలత్వం జరుగుతూనే ఉంటాయి. పట్టుబడితే పోలీసుదెబ్బలు తింటారు. లేకపోతే దక్కినదాంతో పలాయనం చిత్తగిస్తారు. ఇలాంటిబిచ్చగాళ్ళ దినదినాభివృద్ధిగా వచ్చిపడుతున్నారు! ఇరుగు పొరుగు రాష్ట్రాలనుంచి వస్తున్నారు. మరి వీళ్ళమీద ఏమైన ఆంక్ష పెట్టకూడదా అని ముఖ్యమంత్రిని అడిగితే, రాజ్యాంగంలో ఇచ్చిన ప్రాథమిక హక్కుల ప్రకారం ఏ వ్యక్తియైనా హిందూదేశం మొత్తంమీద (కాశ్మీరుతప్ప అని ఉందో లేదో మరి!) ఎక్కడికైనా వెళ్ళి, ఏ వృత్తినైనా అవలంబించవచ్చు. అందువల్ల మనమేం చెయ్యలేము అన్నారు. నిజమే! బిచ్చమెత్తటం కూడా ఓ వృత్తేగా.

ఈ బెడద ఇట్లా ఉండనేఉంది! అసలు ఇక్కడున్న జనాభాకు తగిన గృహవసతి కనిపించటంలేదు. పెరుగుతున్న పట్నాలకు ఈసమస్యసహజంగానేఉండనే ఉంటుంది. పట్నంయొక్క ప్రాముఖ్యత హెచ్చిన కొద్దీ, అందరి దృష్టి ఇటువైపే మళ్ళుతుంది. వ్యాపారరీత్యాగాని పరిశ్రమల స్థాపనకుగాని కొంత మంది వ్యక్తులు తరలి వస్తారు వాళ్ళ ననుసరించి ఇక జనాభా పెరుగుతూనే ఉంటుంది ఈ పెరుగుదలకు సరితూగగలిగేట్ల గృహనిర్మాణం కావాలంటే కానేకాదు సమస్య తొట్టతొలి, ఇళ్ళనిర్మాణం జరుగుతూనే ఉంటుంది ఇంకా వస్తూనే ఉంటారు ఇది నిరంతర కృషి ఈసమస్యం పెరగ్గల ఇంతటితో ఆగిపోతున్నదని ఇదమిత్థంగా చెప్పటం కష్టం

అయితే దీంట్లో ఓ తమాషా ఉంది వచ్చిన ప్రతివాడు 'సెంటర్'లో ఉండాలంటాడు ఈ 'సెంటర్'కు అర్థమేమిటో వ్యాఖ్యాతా బోధపడదు ఇళ్ళ కొరత అనేది అప్పటికీ, ఇప్పటికీ ఒకే మోస్తరుగా ఉందేమో అనిపిస్తుంది పదేళ్ళనాటిమాట సికిందరాబాదులో ఓ కుటుంబీకుడ్ని ఇల్లు కావాలని అడిగితే (కిరాయి కోసమే!) ఇళ్ళు దొరకడం మహా కష్టమండీ ఈ మహాపట్నంలో, మా అబ్బాయి రెండేళ్ళబట్టి ఇంటికోసం అదే పనిగా వెదుకుతున్నాడు. ఇంతవరకు దొరకలేదు'' అని ఆ సమస్యయొక్క తీవ్రత ఈ విధంగా ఉందని చెప్పి వాపోయాడు. సికిందరాబాదువాళ్ళు హోటళ్ళున్నాయి. రెండుమైళ్ళదూరంగా ఉండాలంటే రాష్ట్రపతికోడుకు, ఎక్కడికో విసిరేసినట్లు బాధపడేవారు. బస్సులున్నాయి. లోకల్ రైళ్ళున్నాయి. అయితే ఒప్పుకోరు. టీరాలోనైనా, హైదర్ బస్తీలోనైనా ఇళ్ళు దొరుకుతాయేమోనని వేటకు బయలుదేరుతే ఎట్లా కుదురుతుంది! ఇక హైదరాబాద్ లాగానే హిమాయత్‌నగర్‌లో కాని, సుల్తాన్‌బజార్లోకాని ఇళ్ళు దొరికితే అప్పటికి 'సెంటర్'గా ఉంటుందనేవాళ్ళు. ఈ మోజాతోనే, ఇళ్ళకొరత ఏర్పడిందనుకోవటం; కృత్రిమంగా ఇళ్ళద్దెలు పెరిగిపోవటం. చాలా కొద్దిమంది దూరదృష్టితో ఆలోచించి, ఖైరతాబాద్, మలక్‌పేట, లాల్‌బజార్, బోయిగూడలాంటి ప్రాంతాల్లోకి వెళ్ళి ఉన్నారు. ఇప్పుడు ప్రతిఒక్కటీ ఒక్కొక్క సెంటరే!

సరే ఆంధ్రప్రదేశ్ వచ్చేసింది. ఆఫీసులన్నీ వచ్చాయి. ఈ ఆఫీసులతోపాటు, సిబ్బంది కూడా వచ్చేసింది. ఈవేళ కుటుంబాలకు ఈ మహాపట్నంలో ఇళ్ళెక్కడ దొరుకుతాయా అనిపించేది! ఈ మహా నగరం ఎంత పెంచినాసైనా భరించగలదు ఖాళీలేక కాదు ఉన్న ఖాళీ స్థలాలన్నీ సక్రమంగా వినియోగించుకోనటంచేతకాకే ఈ చికాకులు ఈ 'పురాతన సౌంధకాలంలో పాడుపాలు పెననేలుగా గొంత మిగిలిపోయిన రంగుల పాకీలలో' మన ప్రభుత్వ కార్యాలయాలకు, కొంతవరకు ప్రభుత్వోద్యోగులకు 'విశ్రాంతి గృహాలు' అయ్యాయి ఇవిగాక, ప్రభుత్వోద్యోగులకు కాలనీలంటూ 'ధృడ్గాంబ నవత్‌నగర్, విజయనగర్, ప్రకాశ్‌నగర్, పంజగుట్ట, మలక్‌పేట—ఇక డెమెడీ—ఇలాంటి వెన్నో వెలిశాయి. దూరం సమస్య క్రమక్రమంగా మరుపు పొరల్లో పడిపోయింది బస్సులు ఎటుపైనా ఊపిరి సలపకుండా తిరగటం మొదలుపెట్టాయి. కాస్త ఊపిరి పీల్చుకుని విరుచుకోవటం మొదలుపెట్టారు. ఇంతమంది జనాభాను సర్దుబాటు చేసినప్పటికీ, 'ఇళ్ళకొరత' సమస్య ముసుగుకోంటో ఉంది.

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంయొక్క ప్రాముఖ్యత రాను రాను హెచ్చిపోయింది. ఇతర ప్రాంతాల్నుంచి, వ్యాపారాభివృద్ధికి ఎంతోమంది వచ్చి చూస్తున్నారు. చిన్న తరహా పరిశ్రమల్లో ఉపాధి ఉన్నవాళ్ళు, నోట్లు కట్టలను పట్టుకువచ్చారు. రాజధాని నగరం అవంగానే అనేకవిధాలుగా తాకిడి ఎక్కువయింది. అటునుంచి, ఇటునుంచి వచ్చేజనాభా మాట అటుంచి, అసలు జనాభా కూడా పెరిగిపోతూనే ఉందిగా. దీటితో గృహనిర్మాణ సహకార సంస్థలు, కొల్లలుగా వెలిశాయి. ప్రభుత్వంవారు తక్కువ వడ్డీమీద అప్పు ఇచ్చే ఏర్పాటువలన అనేక సహకార సంస్థల ధర్మమా అంటూ భారీ ఎత్తున గృహనిర్మాణం కొనసాగిపోయింది. పదేళ్ళనాటి చిక్కడపల్లికీ, ఇప్పటి స్వరూపానికి యెక్కడా పోలికలేదు. మలక్‌పేట, పట్నంచివర అనుకునేవాళ్ళు. ఇప్పుడు బస్తీచుట్టూ రకరకాల నామధేయాలతో కాలనీలు పెరిగిపోయినాయి. ఆ రోజుల్లో సికిందరాబాదుతో మారేడుపల్లి, హైదర్‌బస్తీ, పాతహైదరాబాదుతో హిమాయత్‌నగర్, హోర్టికల్చర్‌బాగ్, 'అబిడ్'ముందర్నుం

63-వ పేజీ చూడండి



సింగారమంతా చిరునవ్వే.   ఫోటో: రూపం.

అదృష్టం చేసిన తార 'అనూరాధ'

మనిషి జీవితమే అంతే! అదొక మహాప్రవాహం. ఈ ప్రవాహం ఎక్కడ్నుంచి ఎటుపోతుందో ఎవరూ చెప్ప లేరు. పోతున్న ఈ జీవిత ప్రవాహాన్ని మరోదారికి మళ్లించాలని మధ్యలో ఆనకట్టలు కట్టినా, ప్రయో జనం ఉండదు. మనం ఆశించిన ప్రకారం ఈ ప్రవా హం ఎప్పుడూ పరుగెత్తదు. దాని లక్ష్యం దానిదే. మధ్యలో అనేక మలుపులు తిరుగుతుంది. అనేక బండరాళ్లనూ, కొండలనూ ఎదుర్కొంటుంది. ఒక చోట నెమ్మదిగానూ, మరోచోట జోరుగానూ సాగుతుంది. చెప్పొచ్చేదేమిటంటే ఈ ప్రవాహాన్ని ఒక మార్గంగుండా మళ్లించాలని మనం అనుకున్నా, మళ్లించటంమాత్రం మన తరంకాదు. అదేవిధంగా మలుపు తిరుగుతున్నప్పుడు కూడా తిరగనివ్వకుండా నిరోధించటం కూడా మన శక్యంకాదు. అది ఎక్కడ్నుంచి ఎటు వెళ్లాల్సిన రేఖ ఉన్నదో—అట్లా వెళ్ళవలసి నదే!

అందుకే తానుఆశించనివిధంగాజరిగినందుకు అనూ రాధ ఆశ్చర్యపోలేదు. అది చూసిన ఇతరులు కూడా ఆశ్చర్యపోనక్కరలేదు. తాను సినిమాల్లో నటించా లని గానీ, నటిస్తానని గానీ అనూ రాధ ఎప్పుడూ ఊహించలేదు. ఊహిస్తే ఇంత త్వరగా జరిగినా జరిగిఉండేదేమో! కాకపోతే ఆ అమ్మాయికి చిన్నతనంనుంచీ సినిమా చూడటం అనే సరదామాత్రం ఉన్నది. ఒక సినిమాను పదిసార్లు చూడమన్నా ఆమెకు అభ్యంతరం ఉండేది కాదు. పైగా—హిందీ సినిమాలంటే ఆమెకున్న మోజు ఇంతా అంతాకాదు. అనూరాధ 1944 లో విశాఖపట్నంలో జన్మించింది. ఆమెకు ఇద్దరు అక్కలూ, అన్నయ్య, ఇద్దరు తమ్ముళ్లూ ఉన్నారు.

అనూరాధకు పెద్ద చదువులు చెప్పించి—ఆమె పెద్ద ఉద్యోగం చేస్తూఉంటే చూడాలని నాన్నగారి ఆశయం. అందుకనే ఆయన ఆ అమ్మాయిని బడిలో చేర్పించి, శ్రద్ధగా చదివించారు. ముద్దూ, ముచ్చటా తీర్చుకుంటూ గారాబంగా పెంచారు. చిన్నప్పట్నుంచీ అనూరాధకు ఇతర భాషలు నేర్చుకోవాలనే కోరిక ఉండేది. అసలు హిందీ చిత్రాలమీద మోజువల్లనే కావచ్చు—ఆమెకు హిందీ నేర్చుకోవాలనే అభిలాష కలిగింది. అప్పుడే హిందీ నేర్చుకోవటమూ—ఆ విద్యలో ప్రావీణ్యం సంపాయించటమూ కూడా జరి గింది. హైస్కూలు చదువు ఇక పూర్తి అవుతుందన గానే, ఆమె చదువుకు అంతరాయం కలిగింది. ఎట్లా అంటే—వాళ్లన్నయ్యకు ఉద్యోగరీత్యా మద్రాసు ట్రాన్స్‌ఫరవటం, దాంతో అందరూ మద్రాసు వచ్చే యటం, స్కూలు మార్పులవల్ల చదువుకు భంగపాటు పడటమూ జరిగాయి. మద్రాసు చేరుకున్నాక తన చదువుకు అంతరాయం కలిగించన్న విచారంకంటే —హిందీ పాటలు నేర్చుకోవాలన్న ఉత్సాహం అధికంగా కలిగింది. మద్రాసులో అడుగుపెడుతూనే అనూరాధ తమిళం నేర్చుకోవటం ప్రారంభించింది. కొద్ది మాసాలలోనే ఆమెకు రాయటమూ, చద వటమూ అలవడ్డాయి.

అప్పట్లో— అనూరాధ పాడుతుంది. చిన్నతనం లోనే ఆమె గొంతెత్తి పాడుతూవుంటే, అందరూ హాయిగా తలలూపేవారు. ఒకసారి విశాఖపట్నంలో జరిగిన ఎగ్జిబిషన్‌లో టెలివిజన్ కూడా ఏర్పాటు చేశారు. అనూరాధ అక్కయ్యకూడా బాగాపాడ తుంది. అందుకని, స్నేహితురాలు ఆమెను సరదాగా టెలివిజన్‌లో పాడమని బలవంతం చేసి నది. ఆమె ఒప్పుకోలేదు. ఐతే ఆ 'ఛాన్సు'ను అనూ రాధ వినియోగించుకున్నది. అక్కడివాళ్ళ ప్రోత్సా హంతో ఆ అమ్మాయి— చరచరా నడిచివెళ్ళి, మైకుముందు నించుని— ఒక్కసారి గొంతు సవ రించుకుని, నాలుగు హిందీపాటలు కమ్మగా పాడే సరికి— విన్నవాళ్లంతా వన్స్‌మోర్‌లు కొట్టడం ప్రారంభించారు! ఇట్లా అక్కడా అక్కడా పాటలు పాడటం మినహా, ఆమె ఏనాడూ నాటకాల్లో నటించలేదు. బడిలో చదువుకున్నప్పుడు— మీటిం గుల్లో ప్రార్థనలనీ, మరేదైనా సందర్భంలో పాటలనీ పాడేది. దీనివల్ల ఆమెకు బిడియంపోయింది. ఎంతమంది ఉన్నాసరే— నిర్భయంగా అనుకున్న దేదో చక్కగా పాడటం అలవాటైంది.

మద్రాసు చేరుకున్నాక, అనూరాధ తండ్రిగారికి ఒక కొత్త ఆలోచన వచ్చింది. ఆ అమ్మాయి చురుకు తనాన్ని చూసి, ఆయన ఆమెకు నృత్యం చెప్పించాలని భావించి, నృత్యదర్శకులు వేదాంతం జగన్నాథ శర్మగారి దగ్గర ప్రవేశపెట్టారు. అనూరాధ కొంత కాలంపాటు అక్కడ శిక్షణపొందింది.

ఉన్నట్టుండి అనూరాధ తండ్రిగారికి మరో ఆలోచనకూడా కలిగింది. ఈ అమ్మాయిని సినిమాల్లో ప్రవేశపెడితే?— ఈ మాటే ఆయన ఆమెతో అంటే, అనూరాధ ఆశ్చర్యపోయింది.

"నేను సినిమాల్లో వెయ్యటమా? నా కేంవచ్చును గనుక?" అన్నదామె.

"ఏం లేదమ్మా, నువ్వు శ్రద్ధగా నేర్చుకుంటే సాధించగలవనే నమ్మకం నాకుంది. నిన్ను చిత్రాల్లో ప్రవేశపెడితే, తారవు కాగలవనే నమ్మకంకూడా నాకుంది" అన్నారాయన.

అనూరాధ సమాధానం చెప్పలేదు. చెప్పలేక పోయింది. తాను 'సినిమానటి' అనేమాట తలచు కున్నప్పుడల్లా — ఆమె ఒళ్ళు జలదరించేది. అది సాధ్యమవుతుందా? వేషాలు లభించటం సాధ్యం ఐనా, అందులో తాను రాణించగలదా? తాను ఏనాడూ నాటకంలో వేషం వెయ్యలేదు. సంభాషణ ఎట్లా పలకాలో తెలీదు. ముఖంలో భావాన్ని ఎట్లా ప్రకటించాలో అంతకన్నా తెలీదు! ఇటువంటి పరిస్థితులలో తనకు సినిమా స్వాగతం ఇవ్వగలదా? ఆ అర్హతలు తనకు ఎట్లా లభిస్తాయి?— ఈ ఆలో చనలతో ఆమె చాలా సతమతమవుతుంది. తాను

—48వ పేజీ చూడండి

విచిత్ర వివాహం—3

శ్రీ 'యు'

(గత సంచిక తరువాయి)

ఆరోజున శాస్త్రిగారిల్లు కోలాహలంగా ఉంది. చాలా పాతపడిపోయిన ఆ ఇల్లు ఎంతో అందంగా హుందాగా అలంకరించారు. శాస్త్రిగారు అరువు తీసుకొచ్చిన సామాన్లు, తదితర వస్తువులతో ఆ పాత ఇంటిని ఎంతవరకు అందంగా వుండేట్లు చూడాలో అంతా చేశారు.

రైలు ఇంకా రెండు గంటలకు వస్తుందనగా శాస్త్రిగారు, ఆయన మిత్రుడు జమీందారుగారు ఒక గుమాస్తా, ఇంకా ఇద్దరు నౌకర్లతో స్టేషనుకు హాజరయ్యారు.

శాస్త్రిగారివెంట స్టేషనుకు వచ్చిన జమీందారుగారు ఆ ఊరివాడే. ప్రజాప్రభుత్వమంటూ వచ్చిం తర్వాత ఆ జమీందారీ చితికిపోయింది గానీ, లేకపోతే ఆ రాజసం ఏమి చెప్పటం! తాతలనాటి భవనాలు, ఎంతో విలువైన భూములతో ఎప్పుడూ రాజదర్బారువంటిది కొనసాగిస్తూ హుందాగా వుండేవాడు. ప్రజాప్రభుత్వం అంటూ వచ్చేసింది. జమీందారు కూడా మారారు. ఆయన్ను అసలు అదుపుచేసేవారంటూ లేకపోవటంతో అల్లరి—చిల్లరిగా పెరిగాడు. కాక ధనవంతుల్లో వుండే సుగుణాలు చాలా ఆయనకు అబ్బాయి. బ్రిటిష్‌ప్రభుత్వంరోజుల్లో చల్లదనం కోసమని పాశ్చాత్యులు, అధికార్లు, అనధికార్లు చాలామంది ఆ ప్రాంతానికి వచ్చేవారు. వాళ్ళ భోగవిలాసాలు, జీవనవిధానం వంటపట్టించుకుని ఆ జమీందారు ఇంటి సంగతి జమీ సంగతి పట్టించుకునేవాడుకాదు. అందువల్ల, వృద్ధాప్యం వల్ల జమీని సరిదిద్దుకోలేకపోయేవాడు. జమీ అంత అల్లకల్లోలమైపోయింది. వీటికితోడు ఆ రోజుల్లో కమ్యూనిస్టుల బాధ ఇంకొకటి. ఇంక పాలెగాళ్ళకు వాళ్ళకు ఒకటే స్వేచ్ఛ. జమీందారు భవనం ఆలనపాలన లేకపోవడంతో, ఎంతో చక్కగా పెరిగిన ఉద్యానవనంలో ముళ్ళపొదలు, తుమ్మచెట్లు, గడ్డి, గాదం మొలిచి అరణ్యంలాగా తయారైంది. ఒక్కొక్క చెట్టుచుట్టూ ఒక్కొక్క గుహమాదిరిగా కనిపించే విధంగా వివిధములైన తీగలు అల్లుకుని వుంటాయి. పగలు కూడా చీకటి కోణంలా వుండే ఆ తోటలోకి వెళ్ళాలంటే అందరికీ భయమే. అయితే జమీందారుకీ, ఆయన నూత్నంగా కనుక్కున్న వ్యాపార భాగస్వాములకు మాత్రం ఏ మాత్రం భయంలేదు. కాలం మారి, ప్రజాప్రభుత్వంవచ్చి మద్యనిషేధం అంటూ ఏర్పడింది. జమీందారుగారు తన భవనంలో చాటున చెట్లగుబుర్లో సారా 'దొంగతనంగా తయారుచేయించాడు. అనేక విధములైన ఆనవాలు, తదితరమైన విలువగల వస్తువులు విదేశాలమంది దొంగతనంగా రవాణా చేయించేవాడు. ఈ రవాణా వ్యాపారంతో ఆయన పరివారం బాగా లాభాలు పొందారు. ఆ రోజునుంచీ ఆ జమీందారువారు గొప్ప ప్రజాస్వామ్యవాదీ, సామ్యవాదిగా పేరెక్కిపోయాడు. అయితే ఈ రహస్యం తెలిసింది చాలా తక్కువమందికే. అందువల్ల లోకంలో ఆయనకు పెద్ద పేరు, గౌరవ మర్యాదలూ ఉన్నాయి. అలాంటి ఈ ఫురానా జమీందారు వారికి మన శాస్త్రిగారితో ఎలాగో పరిచయమై స్నేహంగా మారింది. రాజు అనే వ్యక్తి తన కూతుర్ని చూడడానికి వస్తున్నాడని, ఆహ్వానించేందుకు రమ్మని శాస్త్రిగారు ఆతణ్ణే అడిగాడు. మిత్రుడడిగిన సంగతెలా వున్నా, రాజు బర్మా ప్రభుత్వంలో ఉద్యోగం చేస్తున్నాడనగానే జమీందారు తన పాతడొక్కుకారులో రాజును శాస్త్రిగారి ఇంటి దగ్గర దింపేందుకని, స్టేషనుదగ్గర హాజరయ్యారు.

ఈవిధంగా మందీ మార్బలంతో, ఎప్పుడో తప్ప జనం రాని ఈ దిక్కుమాలిన స్టేషనులో ఫలానా జమీందారుతో శాస్త్రిగారు వచ్చారని తెలుసుకొని ఆ స్టేషన్‌మాస్టరు ఉక్కిరిబిక్కిరైపోయాడు.

యుంఫ్మైన అపరాధపరిశోధనగాథ

ఏ ఉన్నతాధికారో, మంత్రో వస్తున్నాడనుకుని తన బుక్కింగు—గది, ఆఫీసు—గది శుభ్రముగా తుడిచి (మరి పోర్టరును తనే ఇంటిపనులకు పంపాడాయె) తను కూడా ఎన్నాళ్ళనుంచో పెట్టెలో మడతలు విప్పకుండా దాచిపెట్టుకున్న స్టేషన్ మాస్టర్ యూనిఫారమ్ వేసుకుని హోదాకు తగ్గట్టుగా ప్రవర్తించడం మొదలెట్టాడు.

రైలు వచ్చే సమయం దగ్గరైనకొద్దీ, శాస్త్రిగారి మనస్సులో తహతహ బయల్దేరింది. సాధారణంగా జరిగినట్టుగానే రాజు వస్తున్న ఎక్స్‌ప్రెస్ కూడా ఒకటి రెండు గంటలు ఆలస్యంగా వస్తుందని తెలిసింది. చాలాసేపటినుంచి ఎండలో ప్లాట్‌ఫారంమీద నుంచున్నారేమో ఈ వార్త వినేటప్పటికి అందరి ముఖాలు మాడిపోయాయి. ఈ వెధవ రైళ్ళు ఎప్పుడూ ఇంతే. టైమ్‌టేబిల్ అనే పేరే కాని అవి ఏనాడు సరిగా వచ్చినయ్? అని రైల్వేలను గూర్చి విసుక్కున్నారు.

శాస్త్రిగారు ఆయన నౌకర్లు, గుమాస్తాలు, జమీందారు, ఆయన కారు—డ్రైవరు ప్లాట్‌ఫారానికి పహరా యివ్వటం చూసిన స్టేషన్ మాస్టర్ నిజంగా మంత్రే వస్తున్నాడని అనుకొని వాళ్ళతోపాటు తనూ కూడా ఆ రాబోయే పెద్ద మనిషిని ఘనంగా ఆహ్వానించాలని అనుకుని సిద్ధపడ్డాడు.

ఇలా ఎవరి ప్రయత్నాలో, ఊహల్లో వాళ్ళుండగా రాజు వచ్చే బండి పొగలు కక్కుకుంటూ స్టేషన్‌లోకి వచ్చి ఆగింది.

మొదటి తరగతి పెట్టెలోంచి రాజు దిగాడు. శాస్త్రిగారు, జమీందారుగారూ, పరివారము పూలమాలలు వేసి స్వాగతం చెప్పారు. చక్కని సూట్‌తో చేతిలో బ్యాగ్‌తో వచ్చిన రాజు ఆ బ్యాగ్ శాస్త్రిగారి కందించాడు. తన కారులో ఎక్కమని జమీందారు కోరినా, తన సూటు పాడైపోతుందని రాజు ఒప్పుకోలేదు.

సరే. అంతా అక్కడికి రెండు ఫర్లాంగుల దూరంలో ఉన్న శాస్త్రిగారి ఇంటికి బయల్దేరారు. ఇంటికి చేరింతర్వాత శాస్త్రిగారికి రాజు తన వీసా, బర్మా ప్రభుత్వంలో పని చేస్తున్న దాఖలాలు చూపించాడు. రాజు మాట్లాడే మంచి ఇంగ్లీషు, ఆక్స్‌ఫర్డ్ ఉచ్చారణ శాస్త్రిగారికి మంచి అభిప్రాయాన్ని కలిగించాయి.

అదివరకే అమ్మాయిని ముస్తాబు చేశారేమో 'రోజ్' ను, శాస్త్రిగారు వగైరా అందరూ కూర్చొన్న గదిలోకి తీసుకువచ్చారు. రోజ్ ఒక్క పర్యాయం మాత్రం రాజును చూసింది. అంతే, మళ్లీ తలెత్తకుండా లోపలికి వెళ్లిపోయింది. ఆ ముఖంలో వ్యక్తమవుతున్న వైవర్ణ్యం చూచి, రోజ్ తనతో వివాహానికి ఇష్టపడటంలేదని తెలుసుకున్నాడు. ఆవరదాకా రోజ్ మీద అసూయ పడుతున్న కామజ్యోతికి అసూయ పోయి, సానుభూతి కలిగింది. ఒకవేళ రాజు తననే వరిస్తాడేమో ?—ఈ ఉద్దేశ్యంతో గదిలోపల నుండి రాజు తనను చూచేలా నిల్చుని రాజును చూస్తున్నది.

రోజ్ వైముఖ్యం తెలుసుకున్న రాజు దృష్టి ఆ ప్రక్కనే బలంగా యువ్వనంలో ఉన్న కామజ్యోతిమీద పడింది. ఇలా వాళ్లిద్దరు ఒకరి కొకరు చూపుల తూపులు విసురుకోటం మొదలుపెట్టారు.

ఇక అక్కడ ఉండటం అనవసరం అనిపించింది. రాజుకు. ఎలాగైనా ఆ యింటినుండి బయటపడ్తే చాలు ననిపించింది. శాస్త్రిగారి ఆ చిన్న కొంపలో తనలాంటి పెద్ద మనిషి ఉండలేడనీ, అందువల్ల జమీందారుగారి భవనానికి వెళ్తానని, అక్కడకు వస్తే తక్కిన విషయాలు మాట్లాడుకుందామని చెప్పి బయల్దేరాడు.

జమీందారుగారి కారు—డ్రైవరుకు, రాజు తమ కారెక్కడంటే ఎంతో సదభిప్రాయం ఏర్పడింది. అవును మరి. అంతకుముందు జమీందారుగారే స్వయంగా ఆహ్వానించినా "గుద్దులు మూస్తాయి" అని వంకపెట్టి తప్పించుకున్న వ్యక్తి కదా!

54వ పేజీ చూడండి

హరివంశము

హారిత శివశర్మ

ఉజ్జయినీ పర్వం-7

మహారాజు స్వయముగా ఆచార్య సాందీపనిని ఆశ్రమములో ప్రవేశపెట్టినాడు. ఆ ఆశ్రమము కాశికలోని తన ఆశ్రమముకన్న నిర్మాణములో బాగుగానున్నది అనుకొనినాడు సాందీపని. ఒకప్రక్క నది; ఒకప్రక్కన మహాకాళనాథుని దేవాలయము. చుట్టును ఉద్యానవనమును పోలిన వనము. అచ్చు తపోవనమువలె నున్నది. ఆ ఆశ్రమమును చూచుకొని సాందీపని సంతోషించినాడు. మధ్య మహాశాలయు చుట్టును విద్యార్థులుండుటకు ఆవసథములు నున్నవి. అన్నియు బాగుగనే యున్నవి కాని సాందీపనిలో దుఃఖమున్నది ఈ నది గంగ కాదు ఈ దేవుడు విశ్వనాథుడు కాదు. ఉజ్జయిని కాశిక కాదు. పరమశివ ! నాకు ఎట్టి శిక్ష విధించితివయ్యా ? అనుకొనినాడు సాందీపని. నిజమునకిది శిక్షయగా ! అవంతికి కాశికకును భేదమేమి! శిప్ర గంగ కాదా! మహాకాళనాథుడు విశ్వనాథుడే! అనుకొనినాడు సాందీపని తిరిగి. దుఃఖమునో, దుఃఖముకానితనమునో శిష్యులను శిక్షించుటయందు మరచిపోవుచున్నాడు. కాశికనుండి వచ్చిన శిష్యులుకాక, ఉజ్జయినిలో మరియు కొంతమంది ఆయనవద్ద శిష్యరికమునకు వచ్చిరి. మహారాజు విందానువిందులను గూడా నాశ్రమములో చేర్చెను. వారిని బాగుగా శిక్షించవలయునని ఆచార్యునకు విన్నవించుకొనెను. మహారాజు బిడ్డలు కదా యని సాందీపని వారి నెక్కుడు చేసినదిలేదు. తక్కుంగల శిష్యులను తక్కువచేసినదిలేదు. సుదాముని పిలిచి,— 'ఓరి ! వీరికి పాఠములు చెప్పుము' అనును. అతడు ఏ చెట్టుక్రిందనో కూర్చుండబెట్టి వారికి ఏ వేదమునో, ఉపనిషత్తులనో, లేక పురాణమునో, ఇతిహాసమునో, వ్యాకరణమునో చెప్పును. వారి కది రుచించదు. "ఆచార్యా! ఆచార్య సాందీపనియుండగా, మధ్య మాకు మీ యీ యుపాధ్యాయత్వ మేలనయ్యా !" అందురు. సుదాము డేమియు ననడు. నవ్వి యూరకొనును. ఇట్లు కొన్ని దినములు జరుగును. కొన్నిదినములు వారాశ్రమమునకేరారు. ఎప్పటికి పోదురో తెలియదు. ఇంటికి పోయియుందురని ఆశ్రమములోవా రనుకొందురు. వారు ఇంటికిపోరు. ఆశ్రమములోనున్నారని ఇంటివద్దవా రనుకొందురు. ఇట్లుగావారి యాశ్రమ జీవనము నిలకడలేనిదై పోయినది.


ఆశ్రమములో నున్నవేళలో వారు శ్రీ కృష్ణదేవునితో తగవులాటకు ప్రయత్నింతురు. ఆయన వారిలో నతిమర్యాదగ మాటలాడును. వారు ఆయనను గేలిచేతురు. "నల్లన ! ఇది బృంధావనము కాదు. మరియునిది మధురకాదు." అందురు. ఆయన "కాదు ఇది ఉజ్జయిని, ఇది ఆచార్యసాందీపని ఆశ్రమము" అనును. అందరును నవ్వుదురు. వారి కామాటలోని చమత్కారమేమో, వారెందులకు నవ్వుచున్నారో అర్థముకాదు. తెలియక ఆయనపై మరియు నమర్షము పెంచుకొందురు.

కాశికకు పంచశిఖలతోవచ్చి భగవంతున కిప్పుడు శిరోజములు బాగుగా పెరిగినవి. ఆచార్యాణి స్వయముగా నాయనకు తలదువ్వును. కొండిచుట్టును. ఎచ్చటనో నామె నెమలి కన్నులను సంపాదనచేసినది. వానితో నాయన తల నలంకరించును. ఆమె ఈ చేతలు చూచి మహానందుని భార్య నవ్వును. ఇట్లనును. "వదినా! మీరు శ్రీ కృష్ణుని యాడపిల్లవలె యలంకరించుచున్నారు. అతని చదువు చెడగొట్టుచున్నారు. మరియు మీ గారాబముచేత నతడు దిన దినము మందబుద్ధియగుచున్నాడు."ఆచార్యాణియు నవ్వును. "మా తండ్రియా! మందబుద్ధియా! నేను అతనిని ఆడపిల్లవలె అలంకరించుచున్నానా! నాయనా! వీరి మాటలు విను. దేవకి ఉన్నదే మాతల్లి! ఆమె బిడ్డను కన్నది. యశోద కిచ్చినది. ఆమె పెంచినది. తల్లివద్దకు పంపినది. ఆతల్లి ఏమితల్లి! నాకడుపుకరువుతీర ఈబిడ్డను నా దగ్గరకు పంపినది. నాయనా! యశోద నిన్ను ఎట్లు చూచినది. నేను నిన్ను అట్లు చూచుచున్నానా! నా తండ్రీ! చెప్పుమురా!" అనును. ఆచార్య సాందీపని ఆ మాటలు విని, ముఖముటు త్రిప్పుకొని ఆనంద భాష్పములనో, కన్నీటి బిందువులనో రాల్చును. మహానందుని భార్య మరల మాట డదు. భగవంతుడనును. ,'తల్లి! యశోద ఏమి తల్లి! అది పట్టి పల్లెటూరుది. దాని ప్రేమమును పల్లెటూరి ప్రేమము. మీ రెరుగరుగాని, ఆమె నన్ను చిన్నయప్పుడు రోటికి కట్టినది. నేను పెద్దవాడనుకాదు గనుక సరిపోయినది. మరి మీరు అట్టివారుకారు. నన్ను ఒక్కమాట అనుటకే మీరు రారు. యశోద అట్టులా! ఎన్నెన్ని మాట లనెడిది. మీరు వినలేదుగాని, నన్ను ఎప్పుడు దొంగవు అనెడిది. నేను చిన్నవాడను. ఆమె పెద్దది. నే నామెను ఏమందును. ఆ మాట యామె మీ యెదుట నన్ను అనినదనుకొనుడు! అప్పుడు ఆమెను మీరేమి చేతురు!"

"ఏమి చేతునా! చెట్టునకు కట్టింతును. నా తండ్రిని, నా హృదయములోని వెల్గును, నా కన్నులలోని చూపును, నా ప్రాణములోని ప్రాణమును అంతమాటయన్న దానిని తండ్రీ! ఏమి చేతును. శపింతును!"

ఆచార్య సాందీపని ఆ మాటలు వినును. మెల్లన హసించును. "అమ్మా! నీకు ఉన్మాదము పట్టుచున్నది" అనును. భగవంతు డాయన కన్నులలో

—55 వ పేజీ చూడండి



'మార్క్ ట్వెయిన్' నావ: జింక బతికున్నది కాదు!

లాస్ ఏంజలెస్ పొలిమేరలలో వాల్ట్ డిస్నీ నిర్మించిన 'ఊహా' పేరు డిస్నీలాండ్. నిజానికి ఇదొక 'మాయానగరం.' ఈ నగరం ప్రవేశించిన వారందరూ మళ్లీ చిన్న పిల్లలయిపోతారు!

'సబ్ మెరీన్'లో ఎక్కి సముద్ర గర్భంలో దాగిఉన్న వింతలు చూడవచ్చు. జూల్స్ వెర్న్ 'సాగర గర్భంలో సాహసయాత్ర' పఠనమే చేస్తున్నామా అనిపిస్తుంది! 'మార్క్ ట్వెయిన్' పడవ ఎక్కిపోయిన శతాబ్దంలో అమెరికా ఎలా ఉండేదో చూడవచ్చు. నాటి ప్రయాణం చేసిన దారి కౌబాయ్ 'రెడ్ ఇండియన్' గ్రామాలు, అశ్వదళాలు, అచ్చు నిజమయిన వాటిని పోలిన అడవి జంతువుల బొమ్మలు- ఇవన్నీ కనిపిస్తాయి.

'మైన్ ట్రెయిన్' ఎక్కి అమెరికా ప్రకృతి సౌందర్యాలను చూడవచ్చు; జంతువులన్నీ బొమ్మలే అయినా, ప్రాణంతో ఉన్న వాటి వలెనే ఉంటాయి! మొత్తం 204 రకాలు చూడవచ్చు.


'ఫాంటసీలాండ్'లో చిన్నప్పటి 'కథా ప్రపంచం'లోకి వెళ్ళిపోతాం! అలీస్ (అల్లీబిల్లి లోకంలో అమ్మాయి), పీటర్ పాన్, స్నో వైట్ ఇంకా ఎన్నో 'పాత్రల' ప్రపంచంలో ప్రయాణం చేస్తాం!

అసలు డిస్నీలాండ్ వీధులన్నీ అద్భుతమయిన కల్పనా జగత్తులోకి తీసుకుపోతాయి.

1955 లో కట్టినప్పుడు డిస్నీలాండ్ మీద 1.7 కోట్ల డాలర్లు ఖర్చుపెట్టారు. 1962 నాటికి 3.7 కోట్లు (మొత్తం) ఖర్చు అయ్యాయి! ఇక్కడే ఉండేవారు (అంటే పని చేసేవారు) 1500 మంది. ప్రతి సంవత్సరం 50 లక్షలమంది డిస్నీలాండ్ చూసి వెళతారు! వీరిలో ప్రముఖులు కొందరు - జవహర్‌లాల్ నెహ్రూ, జాన్ కెన్నెడీ, నేపాల్ రాజు, రాణి, జపాన్ రాజు అకిహి రాణి, డ్వయిట్ ఐసెన్ హోవర్.

డిస్నీలాండ్‌కి ఎప్పుడు వెళ్ళినా ప్రతి అయిదుగురు 'పెద్దల'కీ ఒక 'చిన్నవ్యక్తి' ఉంటారని తెలుస్తుంది! ★

అమెరికన్ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ జరిపిన సమావేశం ప్రతినిధులకు 'డిస్నీలాండ్' వారు ప్రత్యేకమయిన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆంధ్ర సచిత్ర వారపత్రిక సంపాదకుడు అమెరికన్ ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ సమావేశంలో ఒక ప్రతినిధి



శ్రీవారితో చెప్పకూడని దేమిటి?

పురుషులలో విభిన్న మనస్తత్వాలవారుంటారు. ఆగ్రహావేశపరులు కర్కశ హృదయులు, ముక్కుమీద కోపం ఉన్నవారు, సహనంలేనివారు, దూబుర్లు త్రాగుబోతులు, ముష్కర్లు, అతి అనురాగం చూపేవారు, స్త్రీలోలురు, భార్యాలోలురు, ఇత్యాదులు. ఇట్లాంటి విభిన్న మనస్తత్వాలందరికీ ఆమె ఒకే సూచన ఇవ్వటం పొరపాటు. అమాయికులైన స్త్రీలకు ఈ విభిన్న ప్రకృతిగల పురుషులతో మెలగటంగూర్చి చెప్పుతూ, వారి శ్రీవారితో చెప్పకూడనిదేమిటో చెప్తే ఇంకా బాగుండేది. చాలా మంది స్త్రీలకది ఉపయుక్తమయ్యేది వాళ్ళ సంసార జీవితంలో

ఆర్ కలువాకొర్తి బాలకృష్ణరావ్ (వాల్తేరు)

* * *

కవ్యలందరు ఒకనాటికి శ్రీమతులే కావున ఇలాటి వ్యాసాలు చదివి రాబోయే గాలివానలను సునాయాసంగా తప్పించుకోవచ్చు. ఆఖరిగా "శ్రీవారియొక్క మనస్తత్వాన్ని చదవటం శ్రీమతి ప్రథమ కర్తవ్యం" అనే ఒక్క ముక్క ఈ వ్యాసానికి ఎంతో వన్నె తెచ్చింది.

కుమారి కె. మణి (ఏలూరు)

* * *

అత్యంత అన్యోన్యంగా ఉన్న భార్యాభర్తలలో కూడ పొరపాటువలన భార్య ఒక చెప్పకూడని విషయం చెప్పి, భర్త హృదయాన్ని బాధపెట్టి తమ సంసారంలో చిచ్చు పెట్టుకొంది అత్యంత అన్యోన్యంగా మెలిగిన తను ఇప్పుడు ఎడముఖం పెడముఖంగా ఉన్నాడు. ఇలా ఎన్ని సంసారములు పాడవుతవో చెప్పలేను.

పద్మ నారాయణరావు (దక్షిణపు లాలాగూడ)

* * *

సమయా సమయములు ఆలోచించి మరీ భర్తతో ప్రవర్తించాలన్న సూచన చాలా బాగుంది. భర్తలు కూడా తమ భార్యలకు అనుగుణంగా నడచుకొన్నట్లయితే వారి దాంపత్యము ఆదర్శ ప్రాయంగా ఉండగలదు.

శ్రీమతి పాలెపు సుబ్బలక్ష్మి (అమలాపురం)

* * *

"అన్యోన్యంగా సంసారం గడపటానికి కొన్ని విషయాలు గోప్యంగా ఉంచాల్సిందే" అన్న రచయిత్రి గారి అమూల్యాభిప్రాయంతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కె. ప్రమీలా జనార్దన్ (బాపట్ల)

భార్యలు బానిసలా?

ఎవరి పని వారు చేసుకోవటం చాలా మంచిది. చిన్న పిల్లలప్పటినుండి ఎవరి పని వాళ్ళు చేసుకోవడం పిల్లలకి నేర్పితే పెద్ద అయినా, వారి అలవాట్లు బాగుంటాయి. మాకు తెలిసిన ఒక కుటుంబంఉంది. భార్య, ముగ్గురి పిల్లలతో ఉద్యోగం చేస్తుంటే, భర్త కూర్చుని తింటాడు. ఇటువంటి కుటుంబాలు ఇంకా ఎన్ని ఉన్నాయో!

శ్రీమతి మూర్తి (గజపతినగరం)

* * *

'భార్యలు బానిసలము అని ఎందుకు అనుకోవాలి! తమ భర్తల పిల్లలకోసము చేస్తారు ఇతరులకొరకుకాదు! ఇల్లు అని ఎవ్వరైన వస్తారు పోతారు వాళ్లకు మనము చేయకపోతే ఎవ్వరు చేస్తారు? తన సంసారము దిద్దుకొని వచ్చిన అతిథులను చూచుకొంటూ ఉన్ననాడే స్త్రీ అనిపించుకొనవచ్చును.

మాటేటి శారదాదేవి (అడికివెంట్ల)

* * *

భార్య ఉద్యోగము చేయకపోయినా, పనిలో సహాయపడేవాళ్ళు ఉన్నారు. మాకు తెలిసిన దంపతులు ఉన్నారు. వారికి ముగ్గురు పిల్లలు. ఇద్దరూ ఒకరి పనిలో ఒకరు సహాయపడుతూఉంటారు సాయంకాలంపూట పని పూర్తి చేసుకొని షికారుకో సినిమాకో వెళ్ళివస్తారు. ఆవిడ కూడ ఆఫీసు విషయాలలో సంప్రదిస్తారు. భర్త కూడ తొందరగా వంట చేయుటానికి సహాయపడతారు. భార్య ఉద్యోగం అదీ చేయకపోయినా, భర్తలు వాళ్ళకు సహాయపడతారు. 'భార్యలు బానిసలా' అనే వ్యాసం చదివిన తరువాత ఆ దంపతుల విషయం వ్రాయవలెనని బుద్ధిపుట్టింది. రత్నామనోహరధర్‌గారు రాసిన విధంగా భార్యా భర్తలు పరస్పరంగా సహాయము చేసుకొంటూ ఏటువంటి కలత లేకుండాఉంటే ఆ ఇల్లు ఎంతో ఆనందంగా సుఖప్రదంగా ఉంటుంది.

చిత్తర్వు శాంతి, విజయనగరం (మామిడికోళ్ళ)

* * *

చదువుకున్న ఆడది లొంగిరాదనీ, పని చెయ్యదనీ భావించి చదువుకున్న స్త్రీలను వివాహమాడటానికి కూడా వెనుకంజవేసే పురుషులు (అటువంటి వారు లేకపోలేదు) మాత్రం భార్య బానిసే అనునది వేదవాక్యంగా పాటిస్తారు.

నా స్నేహితురాలొకామె ఈమధ్య వావు ప్రతుకులమధ్య పోరాడి బయటపడింది. ప్రస్తుతం నిత్య కార్యక్రమాలలో పాల్గొనటానికి ఉదయాన్నే లేవలేక 7 గం. లకు లేస్తుంది. ఏం వదినా! మొగాడిలా 7 గం. లకి లేస్తావేం? అని కట్టుకున్న భర్తకన్నా ఆమె మరదిమాత్రం హుకుం జారీ చేస్తుంటాడు. ఇటువంటి సంఘటనలు కొన్ని కుటుంబాలలో ఉంటూనే ఉన్నాయి. కాబట్టి రత్నామనోహరధర్‌గారు వ్రాసినట్లు అవసరావసరాలు స్నేహితులల్లే గమనించుకుంటే ఆ ఇల్లు రచ్చ—రట్టు లేకుండా చూడటానికి కూడా ఎంతో ఆనందంగా ఉంటుంది.

యన్. స్వర్ణకుమారి (పార్వతీపురం)

సిటీలో సినిమాలు

కొద్ది జీతం తెచ్చుకొనేవాళ్ళు మూడు వారాల్కు ఒకసారికి ఒక సినిమా అయినా చూడలేక పోతున్నారని వ్రాశారంటే అందులో అతిశయోక్తి లేదు.

పి రాచ్ ప్రభావతి (విశాఖపట్నం)

* * *

ఈ కాలంలో సిటీలలోని సినిమా థియేటర్ల దుస్థితి జగదీశ్వరి గారు చాల చక్కగా వివరించారు ఇలాంటి దుస్థితిని థియేటర్ల యజమానులు గమనించి వనితాలోకానికి అనుకూలంగా ఉండే ఏర్పాట్లు చేస్తారని ఆశిస్తున్నాము

బి వి మోహినీకుమారి (బాపట్ల)

విమర్శ

ఈమధ్య మీరు ప్రచురిస్తున్న వనితాలోకపు వ్యాసాలు కేవలం కొత్త సమస్యలు లేకెత్తించేవిగా ఉన్నాయి. స్త్రీలకు సమాన హక్కులంటూ సోదరీమణులు వ్రాసే వ్యాసాలు నానాటికీ వింత వింతగా రూపొందుతున్నాయి ఆ వ్రాసేవారు ఏ ధ్యేయముతో వ్రాస్తారో చెప్పలేముగాని, వాటి పర్యవసానము ఏమవుతుందోనని గమనించినట్టు లేదు. కళ్లారా చూచాక వ్రాస్తున్నాను మిడిమిడి జ్ఞానంగల స్త్రీలు ఇలాంటి వ్యాసాలు చదివి, హాయిగా సాగుతున్న కుటుంబాల్లో లేని కలతలు తెచ్చిపెట్టుకుంటున్నారు. ప్రతి వ్యాసంలోను తమకు తెలిసిన వారంటూనో, లేక బంధువులంటూనో వారి అభిప్రాయాలకనుగుణంగా ఓ ఉదాహరణాన్ని ఇవ్వడం మామూలయింది ఓవేళ వాళ్లకు తెలిసినట్టుగా ఆవిధంగా జరిగినా, దేశమంతా అలాగే అశాంతితో బాధపడుతున్నట్టు ఎందుకనుకొంటారో అర్థంకావడం లేదు. ఆ వ్యాసాలకు శీర్షికలు కూడా కొట్టవచ్చేట్టుంటాయి కాన దయయుంచి ఆ వ్రాసేవారు, వాటిని ప్రచురించే మీరు కొంచెమైనా అవి ప్రచురణ అయ్యేముందు పరిశీలిస్తారని ఆశిస్తున్నాను.

చింతా నరసింహాయ్య (బళ్లారి)

యువతులూ-ఉద్రేకాలూ

"మీకు నేను ఇదే మొదటిసారి ఉత్తరం వ్రాయడం, నన్ను కూడా మీ వనితావాణిలో చేర్చుకోమని కోర్తున్నాను. మారుతిగారు వ్రాసిన యువతులూ—ఉద్రేకాలు వ్యాసము చాలా బాగున్నది.

కుమారి రాజేశ్వరి (ఏలూరు)

వనితావాణి సంఘంకాదు!

★



ఆరోగ్యం ఆనందం ప్రసాదించే మెక్సికో 'బుగ్గ'లు!

ఆరోగ్యప్రదమైన "నీటి బుగ్గల" దగ్గరకు చికిత్సకోసరం వెళ్ళేవారుంటారు. కులాసాగా గడిపేటందుకు వెళ్ళేవారూ వుంటారు. ఇటువంటి ఆనందప్రదమైన నీటి బుగ్గలున్న ప్రాంతాలు మెక్సికోలో చాలా వున్నాయి. శెలవురోజులలో ఆహ్లాదంగా గడిపి ఆనక మనం తిరిగి వస్తూన్నప్పుడు ఆరోగ్యంగా రావొచ్చును.

మెక్సికోలోగల ఈ 'క్షార జలం' గల నీటిబుగ్గలు అన్నీ పరిశోధించి, ఏయే ప్రాంతం ఎటువంటి వ్యాధిగ్రస్తులకు చికిత్స కాగలదూ అనేది నిపుణులు నిర్ణయించారు. అది అలావుంచి మన శెలవులు గడపాలని వుంటే ఈ నీటి 'బుగ్గ'లున్న ప్రాంతాలు అద్భుతాలు.

పరిసర రామణీయకత ప్రకృతి శోభనుబట్టి ఆలోచిస్తే "సాన్ జోస్" బుగ్గ ఆ తర్వాత "లా కాల్ డెరా" ఈ రెండూ బాగుంటాయి.

మెక్సికోనగరంనుంచి కారులో సాన్ జోస్‌కు హాయిగా వెళ్ళొచ్చును. 4300 అ॥ల ఎత్తునవున్న ఈ 'బుగ్గ' ప్రాంతానికి పాము మెలికలు తిరిగే రోడ్డువెంట క్రిందనున్న లోయలను అడవులనూ హాయిగా చూస్తూ వెళ్ళాము.


మెక్సికో నృత్యం చూస్తున్న యాత్రికులు.

ఇక్కడ నిమ్మతోటలు కంటికింపుగా అగుపిస్తాయి. రకరకాల చెట్లూ, పూల మొక్కలూ, 'ఓహో' అనిపిస్తాయి. ఈతలు, ఆటలు, పాటలూ, బొమ్మలూ, అన్నీ చేయొచ్చును. కవికీ, కళాకారునికీ, రసికునికీ, వ్యాధిగ్రస్తునికీ అందరికీ ఆహ్లాదం యిస్తుంది 'సాన్ జోస్'.

ఇక్కడొక "ఎక్సటపాన్" అనే హోటలు మొదట సాధారణంగా పెట్టారు. ఇప్పుడది బ్రహ్మాండంగా వృద్ధిపొందింది. ఈ నీటిబుగ్గ చుట్టూ ఎన్నో కృత్రిమమైన "ఈత కొలనులూ" పార్కులూ, నియమించారు.

ఇటువంటిదే మరొకటి మెక్సికో నగరానికి ఉత్తరంగా ఉన్న "లా కాల్డెరా."

ఇక్కడగల "శాన్ మిగ్వెల్" "అల్లెన్ డే"లో చాలా పురాతనమైన చర్చిలున్నాయి. ఇక్కడగల కళాకేంద్రానికి విద్యార్థులు దూరదూరాలనించి సైతం వస్తారు.

ఇలానే "ఒహూకన్", "అగు ఆ అజల్" అనే మరో రెండు ప్రకృతి సిద్ధమైన ఆరోగ్య ప్రాంతాలు ఉన్నాయి. ఇక్కడ ఒహూకన్ జలలోని నీటిని కొందరు తెచ్చుకుంటారు కూడా. అందుకు వీలుగా ఇది సీలు చేసిన సీసాల్లో లభ్యమవుతుంది. ★


—టెంపిల్ మానింగ్.

వనితాలోకం

సభ్యత

బా॰ ం

ఇటీవల పూజనీయురాలైన ఒక స్నేహితురాలి నుండి ఉత్తరం వచ్చింది. ఆమె డాక్టరు, అవివాహిత వార్డులో స్త్రీతనొక్కవు మర్చిపోయి, క్వార్టర్సుకు వచ్చి, పనిమనిషిని పంపిందట తెమ్మని అప్పుడు వార్డులోఉన్న హౌస్ సర్జన్ ఒకాయన మా స్నేహితురాలి స్నేహితురాలైన మరో డాక్టరుతో అన్నాడట ! "మీ విమలాదేవి రేపు మొగుణ్ణి కూడ ఇలాగే మర్చిపోతుందా?" అని ఈ విష యాన్ని ఉదహరిస్తూ, ఆమె "ఇంతలో ఉంది ఆయన సభ్యత" అంటూ, తన బాధను వ్యక్త పరిచింది. నిజంగా ఈ విషయం నాకు చాల బాధ కలిగించింది. బహుశా ఆ కాబోయే డాక్టరుగారు తనేదో పెద్ద విట్టువేశాననుకుని పెద్దగా నవ్వి ఉంటారు పిహాస్యంగా నాయనమ్మో, అమ్మమ్మో అంటూ ఉండటం కద్దు: "రేపు మీ ఆయన్నికూడ మర్చిపోతావుటే?" అని. అలా అనటంలో అటు నాయనమ్మ పరంగా అందం ఉంది; ఇటు మనుమ రాలికీ ఆనందంఉంది. అంతేగాని — అంత చదువు చదివి, ఇంత అల్పంగా మాట్లాడటంఅంటే—నా మట్టుకు నాకు చాల ఎబ్బెట్టుగా తోస్తోంది. మన దేశంలో విద్యావంతులు పెరుగుతున్నారు. కాని, సభ్యత విషయంలో మాత్రం రోజురోజుకు దిగ జారిపోతున్నామేమో అనిపిస్తుంది. ఇలాటి విష యాల్ని వినటం తటస్థించినప్పుడు, అసలు చదువు కున్నవారిలో కొందరు అలాటి అసభ్యతనే 'నాగరికత' అని అనుకోటం కూడ ఉందేమో అనుకుంటున్నా మనం సంఘంలో మెలగుతున్నప్పుడు పరిసరాల్ని బట్టి, మన ప్రవర్తనను దిద్దుకోటం సభ్యత అని పించుకుంటుంది. స్త్రీలు పురుషులతో మాట్లాడే తీరు స్త్రీలు స్త్రీలతో మాట్లాడే తీరుకు భిన్నంగా ఉండాలి అలాగే పురుషులు స్త్రీలతో మాట్లాడే తీరు, పురుషులు పురుషులతో మాట్లాడే తీరుకు భిన్నమైనదిగా ఉండాలి. అప్పుడే అది సభ్యత అనిపించు కుంటుంది. ఏదో కొంచెంసేపు ఆనందించివద్దామని సినిమాలకు పోతూంటాం కాని, అది అప్పుడప్పుడు నగనకునుమమే అవుతుంది. అసభ్యతాపూర్వకమైన సంభాషణలు వినిపిస్తుంటాయి ప్రక్కనుండి. హాలులో సిగరెట్టు కాల్చకూడదని నిషేధం ఉన్నా—దర్జాగా (అలా అనుకుంటారు) సిగరెట్టు కాలుస్తూ, ప్రక్క ఎసిపిల్లలు, స్త్రీలు ఉన్నారన్న సంగతే పట్టించుకోరు ఇలాటివారు చదువుకున్నవారిలోనే ఎక్కువ. అదేమి టంటే—తమను పెద్ద అవమానించినట్టు పోజ పెడతారు ఈ బాధ బస్సు ప్రయాణీకులకూ ఉంది అదేమిటని అడిగేవారు ఉండరు. తెల్లబట్టల్ని చూసి, కండక్టరు వెనుకాడతాడు. అసలు కండక్టరు తాగకుండ ఉంటేగద—ఇంకొకరికి చెప్పటానికి! తోటి ప్రయాణీకులు పట్టించుకోరు. అసలు ఆ భావనే రాదు. వచ్చినా మనకెందుకులే అనుకుంటారు. అదేమి టని అడగటానికి స్త్రీకి ధైర్యం చాలదు. ధైర్యంతో అడిగితే—అది విచిత్రంగా తోస్తుంది ప్రయా ణికులకు—ఇలా పురుషుల అసభ్యతా ప్రవర్తనకు స్త్రీలు ఎన్నోవిధాలుగా లోనవుతున్నారు. అసలు మన ఈ ప్రయాణం పురోగమనమా? తిరోగమనమా? అను సందేహం కలుగుతోంది. మానవునిలో వైజ్ఞా నికతృష్ణ పెరిగినంతగా ఆత్మపరిశోధన జరగటం లేదు. మెదడుకు ఇచ్చినంత శిక్షణఆత్మకు ఇవ్వటం లేదు. అన్ని జీవుల్లోనుతున్న దేవుడు ఒక్కడేనన్న భావన అనుభవానికి రావటంలేదు. ఆ డాక్టరు పాపం ఎంతో కష్టించి చదివి ఉంటాడు. మెదడుకు ఎంతో పని కలిపించిఉంటాడు. అభినందనీయమే. కాని, దానితోపాటు ఆత్మశిక్షణ జరగలేదు. మన మాటలూ, చేతలూ అవతలి వ్యక్తిపై ఎలాటి ప్రభావాన్ని కలి గిస్తాయో ఆలోచించుటలేదు మానవుడు. స్త్రీలకు ఎన్నో హక్కులున్నాయంటారు పురుషులు, స్త్రీలు సమానమే అంటారు. కాని, నిజానికి స్త్రీలు మరే హక్కులూ కోరటంలేదు. పురుషుల ప్రవర్తన తమ యెడ గౌరవనీయంగా ఉండాలని మాత్రమే కోరు తున్నారు ఈ సభ్యతా పరిరక్షణ, పరిపోషణ స్త్రీల నుండే రావాలి. మరో దారిలేదు అందుకు స్త్రీలు మరింత ధైర్యాన్ని పుంజుకోవాలి. ★



జరిగిన కథ

నిచుళానగరంలో శృంగారమంజరి రంగేశ కుమార్తె హేమసుందరిని అర్ధరాత్రి కలుసుకోనవచ్చి రంగనాయకుడు, కావలివారిని గాయపరిచిపోతాడు. మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకుల రహస్యం హేమసుందరిని వలచిన తన ప్రియుడు తిరుమలరెడ్డికి చెబుతుంది. తిరుమలరెడ్డి ద్రోహం తెలుసుకున్న మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకులు కలుసుకునే ఏర్పాటు చేస్తుంది. రంగనాయకుడు హేమసుందరి శ్రీరంగం పారిపోతారు. తనని గాయపరచవచ్చిన సింహాచలాన్ని చంపివేస్తాడు విశాలనేత్రాల ముక్కు చెక్కించి వస్తుండగా హేమసుందరీ రంగనాయకులకు రామానుజ యతీంద్రుల దర్శనం కలిగి గాఢాభిమానంగా మారి అంతే వాసులకు ఆశ్రయం కలిగిస్తుంది. యతీంద్రుని దయవల్ల రంగనాయకునికి విశాలనేత్ర దర్శనం కలుగుతుంది. రంగనాయకునిలో మార్పు గమనించిన హేమసుందరి రామానుజులను సందర్శిస్తుంది. రామానుజుల పూర్వవృత్తాంతం తెలిసిన అంతేవాసులకు హేమసుందరీ రంగనాయకుల సాన్నిహిత్యంతో ఆందోళన కలిగి కొంతమంది మఠం విడిచిపోతారు.



విశాలనేత్రాలు

పి. గణపతి శాస్త్రి

26

క్రమ క్రమంగా రంగనాయకుని మద్యపానాసక్తి దావంతట అదే దూరదూరంగా తొలగిపోయింది. అంతేకాదు! మరి అతడెప్పుడు మద్యశాల మాటే తలపెట్టలేదు! హేమసుందరికి మాట ఇచ్చినప్పటినించి ఎన్నడు ఇక కాంతామణి పేరే తలపెట్టలేదు! మిగిలిన వృత్యాది వినోదాలతో పాటు మల్లుల చెలిమి ఎడల కూడా అతని కెంతో విరక్తి కలిగింది. వారెప్పుడయినా వీధులలో కనపడి పలకరిస్తే, అంటీ అంటనట్టు ఎంతో మర్యాదగా సమాధానాలిచ్చి తప్పించుకొన్నాడు. అయితే స్వామి ఉత్సవాలలో తన విధి నిర్వహణ ఎడల అతని గాఢాసక్తి క్రమక్రమంగా ఇనుమడించింది. తీరిక సమయాలలో రామానుజుని సందర్శనాభిలాష మరింతగా విజృంభించింది. హేమసుందరి కిది కొంత ఆందోళన కలిగించకపోలేదు! అయినా ఆమె మరి గత్యంతరంలేక అన్నింటికి ఆ శ్రీరంగశాయి ఒక్కడే దిక్కని విశ్వసించుకొన్నది. అనుదినము స్వామి సందర్శనమే తన కిక పరమశరణ్యమని నమ్ముకొన్నది. అప్పుడప్పుడు పౌర జనుల సమక్షంలో కొనసాగించిన మల్లవిద్యా వినోదాలవల్ల లభించిన కానుకలతో రంగనాయకుని కేవిధమయిన కొదవ లేకుండా సంసారయాత్ర సుఖంగా సాగిపోతున్నది.


అయితే సింహాచలం ఘోరమృతిమాత్రం తలుచు 39 వ పేజీ చూడండి



డి. రామేశ్వరి

ఆనగనగా ఓ ఆనందరావు! ఇదేమిటి ఇదేమైన చిన్న పిల్లల కథా అలా మొదలుపెడుతున్నావు అని ఆదిలోనే హంసపాదువేయక చదవండి. ఇది ఆనంద రావు గురించి ఉపోద్ఘాతం అన్నమాట. ఆనందరావు బి. యే., ప్రస్తుతం ఆంధ్రదేశంలో పెద్దపట్టణం కాదు, పల్లెకాదు—మామూలు బస్తీలో ఒకఆఫీసులో యు. డి. గుమాస్తా. పాతికేళ్ల బ్రహ్మచారి. ఆనంద రావు అన్న ఇన్నాళ్ళ పెళ్లిచేసుకోని భీష్మించి కూర్చుని, మొన్ననే తన తమ్ముడు తనమీద పడి ఏడుస్తున్నాడని (క్షమించండి, ఇంతకంటే సరైన మయిన పదం తట్టనందుకు) జాలితలచి (అన్నకి అయితేగాని తమ్ముడుకి పెళ్లిఅవదుగదా) ఆఖరికి రెండు నెలల క్రితం పెళ్లిచేసుకున్నాడు. అంటే ఇంక ఆనందరావు పెళ్ళికి 'ఫస్ట్ ఇయర్' అయింది అన్నమాట. ఆనందం ఆకారం వర్ణించాలంటే 5'—6" పొడుగు, అమాయకత ఉట్టిపడే మొహం, మొత్తంమీద చెప్పాలంటే ఏ పెళ్లికూతురు ఆనందాన్ని చూసి తిరిగిపోదు ఆనందానికి ఆ పేరు తండ్రిఎంత ఆలోచనతో పెట్టాడో అనిపిస్తుంది. అసలు ఆ 'నామకరణం' నాడు ఆనందాన్ని పుట్టించిన బ్రహ్మ ఆనందం తండ్రి బుర్రలో దూరి ఆ పేరు పెట్టించిఉండాలి. ఎంచేత అంటారేమో ఈ పేర్లు ఉన్నాయి చూశారూ! మనిషికి, పేరుకి ఎక్కడా సంబంధం కంచు—కాగడతో వెతికినా కనబడదు. ఉదా :—లక్ష్మీపతి గర్భదరి ద్రుడు, శాంతికి ముక్కుమీదుంటుంది కోపం, కుటుంబరావుకి అసలు పిల్లలుండరు, సరస్వతికి ఓ అంటే నా రాదు, మీనాక్షికి కళ్లు ఎక్కడ ఉంటాయో కనబడవు ఇలా చెప్పాలంటే ఎన్నైనా చెప్పగలను కాని, మీకు కథ కావాలి కాని ఈ పేర్ల పట్టిక కాదని మానేస్తున్నాను కాని ఆనందం తన పేరుకి సార్థకత చేకూర్చాడు. ఆనందాన్ని కన్న తల్లిదండ్రులు, తోబుట్టువులు, ఊళ్లోవాళ్లు కాని, స్నేహితులు కాని ఆనందానికి ఇప్పటివరకు కోపంరావడంఅనేది చూడలేదు. మీరు వెళ్లి 'వెధవా' అనండి ఏమి అనుకోడు; ఒక చెంపమీద కొట్టండి ఇంకోచెంప అందిస్తాడు; మొహంమీద ఉమ్మేస్తే తుడిచేసుకుని 'థేన్స్' మీతో నాకేమిటి ఏనుగు వెడుతూంటే కుక్కలు మొరుగుతాయన్నట్లు నవ్వి వెళ్లిపోతాడు పాపం 'చిదానంద'మూర్తి. చెప్పు కోవాలంటే పేరుకి, మనిషికి ఇంత అవినాభావ సంబం ధం ఉన్నవాడు ఒక్క ఆనందమేనంటే అతిశయోక్తి


ఒరేయ్! వాడు నాకంటే అంత లావున్నాడా. వాడు మొన్న నన్ను అన్నదానికి నాలుగింతలు ఎక్కువగా సమాధానం ఇచ్చాను
ఎన్ని తిట్లు తిట్టాలో అన్ని తిట్లూ దులిపి పారేశాను.. స్టుపిడ్ని...
మరి నిన్ను తిరగబడి తన్నలేదూ వాడు?
లేదు.. వాడు జవాబిచ్చేలోగానే టెలిఫోన్ కింద పెట్టేశాను!



నే నెవరు? నే నెవరు?

ఇరువైపు నిరువైపు నిరుకొమ్ము
లుండు కాని బండెద్దు కాను
కానమ్మా!

వెలగల "జీను" నాపైనుండు
కాని గుఱ్ఱంబు నేకాను కానమ్మా!

తళతళలాడు గొలుసు తగిలించు
కొందు కాని జేబు-వాచి నే కాను
కానమ్మా!

గణగణా మ్రోగు గంట నా
కుండు కాని బడిగంట నే కాను
కానమ్మా!

పడవగల 'కాళ్లు' రెండు నాకుండు
కాని నే పరుండ కాను కానమ్మా!

మనుజులందరు ప్రేమగా జూతురు
అన్ని చేతులలలో తిరుగాడుచు
నుందు కాని చిట్టిపాపాయి నేకాను
కానమ్మా!

ఇంతకీ నే నెవ్వరో తెలుపరో
సుజనులారా!

[illegible]
భాను, (ముక్కామల)

ఋణసార సంగ్రహం!

ఋణదాతకు సలహా

తవ దానమె తవ శత్రువు
తవ ఋణమె తనకు రక్ష—నిర్దయ చుట్టంబౌ
తవ లోభమె స్వర్గము
తవ కరుణయె నరకమంత్రము — ఋణదాతకున్!

వేరు—పురుగు జేరి వృక్షంబు జెరచును
చీడపురుగు జేరి గుణవంతు జెరచు
ఋణవంతుడు జేరి ధనవంతు చెరచుగా!
విశ్వదాభిరామ వినురు(ణ)వేమా!
అప్పు కోరువారు తండోపతండంబు
లుర్విజనులకెల్ల ఉండు నప్పు
అప్పుచేయువారు తమ అప్పు తీర్పరు
విశ్వదాభిరామ వినురు(ణ)వేమ!

కోరగాని వారికి—విరతము
అరువులు కూరిమితో ఇచ్చిన మరి—ఆ
అరువులు—ఋణదాతకు
పరలోకమునే జేరుట నిక్కము సుమతీ!

సంపద గల దినములలో
సొంపారగ ఋణవాదులు జేరుట సహజము!
సంపద నాశము పొందిన
పెంపొందరు ఋణదాతులు తథ్యము
ఋణపతీ!

—'నరసు' (వెలంపాలెం)

అర్థాలు వేరులే!

మా వాడు యీ మధ్య
కవిత్వం రాస్తున్నాడూ
అంటే హామేషా తమాషాల్లో
పడ్తున్నాడన్న మాట!

* * *

మా అమ్మాయి ఈ మధ్య
సంగీతం పాడుతోంది
అంటే సిన్మాల గిన్మాలలో
పాటలప్పచెప్పేస్తోందన్నమాట!


* * *

మా వాడీమధ్య కళారాధన
చేస్తున్నా డంటేనూ
రాయి అడక్కుండా నాటకాల్లో
వేషాలు వేస్తున్నాడన్నమాట

* * *

మా అమ్మాయి ఈ మధ్య
వాళ్ళమ్మకి సాయంచేస్తోంది
అంటే పుస్తకాలు చూస్తూ చేసే
వంట మానేసిందన్నమాట!

—పి. కృష్ణానంద్.



డా॥ గాలి బాలసుందరరావు

గేస్ట్రైటిస్ : దీర్ఘదశ

బహుకాలంగా బాధించే అజీర్ణరోగము గేస్ట్రైటిస్ దీర్ఘస్థితిగానే భావించడం జరిగేది. అజీర్ణం యేర్పడినప్పుడల్లా, కడుపులో ఇన్‌ఫ్లమేషన్ ఏర్పడిందనుకోడం పొరపాటు అలాగే ప్రతి అజీర్ణస్థితికి ఏదో క్రిమిదోషం కారణమనుకోవడమూ పొరపాటే ! ఆరోగ్యస్థితిలోనే, వివిధ మానసిక పరిస్థితులలో జఠరాశయం మ్యూకస్ పొర స్వరూప స్వభావములు మారుతూ ఉంటవని, ఆధునిక పరిశోధనలవల్ల నిర్ణయమైంది. కోపంవంటి ఉద్రేకం కలిగినప్పుడు జఠరాశయం మ్యూకస్‌పొర, రక్తపుష్కలమై, దానికి సహజమైన మృదుత్వాన్ని కోలుపోయి, బిరుసెక్కి, మామూలు కంటె ఎక్కువగా జిగురునూ (Mucus) హైడ్రోక్లోరిక్ ఏసిడ్‌ను స్రవిస్తుంది. అలాగే ఖిన్న స్థితిలో అది రక్తహీనమై, స్వల్ప స్యందినియై తెల్లగా ఉంటుంది..

జఠరాశయంలో ఇన్‌ఫ్లమేషన్ దీర్ఘస్థితి పొందడానికి చాలా కారణములు ఉన్నవి తీవ్ర స్థితిలో ఈ వ్యాధిని కలిగించే పరిస్థితులు బహుకాలంగా ఉన్నప్పుడు, ఈ వ్యాధి దీర్ఘస్థితిని అందుకోవచ్చును జఠరాశయానికీ, డుయోడినమనే అంత్రభాగానికీ మధ్యఉండే పైలోరస్ కండరములు, దుస్సంకోచం (Spasm) పొందిగాని, జన్మతః లోపభూయిష్టము లైనప్పుడుకాని, అక్కడ పుండు ఏర్పడి, మాని, అది కుంచుకున్నప్పుడుకాని, జఠరాశయం మ్యూకస్‌పొరకు ఒత్తిడి యేర్పడి, దీర్ఘమైన ఇన్‌ఫ్లమేషను ఏర్పడవచ్చును జఠరాశయంలో అల్సరు ఏర్పడగానే, దాని అంచులలో ఇన్‌ఫ్లమేషన్ విధిగా ఏర్పడుతుంది ప్రారంభ దశలో ఉబ్బిఉన్న జఠరాశయపు మ్యూకస్‌పొర, పోనుపోను కృశించి బిరుసెక్కిపోతుంది ఏ అవయవమైనా సహజస్థితిని మించి పెరిగినప్పుడు ఆస్థితిని హైపర్ ట్రఫీ (Hyper Trophy) అంటారు. తగ్గినప్పుడు ఏట్రఫీ (Atrophy) అంటారు. 'ట్రాఫి' (Trophy) అంటే ఆహారం ఏ అంగం ఎంత ఆహారం తీసుకోవాలో నిర్ణయించేది మెదడు. జఠరాశయంలో ఏర్పడే ఇన్‌ఫ్లమేషను దీర్ఘస్థితిలో మ్యూకస్‌పొరలో అతివృద్ధి (Hyper Trophy), కార్శ్యము (Atrophy)కూడా ఏర్పడతవి ఒకరోగస్థితిలో అంగభాగములలో జరిగే మార్పులను తెలుసుకుంటే, ఆ రోగస్థితిలో ఆ మార్పులవల్ల ఏర్పడే లక్షణములను వాటికి కారణములను ఊహించడానికి అర్థంచేసుకుంటానికి, నివారించడానికి వీలుంటుంది.

గేస్ట్రైటిస్ దీర్ఘదశలో కనుపించే లక్షణములు, జఠరాశయంలో ఏర్పడే మార్పులనుబట్టి ఏర్పడతవి.

ఈ వ్యాధిలో ఆహారం తీసుకోగానే కడుపులో ఒక రకమైన నిండుదా, బాధా ఏర్పడవచ్చును ఆ నొప్పి, వీపునైపుకు గాని, భుజములదాకా గానీ పాకవచ్చును. కొందరిలో ఏ బాధా లేకుండా, కడుపులో రాయిపెట్టినట్లుగా ఉండవచ్చును. ఈ బాధ త్రేన్చినప్పుడు తగ్గుతూ ఉంటుంది. ఆకలి తగ్గిపోతుంది ఒకప్పుడు ఆకలి బాగానేఉన్నా రెండు ముద్దలు మింగగానే కడుపు నిండినట్లుండవచ్చును. ప్రొద్దున్నే ఆకలి బాగా ఉండవచ్చును. కాని మధ్యాహ్నం ఆకలి తగ్గడం, రాత్రి పూర్తిగా ఆకలి లేకపోవడం ఏర్పడవచ్చును. నోటిలో ఒకవిధమయిన అరుచీ, నాలిక ఉబ్బి—పెద్దదై, దానిమీద పళ్ళ ఒరపిడితో గుంటలూ ఏర్పడవచ్చును


గుండెల్లో మంట, త్రేన్పులు, వికారం, వాంతి యేర్పడవచ్చును నిస్సత్తువ, పనిచేయడానికి అయిష్టం, తలనొప్పి, నిరుత్సాహం యేర్పడవచ్చును అజీర్ణంతో నిద్ర సరిగా పట్టదు. కొంచెం శ్రమచేస్తేనే అలసట, ఆహారం తీసుకోగానే నిద్రమత్తు ఏర్పడవచ్చును

ఈ లక్షణాలన్నీ ఒకేమారుగా యేర్పడవు. ఈ వ్యాధిగతిలో మూడుదశలున్నవి. మ్యూకస్‌పొరలో మొదటి దశలో రక్తోల్బణంఏర్పడుతుంది అందువల్ల హైడ్రోక్లోరిక్ ఏసిడ్ స్రవణం తగ్గిపోతుంది. రెండవ దశలో మ్యూకస్‌పొర ఇన్‌ఫ్లేం అవుతుంది. అప్పుడు మ్యూకస్ అనే జిగురువంటి పదార్థము విపరీతంగా స్రవించబడుతుంది అది నూతిగోడ లోపలిప్రక్క, 'నాచు కమ్మినట్లుగా జఠరాశయం మ్యూకస్‌పొరను క్రమ్మి, అందులోఉన్న గ్రంథుల మూతులను మూసివేస్తుంది. అందువల్ల జఠరాశయ గ్రంథుల రసములు ఆహారపదార్థంతో సరిగా మిళితంకావు హైడ్రోక్లోరిక్ ఏసిడ్ స్రవణం మరీ తగ్గుతుంది. జఠరాశయంలో మాంసకృత్తులను జీర్ణించే పెప్సిన్ పూర్తిగా అంతరించిపోతుంది జఠరాశయంలో హైడ్రోక్లోరిక్ ఏసిడ్ తగిన పరిమాణాల్లో లేకపోతే పాండురోగం (Pernicious Anaemia) ఏర్పడుతుంది. ఎన్ని జీర్ణకరౌషధములు సేవించినా ప్రయోజనం ఉండదు. వ్యాధి ఆరంభదశలో కడుపునొప్పి అప్పుడప్పుడు వస్తూ ఉంటుంది, వ్యాధి ముదిరిన తరవాత ఆ నొప్పికి ఒక వేళాపాళా ఉండవు. డుయోడినంలో అల్సరు లేచినప్పుడు, ఆహారం తీసుకున్న రెండున్నర గంటలకు నొప్పి రావటం, ఏదయినా ఆహారం తీసుకుంటే, ఆ నొప్పి అప్పటికి తగ్గడం జరుగుతుంది. జఠరాశయంలో దీర్ఘమయిన ఇన్‌ఫ్లమేషన్ ఏర్పడ్డప్పుడు ఏర్పడే కడుపునొప్పి ఆహారం తీసుకుంటే అధికమవుతుంది

ఈ వ్యాధి నిరూపణ చాలా కష్టసాధ్యమైన పని జఠర రసముల రసాయనిక స్వభావమును పరీక్షించే విధానములను ఆధునిక వైద్యవిదులు ఏర్పరచుకున్నారు. అందులో కడుపులోకి సన్నని రబ్బరు గొట్టమును నోటిద్వారా పంపించి నిరాహార స్థితిలోనూ, నోట్మీల్‌తో తయారు చేసిన గంజి త్రాగించిన తరువాత, ప్రతి పదిహేను నిముషములకు, ఆ గొట్టంద్వారా జఠర రసములను బయటికి లాగి, రసాయనికంగా దాని స్వభావమును నిర్ణయించి, జఠరాశయంలో జరిగే జీర్ణక్రమంలో ఏయే మార్పులు జరుగుతున్నవో నిర్ణయించవచ్చును. సాధారణంగా పరగడుపున జఠరరసము 40 ఘన సెంటీమీటర్లను మించి ఉండదు. ఇది ఇంతకుమించి ఉన్నప్పుడు పైలోరస్‌వద్ద ఏదో ఆటంకము ఉన్నదని ఊహించవచ్చును. అందులో తాజా రక్తంఉంటే కడుపులో కేన్సరు ఏర్పడిందనో, కడుపుయొక్క లేక, ఈసొఫేగస్‌యొక్క రక్తనాళములు చిట్లినవనో మనం ఊహించవచ్చును. డుయోడినంలో అల్సరు ఏర్పడినవారిలో హైడ్రోక్లోరిక్ ఏసిడ్ అత్యధికంగా స్రవించబడుతుంది పిండి పదార్థము (Starch) జిగురు, పదార్థము (Mucus) మొదటి నుంచి చివరవరకు కనిపిస్తుంది. అయితే ఈ పరీక్ష చేయడానికి కొన్ని పరికరములు, ప్రత్యేక శిక్షణ కావాలి

ఒకసాటు పాతుకుపోయినతరువాత క్రానిక్ గేస్ట్రైటిస్ ఔషధములతో మాత్రమేపోదు. ముందు మ్యూకస్‌పొరను క్రమ్మివుండే మ్యూకస్‌ను కరగించివేయాలి. సోడియం బై కార్బనేట్ ద్రావణంలో మ్యూకస్ కరగి పోతుంది. అందువల్ల, కడ్క

44-వ పేజీ చూడండి



ఆంధ్రసచిత్ర వారపత్రిక వారఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

30-11-1962 శుక్రవారము మొదలు 6-12-1962 గురువారము వరకు

మేషం !

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

గ్రహబలం బాగున్న సమయం. ప్రస్తుతం పెద్ద అవకాశాలు ఏమీ ఉండవు. వ్యవహార కార్యాలు ప్రశాంతంగా పరిష్కరించు కొంటారు. ధనం ఇచ్చి పుచ్చుకోవటంవంటి పనులలో లాభం ఉంటుంది. మిమ్ములను గౌరవించి మీవల్ల సహాయం పొందేవారు ఉంటారు. కుటుంబంలో జరిగే పనులలో చిన్నచిన్న లోపాలు జరిగినా, చెప్పుకోతగినంత ఇబ్బంది ఏమీ ఉండదు. శుభవార్తలు తెలుస్తవి. వారం రెండవభాగంలో వ్యయాన్వయాలతో నిమిత్తంలేకుండా మీమీద తప్పులు వెతికేవారు తటస్థపడతారు మీ వృత్తి వ్యాపారాదులకు సంబంధించిన ప్రతిపనీ శ్రమపడి మీరే నిర్వహించుకొనగలుగుతారు. బంధువుల రాకపోకలు అధికం వినోద కార్యక్రమాలవంటి పనులకు ఆటంకాలు రావచ్చు 4, 5 తేదులలో పుణ్య కార్యాలు, శరీరశ్రమ ఎక్కువ.

* * *

వృషభం !

(కృత్తిక 2, 3, 4 పా., రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఈ సమయంలో జరిగే ప్రతిపనీ మీ ఆలోచనా శక్తిపైనా, మీ మాట మంచితనంమీద ఆధారపడి ఉంటుంది. వృత్తిలో గౌరవంతో కూడిన సమయం దాంపత్యం ఇంతకుముందుకన్నా బాగుంటుంది

> **గ్రహస్థితి**
>
> కర్కాటకంలో అంగారక రాహువులు, తులలో శుక్రుడు, వృశ్చికంలో సూర్యబుధులు మకరంలో శని కేతువులు, కుంభంలో గురువు, ధనుర్మకర కుంభ మీనాలలో చంద్రుడు

చిన్నచిన్న సమస్యలను కూడా పెద్దవి చేసి మిమ్ము లను బెదిరించటానికి చూస్తారు ధనాదాయం విశేషంగా పెరుగుతుందనే ఆశతో క్రొత్త ప్రయత్నాలు ఏవీ చేయరాదు అధికారులవలన మాట వచ్చునట్లు ఆదుర్దా కలుగుతుంది కాని, క్రమ క్రమంగా వాతావరణం మారిపోతుంది విద్యావిషయ కంగా ప్రోత్సాహకరమైన కాలం. వారం చివరి రోజు లో సాహసకార్యములవలన అకస్మాత్తుగా దేహ బాధలు కాని, భయాందోళనలు కాని ఏర్పడుతవి. ప్రయాణాలకు ఆటంకం.

* * *

మిథునం !

(మృగశిర 3, 4 పా., ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ వారం ఆర్థికంగా మీ స్థితి పెరుగుతుంది. తరచు పెద్దస్థితియందున్నవారిని కలుసుకోవటం జరుగుతుంది. ఇంతకుముందు సందిగ్ధావస్థలో ఉన్న వ్యవహారాలు ఏదో ఒకవిధంగా పరిష్కారం చేసుకుంటారు. సంఘంలో గౌరవస్థానం లభి స్తుంది. మీమీద అనవసరంగా అధికారం చూప టానికి ప్రయత్నించేవారు ఉంటారు. మాటలతో ఎంతమాత్రము తొందరపడతగిన సమయం కాదు. మీ అవసరాలకు సమయంలో సాహాయ్యం చేసేవారు ఉంటారు. కుటుంబంలో పూర్తిగా ప్రశాంతత కనుపించదు. కాని, క్రొత్త చిక్కుల వంటివి మాత్రం ఉండవు. అన్ని విషయాలలోను ఇతరులవలన మాటపడకుండా మీ కర్తవ్యాన్ని చురుకుగా నెరవేర్చుకుంటూ ముందుకు పోగలుగు తారు.

* * *

కర్కాటకం !

(పునర్వసు 4 పా., పుష్యమి, ఆశ్లేష.)

వృత్తి ఉద్యోగాలలో గౌరవస్థానం లభించే సమయం. మనోబలంతో ఎంత కష్టమైన పనిని కూడా నిర్వహించగలుగుతారు. తలవని తలంపుగా మీ ధనాదాయ సంబంధమైన అభివృద్ధికి అవ కాశాలు ఏర్పడుతవి. సిద్ధమైనంతవరకు మాట పట్టింపులు, పట్టుదలలు మొదలయినవి తగ్గించుకో గలుగుతారు. కాని, ఏదో ఒక సందర్భంలో నిగ్ర హించుకొనలేక ఇబ్బంది పడవలసివస్తుంది. కుటుం బంలో సుఖం లభిస్తుంది. ఇతరుల కష్టసమయంలో సహాయంచేయవలసివస్తుంది. అయితే శక్తికి మించకుండా చూచుకొనటం అవసరం. పర్యవసాన దశకు వచ్చిన వ్యవహారాలు తిరిగి మొదటికి రాతగిన అవకాశాలున్నవి బాహ్యవిషయాలలో లెక్కకు మించి ఖర్చు పెట్టవలసివస్తుంది. విందులు, వినో దాలు మొదలయినవానిలో పాల్గొంటారు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

సమయం, సందర్భం గమనించుకొంటూ, మీ మాటను కార్యరూపంలోకి తీసుకొని రాగలుగు తారు దైవసహాయంవల్ల మీ కృషి చక్కగా ఫలి స్తుంది. క్రొత్తవారి మైత్రితోపాటు ఆదాయ

వృద్ధికి పునాదులు కూడా ఏర్పడగల సమయం. తోటివారు ఒకరిద్దరు మీ మాటను సందేహించ టం, వ్యతిరేకించటం జరుగవచ్చు. ఏది ఏమైనా మీ స్థితికి ఏ విధంగాను భంగం ఉండదు దూరమం దున్న బంధుమిత్రులవద్దనుంచి వచ్చు వార్తలు అనుకూలమార్గంలోనే ఉన్నట్లు కనుపించినా, ప్రత్య క్షంగా ప్రయోజనం మాత్రం తక్కువ. లాటరీ వంటి వ్యాపార వ్యవహారాలలో నిరుపయోగమైన సమయం. పిల్లల శుభసంతోషకార్యాలు సుఖంగా నెర వేర్చగలుగుతారు 4, 5 తేదులలో పుణ్యకార్యాలు, తలవని తలంపుగా ఆదాయం.

*   *   *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ప్రవాహానికి ఎదురీదినట్లుగా ఒక్కొక్క ఘట్టంలోను ప్రతిబంధకాలను తొలగించుకొంటూ కార్యం సాధించగలుగుతారు. ఎవరిది న్యాయం, ఎవరిది అన్యాయం అనే విషయం తెలుసుకొనటం శ్రమ అవుతుంది. ధన విషయంలో చిక్కులు తొలగుతవి. మీ శ్రమ ఇతరుల నిమిత్తం వినియో గించగలుగుతారు అవివేకంతో అధికారం చెలా యించే రకం మనుష్యులతో లావాదేవీలు జరిపి కష్టపడవలసివస్తుంది కుటుంబవిషయాలలో ఇంతకుముందుకన్నా ఎంతో సుఖంగా ఉంటుంది వృత్తిలో శ్రమను లెక్కపెట్టకుండా గౌరవం నిలబెట్టుకుంటారు మంచిమనస్సుతో మీ కష్ట సుఖాలకు మంచిమార్గం చెప్పగల పెద్దమనుష్యుల సంబంధం దొరుకుతుంది వారాంతంలో అనారోగ్య సూచనలు, ధర్మకార్యభంగం.

*   *   *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

క్రమక్రమంగా పదిమందిలో ఉత్తమ స్థితికి రాగలుగుతారు. ఎదటివారి మాటలను నిర్లక్ష్యం చేయవలసిన పరిస్థితులు ఏర్పడుతవి. ముందు వెనుకలు ఆలోచించుకుంటూ సమయానుకూలంగా పనులు జరుపుకొనటం అవసరం వ్యవహారరంగంలో ధారాళంగా పనులు జరిగే సూచనలు లేవు. ప్రయా ణాలు చేస్తారు లెక్కలు, వ్యవహార పత్రాలు మొద లయినవి జాగ్రత్తగా చూచుకొనండి. సాధ్యమై నంతవరకు ఎప్పటి పనులు అప్పుడు పూర్తిచేసుకొన డానికి ప్రయత్నించండి. శుభ సంతోష కార్యాలలో పాల్గొంటారు. వక్రబుద్ధికల మనుష్యులతో పేచీలు రాగల అవకాశాలున్నవి. బాహ్యదృష్టిలో గొప్పగా కనుపించటమే కాని, యధార్థంగా మీరు అనుకున్న ఫలితం పొందలేకపోతారు. 30, 1 తేదు లలో శ్రమసాధ్యమైనపనులు, అధికారులతో కలహ సూచనలు.

*   *   *

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

మీ బాధ్యతలను పైనవేసుకొని నెరవేర్చు కొనేవారు లభిస్తారు. అనేక విషయాలలో మీకు విశ్రాంతి లభిస్తుంది. మీ సుఖసంతోషాల నిమిత్తం ధనవ్యయం అధికం కాగల సమయం. మానసికంగా సంతోషము, సంతృప్తి కనుపించకపోవచ్చు. బాహ్య విషయాలలో మీ పేరుప్రతిష్ఠలు పెరిగే అవకాశా లున్నవి ఈ సమయంలో ఏ వ్యవహారం తలపెట్టినా మీకు సంబంధించిన పదిమందినీ సంతృప్తిపరచ గలుగుతారు వృత్తిలో ఇంతకుముందున్నటువంటి, భారము క్రమంగా తగ్గించుకొంటారు. అన్ని విషయాలలోను ధైర్యంతో నిర్ణయాలు చేయ గలుగుతారు. బంధువుల రాకపోకలవల్ల ధనవ్యయం పెరుగుతుంది. ఇంతకుముందు శత్రుభావంతో ఉన్నవారు ఈసమయంలో మీ మాటను పాటిస్తారు.

*   *   *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

మీ శక్తికి తగినట్లుగా నడచుకొనటం మంచిది. కాని, ఇతరులతో పోటీకి దిగవలసిన సమయం కాదు మంచి మాటలతో మిమ్ములను, మీ శక్తి సామర్థ్యాలను పరీక్షించేవారుంటారు. వృత్తిలో ప్రతిబంధకాలు ఏమీ ఉండవు. ప్రతిఫలంమాత్రం లోపిస్తూ ఉంటుంది. ముఖ్యమైన కాగితాలు, వస్తువులు అవసరానికి లభించకపోవటంవల్ల చిక్కు ఏర్పడుతుంది ఒకరి మాటలను నమ్మి అనుభవం లేని కార్యక్రమాలలో ప్రవేశించవద్దు మొత్తం మీద ఈ వారం అన్నివిషయాలలోను ప్రోత్సాహం తక్కువ అని చెప్పవలసి ఉంటుంది. సూర్యనమస్కా రాలు, విష్ణుసహస్రనామ పారాయణము జరుపు కొనటంవల్ల ఆరోగ్యవృద్ధి, వ్యవహారవిజయం పొందగలుగుతారు. 5, 6 తేదులలో ధనలాభం, సంఘంలో గౌరవప్రాప్తి.

*   *   *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఏ కారణంవల్ల అభ్యంతరాలు కలిగినా, మొత్తం మీద మీ ఆదాయం మాత్రం తగ్గుతుంది. వృత్తిలో క్రొత్తమనుష్యుల సంబంధం ఏర్పడు తుంది తరచు ప్రయాణాలు చేయవలసి రావచ్చు. ఒక పనికి మరొక పనికి పోటీ ఏర్పడి చివరకు ఏపనీ పూర్తికాకుండా నిలచిపోయే అవకాశా లున్నవి. ముఖ్యంగా మీ ఆరోగ్యాన్ని గురించి జాగ్రత్తగా చూచుకొనండి. ధనాదాయంకోసం చేసే ప్రతి ప్రయత్నము ఒక స్థితిలో కుంటుపడే అవకాశా లున్నవి ఈ సమయంలో ముందు లభించినంత వరకు గ్రహించి, చల్లగా పనులు సాగించుకొంటూ ముందుకు పోవటం మంచిది. దైవకార్యాలకు, అభ్యంతరాలు వస్తవి. మీ వాగ్దానాలను చెల్లించు కొనటం నిమిత్తం విశేష శ్రమ పడవలసివస్తుంది. 1, 2 తేదులలో కార్యభారం అధికం, మానసిక ఆందోళన.

—ఈ వారము ధరలు—

బంగారు ధర ఈ వారంలో హెచ్చుతగ్గులు లేకుండా నిలుస్తుంది వెండి ధరలో కొద్ది తగ్గుదల వచ్చి నిలుస్తుంది. నూవుల ధర మందిస్తుంది. వారాంతంలో కొద్దిగా హెచ్చుతుంది. వేరుశనగపప్పు ధర ముందు మందీ; వారం రెండవ భాగంలో తేజీవచ్చి మరల తగ్గుతుంది వేరుశనగనూనె ధర బహు కొద్దిగా తగ్గుతుంది. నూలు ధర నిలకడగా ఉంటుంది. మిర్చి ధర తగ్గుతుంది.

*   *   *

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

మీ స్థితిని మీరు తెలుసుకోగలుగుతారు. ప్రస్తుతం తలవనితలంపుగా మీ విలువ పెరుగు తుంది. అధికారులతో పరిచయం, కార్యసిద్ధి, పొంద గలుగుతారు. పీరులతో ఒకప్పుడు కలహప్రసం గాలు వచ్చినా, ప్రత్యేకంగా చిక్కులేమీ ఉండదు. వ్యవహారరంగంలో దైవికంగా వచ్చే మార్పులు మీకు విశేషంగా లాభిస్తవి. ఈ సమయంలోనే అనుకూల వార్తలతోపాటు, ఆందోళన, విచారము కలుగ తగిన వార్తలు కూడా తెలియగలవు. పిల్లల శుభ సంతోష కార్యాలు సుఖంగా జరుగతగిన సమయం. అధిక పరిశ్రమవల్ల మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండకపోవచ్చు. వినోదప్రసంగాలు పాకం ముదిరి కలహాలకు దారితీసే సూచనలున్నవి. ఉద్రేకపూరిత మైన సమయం. జాగ్రత్తగా ఉండండి. 2, 3 తేదులలో సంచారము, నిరుపయోగమైన ఖర్చులు

*   *   *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

ఒక సమయంలో ఎంతో ఉత్సాహం కనుపిస్తుంది. అందుకు తగిన హంగులు, కారణాలు కనుపిస్తవి. అయితే అది ఎంతోకాలం నిలవదు. తలవని తలం పుగా విచారకరమైన కారణాలు, వార్తలు తెలుస్తవి. ఏది ఎలాఉన్నా మొత్తంమీద చెప్పుకోదగిన లాభ నష్టాలు ఏమీ ఉండవు. ప్రయాణాలు చేస్తారు. ధనాదాయం మామూలుగా ఉంటుంది. వ్యవహార రంగంలో రాజీమార్గంలో పోతగిన సమయం. శుభకార్య ప్రయత్నాలు సుఖంగా జరుగుతవి. ఏ వ్యవహారమైనా పదిమంది చెవిలో పడకుండా చూచుకొనటం అనేది ముఖ్యం. ఇంతకుముందు మిమ్ములను వేధిస్తున్న సందేహాలు తొలగిపోతవి. వారాంతంలో ఆకస్మాత్తుగా దేహబాధలు కలుగుతవి.

★

లక్షలాది జనులకు ఆనందం కలిగించే ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
ప్రకటనలు వేసి మీ వ్యాపారాభివృద్ధి చేసుకొనండి.



కథ కాని కథ

మరుపురాని భయం
(మొదటి బహుమతి)

ఈమధ్య ఓ ఆదివారంనాడు మా కాలేజీ విద్యార్థినులం ఓ యాత్రె కుంది, ఓ ఐదుగురు లెక్చరర్లు కలసి ముక్కల సేకరణకై బీబీనగర్ కి స్పెషల్ బస్సులో చేరుకున్నాము రైలుస్టేషన్ కి కొద్దిదూరంలో పెద్ద కాలువ పారుతూఉంది దానిపైన రైలు పోవటానికి ఒక బ్రిడ్జిఉంది కాస్సేపు అటూ ఇటూ తిరిగాక మాతోపాటు వచ్చిన గైడు 'ఇలా ఆ బ్రిడ్జిమీదుగా వెళ్ళి అటువైపుకి వెడితే అక్కడ ఇంకా కొన్ని రకాలు దొరుకుతవి రండి' అని అటు వైపుకి దారితీశాడు అతనేమో బాగా అలవాటు ఉన్నవాడేమో గబగబా బ్రిడ్జి దాటి అవతలివైపుకు వెళ్ళిపోయాడు ఇక మా అవస్థ ఏం చెప్పమంటారు! ఆ బ్రిడ్జి ఎలా ఉందంటే పట్టాలమధ్యగా సన్నగా రేకులు అమర్చబడివున్నవి క్రింద, మరీ వర్షాకాలమేమో, జోరుగా పారుతూన్న కాలువ, ఏమాత్రం కాలుజారినా నీళ్ళలో పడతామని భయం. రేకులమధ్య సందులలో నుండి క్రింద పారుతూన్న నీరు కనిపిస్తూంటే కళ్లు తిరిగినట్లు అవుతూ ఉంటే మెల్లిగా ఒకళ్ళవెనుక ఒకళ్లం వరసగా బ్రిడ్జి దాటసాగాము సరిగ్గా బ్రిడ్జి మధ్యలో ఉన్నప్పుడు, రైలు సిగ్నలు పడింది దూరంగా రైలు కూత వినబడింది. అవతలివేపునుండి మా "గైడు" 'రైలువస్తోంది త్వరగా దాటండి' అని కేకపెట్టాడు అసలే బిక్కుబిక్కుమంటూ నడుస్తూఉన్న మాకు పైప్రాణాలు పైనే పోయాయి ఇక తప్పదు కాబట్టి అందరము పరిగెత్తడం ప్రారంభించాము అలా పరిగెత్తుతుంటే క్రింద రేకులు ధన్ మని భయంకరంగా శబ్దమవడం మొదలుపెట్టాయి అలా పరిగెత్తుకుంటూ ఇవతలకు వచ్చి పడ్డామో లేదో వేగంగా ఓ గూడ్సుబండి దూసుకొని వచ్చేసింది ఓ రెండు నిముషాలు ఆలస్యమైయుంటే మా గతి ఏమైయుండేదో తలచుకొంటే నే యిప్పుడు కూడా ఒళ్లు భయంతో "ఝల్లు"మంటుంది

కె నళిని (సికింద్రాబాదు)

* * *

అమాయకత్వం
(రెండవ బహుమతి)

ఒకరోజున నేను మా తాతగారి ఊరు వెళ్లుచున్నాను అది బాగా పల్లె కనుక ప్రక్కఊరిలో బస్సు దిగి కాలినడకన మా తాతగారి ఊరు వెళ్లవలయును అందుచేత నేను అట్లే నడచి అడ్డదారిన పోవుచుండగా, చేల గట్లపై నడవవలసి వచ్చెను నేను చేలగట్లపై పోవుచుండగా ఒక చిన్న బోదె అడ్డుగా యున్నది

నేను ఆ బోదె సమీపమునకు వచ్చేసరికి నాకు కొన్ని మాటలు విన్పించినవి అవి: "అమ్మో! అమ్మో! మగవాళ్ళు వస్తున్నారే గట్టెక్కండి మగవాళ్ళు చూస్తుడగా మనం స్నానం చేయ కూడదుగా?" అని.

ఏమిటా? యని చూచునరికి నలుగురు ఆడపిల్లలు 4, 5 సం॥రముల వారు నవ్వుకుంటూ గట్టుపైకొచ్చి నగ్నంగానే నిలబడిరి నేను వెళ్ళిపోయేవరకు చూస్తూనే ఉన్నారు నేను నాలో నవ్వుకుంటూ బోదెదాటి వచ్చుట వారు చూసి మళ్లీ నీళ్ళలోనికి దిగారు

డి వీరచంద్రరాం, (తాపేశ్వరం)


* * *

ప్రశ్న - జవాబు
(రెండవ బహుమతి)

మాకు కాంపోజిట్ మాథమెట్రిక్స్ క్లాసు జరుగుతోంది మా మాస్టరుగారు అంతకు ముందు రోజు గ్రాఫు లెక్కలు బోధపర్చి కొన్ని హోమ్‌వర్కు ఇచ్చి మర్నాడు చూస్తానన్నారు గ్రాఫుకి ప్రక్కనే స్కేలు(అంటేపరిమణాలు) వేయమన్నారు ఆవేళ అందరి లెక్కలు చూచి, సంతకాలు చేస్తున్నారు నా ప్రక్కబాలుడు పుస్తకం సంతకం కోసం మాస్టరుగారి వద్దకు తీసుకొని వెళ్ళాడు అతను స్కేలు వేయుట మరిచిపోయినాడు మాస్టరుగారు 'స్కేలు ఏదిరా' అని అడిగిన వెంటనే అతను నా దగ్గర స్కేలు తీసుకొని మాస్టరుగారి కిచ్చినాడు దానితో మాస్టరుగారితోపాటు క్లాసందరు గొల్లున నవ్వారు

తంజావ సుదర్శనరావు (శ్రీకాకుళం)★

ముగ్ధ




రైల్వేస్టేషను వాతావరణం చాలా నిశ్శబ్దంగా ఉంది. బయట మంచు దట్టంగా కురుస్తోంది. గదిలో సంజీవరావు ఒక్కడూ కుర్చీలో కాళ్ళు ముడుచుకొని కూర్చున్నాడు. వరండాలో పోర్టరు కంబళీ ఒకటి కప్పుకొని చలికి వణుకుతూ లాంతరు నీడలో కునికిపాట్లు పడుతున్నాడు. మధ్య మధ్య వాడి ఉబ్బసము, దగ్గు సంజీవరావు ఆలోచనల్ని పాడుచేస్తోంది. ఈ రాత్రి సంజీవరావు ఆలోచనలు చాలా దూరం పోయాయి. పది సంవత్సరాల క్రితం అయితే ఆ ఆలోచనలు వేరుగా ఉండేవి అవి అతను పెళ్ళి చేసుకుని కొత్తగా భార్య కాపురాని కొచ్చిన రోజులు. మామగారు బ్రతికి ఉన్నారు. తను హైస్కూలుకి ఫస్టుగా పాసయ్యాడు ఊళ్లో వాళ్లంతా కాలేజీలో చేరమన్నారు మామగారు మాత్రం చిరునవ్వుతో అన్నాడు "ఎందుకోయ్ ఈ కాలేజీ చదువులు సంజీవరావు! నాలుగేళ్ళ ని కాలమంతా వృధాచేసి, చివరికి బి. ఏ పాసయి తిరిగి తిరిగి మళ్లీ ఈ గుమాస్తా ఉద్యోగాల కోసం తిరుగవలసిందేగా ?


"నేనూ నా చిన్నతనంలో నీలాగే చదువు చదువు అని ఏడిచాను. మా ఇంటిపక్క రామ్మూర్తి నాయుడు పద్దెనిమిదేళ్లదాకా ఊరిమీద తిరిగి ఫుట్‌బాల్ ఆటలు, నాటకాలతో రోజుల్ని గడిపి రైల్వేలో బొగ్గు కొట్టే ఖలాసీగా చేరాడు నేను బి. ఏ. పాసయి గుమాస్తాగా చేరాను ఇద్దరం ఆ రోజుల్లో పక్క పక్క జాగాలు కొన్నాం. ఇప్పుడు ? టిక్కెట్టు రై రామ్మూర్తి తన జాగాలో బంగళా కట్టించాడు. నేను ఉన్న జాగా అమ్ముకొని అద్దెఇంట్లో ఉంటూ ఈ వయస్సులో కూడా కైవు కొట్టుకుంటూ బతుకుతున్నాను. నా అదృష్టం బాగుండి, నీవంటి యోగ్యుడు కట్నం లేకుండా

నా కూతుర్ని చేసుకొంటున్నావు. గానీ, లేకపోతే
పెళ్లి కూడా చెయ్యలేని దౌర్భాగ్యుణ్ణయి
అంచేత నామాట విని ఉద్యోగంలో చేరు. రాము
స్నేహితు డొకడు రైల్వేలో పెద్ద ఆ
ఉన్నాట్ట. అతనితో చెప్పి నీకు స్టేషను మా
గిరీ ఇప్పిస్తా" న్నాడు. మామ[illegible] వ
ఎంతో బరువైనవిగానూ, విలువైనవిగానూ
నాయి సంజీవరావుకి రైల్వేలో చేరాడు రాము
నాయుడు దయవల్ల మామగారి ఊరే
కంపెనీవాళ్ళు తనూ, భార్య, అత్తగారూ,
గారూ, బావమరిది—మరింకెవరూ లేరు.
గారి ఆదాయంతో ఇంటి ఖర్చు జరుగుతు
తన ఆదాయంతో తనూ, భార్య, బావమరి
సాగా సినిమాలూ, ఊళ్ళు తిరుగుతూ,
చేస్తూ హాయిగా కాలం గడిపేవారు
రోజుల్లో ఆలోచనలు ఈనాటి ఆలోచనల్లా
కుంటాయ్ ? అప్పటి ఆలోచనల్లో మ
చావులేదు ముగ్గురు ఆడసంతానం, ఒక మొగ స
లేరు భార్య ఉబ్బసం జబ్బు లేదు తన
బంతోబాటు తనమీదే ఆధారపడే అత్తగారు
మరిదీ లేరు. పదేళ్ల తరువాత పరిస్థితు
ఆయే అవకాశం ఉందని తను అనాడు అ
లేదు మామగారు చెప్పనూ లేదు. పదేళ్ల
ఆరోజుల్లో రామ్మూర్తినాయుడు ఒక చి
రయ్యాడు ఎక్కడో రంగూన్‌లో ఉన్న అ
మేనమామ చచ్చిపోగా బోలెడు ఆస్తి రాము
వచ్చింది సంజీవరావుకి మేనమామలు లేరు
ఇంకా అసిస్టెంటు స్టేషన్‌మాస్టరుగానే
కనీసం పెద్ద స్టేషనైనా ఇంకా దొ
సంజీవరావుకి ఈ రోజుల్లో ఇంటికి
భయం అర్ధరాత్రి దాకా డ్యూటీ చేసి ఇంటి



వై. రఘునాథరావు





దాని
గాళ్ళ.
గ్యారీ
సరుగా
వ్వరు
టలు
అనిపిం
గ్యారీ
న్నారు
మాను
మాను
ంటే,
కులా
ల్నాలు
వరి ఆ
ఎందు
మగారి
ంతానం
కుటుం
, బావ
లిలా
కోసా
తర్వాత
అనేక
ఎక్కి
గ్యారీకి
తను
న్నాడు
లేరు.
ల్లడానికి
తి పోతే

రాత్రళ్లు భార్య దగ్గరగానే ఉంటుంది. నిద్ర పట్ట లేదు. క్రితంరోజు రాత్రి తనతో ఆమె అంది :
"నన్నూ, పిల్లల్ని ఏ మందైనా ఇచ్చి చంపేయండి. మీ కీ బెడ విరగడౌతుంది. నన్ను ఏరి కోరి చేసుకున్నందుకు మిమ్మల్నేం సుఖపెట్టగలిగాను ? నన్ను పెళ్లాడిన దగ్గరనుంచి మీ కెప్పుడూ ఏవో కష్టాలు, ఇబ్బందులూ తప్ప ఒక్కరోజు కూడా మిమ్మల్ని సుఖపెట్టలేకలేకపోయాను" అని ఎందుకో తను ఆ క్షణాన అనుకున్నాడు; ఆమె జీవితాన్నంతటినీ తనకోసం త్యాగం చేస్తున్న ఈ ఇల్లాలిని ఎలాగైనా సుఖపెట్టి ధన్యుణ్నవుదామని. ఆమె ఎప్పుడూ తన ఉబ్బసం రోగానికి తన ఖర్మని నిందించుకుంటుంది కాని, నయం చేయలేని భర్త బీదరికాన్ని నిందించదు ఆ రోజుల్లో ఆమె అంత అందమైన అమ్మాయి ఆ ఊళ్లో లేదనేవారు. అటువంటిది ఆమెను తను చేసుకుంటానంటే వెంటనే ఒప్పుకుంది ఉదార స్వభావానికి తను ఏం ప్రత్యుపకారం చేయగలిగాడు ?

ఆఖరి గూడ్సుబండీ పది నిముషాల క్రితమే వెళ్లిపోయింది మరో గంటదాకా బళ్లు లేవు తర్వాత మెడ్రాసు పోయే మెయిలు వస్తుంది. మెయిలు వెళ్లిన రెండు గంటలకి రెండో చిన్న మాస్టరు దామోదరం డ్యూటీకి వస్తాడు. అతడికి స్టేషన్ ఇనప్పెట్టె తాళంచెవులు ఇచ్చేసి సంజీవరావు ఇంటికి వెళ్లిపోతాడు ఆ ఇనప్పెట్టెలో ఆది చిన్న స్టేషన్ అవడం మూలాన్ని వెయ్యి, రెండువేల కంటే ఎక్కువగా ఎప్పుడూ ఉండదు కాని ఆరోజున పదివేల రూపాయలు జమ అయ్యాయి అందుకే ఈ ఆలోచనలన్నీను సంజీవరావుకి కుర్చీ లోంచి లేచాడు. వణుకుతున్న చేతులతో ఇనప్పెట్టె తెరిచాడు. లోపలున్న నోట్ల కట్టలన్నీ కోటు జేబుల్లోను, పంటు జేబుల్లోనూ కూరాడు.

"బాబయ్యా! కొంచెం స్టేషన్ చూస్తూండు. నేను ఇంటికి వెళ్లి గంటలో వస్తాను" అని చెప్పి బయలుదేరాడు. అతని భార్యా, బావమరిదీ అప్పుడే భోజనాలు చేశారు. ఆమె వంటిల్లు కడుగుతోంది. బావమరిది పీటలూ, చెంబులూ, కంచాలూ సర్దుతున్నాడు అత్తగారూ, పాపలూ ఏనాడో భోజనాలు చేసి నిద్రపోతున్నారు. సాధారణంగా గట్టిగా తట్టే తలుపు టక్కు టకుమని మునివేళ్లతో కొట్టాడు సంజీవరావు. "ఎవరు ?" అంది భార్య. "నేనే తలుపు తియ్యి" అన్నాడు వణుకుతున్న కంఠంతో. సంజీవరావుని చూసి ఇద్దరూ ఆశ్చర్యపోయారు. "అలా దొంగ వెధవని చూసినట్టు చూస్తారేం ? తలుపు గడియ వెయ్యండి వంటింట్లోకి ఇద్దరూ రండి మీతో కొంచెం మాట్లాడాలి" అన్నాడు సంజీవరావు ఇద్దరిముందూ నోట్ల కట్టలు ఉంచాడు


"ఇంత డబ్బు ఎక్కడిది ?" అంది భార్య.


"స్టేషను ఇనప్పెట్టె లోనిది" అన్నాడు

"ఎందుకు తీసుకొచ్చావ్ ?" అన్నాడు బావమరిది.

"మీ కిద్దామని నేను చెప్పేదంతా జాగ్రత్తగా వినండి;

నే నన్ని ఆలోచించుకొనే ఈ పని చేశాను మరో మార్గం నా కేమీ కనుపించలేదు ఈ రాత్రి మెయిలులో నేను మెడ్రాసు పారిపోతాను ఈ డబ్బు వెంటనే దాచేయండి నే నెక్కడికి వెళ్లిందీ బ్రహ్మకైనా చెప్పకండి భగవంతుడు మేలుచేస్తే మళ్లీ ఎప్పుడైనా మిమ్మల్ని కలుస్తాను నన్ను కలియుడానికి మాత్రం ప్రయత్నం చెయ్యకండి ఈ డబ్బుతో ఇకమీదైనా హాయిగా బతకండి వస్తాను"





యుగధర్మం

అని లేచాడు. అతని భార్య ఏడవడం ప్రారంభించింది "ఏడుస్తావెందుకూ?" అన్నాడు సంజీవరావు.

"నాకీ డబ్బూ వద్దు, సుఖమూ వద్దు. మీరే కావాలి. మీరులేని ఈ పాపిష్టి డబ్బు నాకెందుకు? నేనెప్పుడైనా మిమ్మల్ని డబ్బు లేదని వేధించానా? ఒక్కనాడైనా ఈ బీదరికం భరించలేనని మీతో అన్నానా? నాకోసం ఈపని ఎందుకు చేశారు? పోలీసువాళ్ల భయంతో మీరు ఆజన్మాంతం పరారై దొంగచాటుగా బతుకుతూ ఉంటే ఈ డబ్బు నేను అనుభవిస్తూ కాలం గడపనా? వద్దండీ, నా మాట వినండి! ఈ డబ్బు మళ్లీ దాని జాగాలో పెట్టేయండి"

"నేను సాధారణంగా ఒక నిశ్చయానికి రాను. వచ్చేనా, అనుకున్నంతా చేసి తీరుతాను. నీ కిప్పుడీ క్షణంలో అలా అనిపిస్తుంది గాని కొన్ని రోజులు గడిచాక, నేను చేసిన పని నువ్వు తప్పక హర్షిస్తావు. మనిషయి జన్మించాక సుఖంకోసం ప్రాకులాడ్డం వాడి జన్మహక్కు దాన్ని ఎవరూ కాదనలేర్రు. గవర్నమెంటువారు నేను చేసిన పనిని ఆమోదించకపోవచ్చు. కాని నాకు నమ్మకముంది. మనవాళ్ళంతా నేను చేసిన పనిని తప్పక మెచ్చుకుంటారు" బావమరిదివైపు తిరిగాడు:

"నువ్వింతవరకు మా దరిద్రంలో పాలు పంచుకోవడమే తప్ప ఒక్కనాడూ నీ దారి నువ్వు వెదుక్కోవడానికి గాని, మాకేవిధమైన సాయం చెయ్యడానికి కాని ప్రయత్నం చెయ్యలేదు ఈనాడు విధిలేక నా భార్యనీ, బిడ్డల్నీ నీ చేతుల్లో పెడుతున్నా. ఈ ఇంటికి ఇకమీదట మొగదిక్కు నువ్వే నీబాధ్యత ని గుర్తించి ఇకమీదైనా మన కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండు వస్తాను." నిద్రపోతున్న బిడ్డల్నీ అత్తగారినీ ఒక్కసారి చూసేసి విసురుగా బయటికి వెళ్లిపోయాడు సంజీవరావు. అతని భార్య వంటిట్లో సన్నగా ఏడుస్తూనే ఉంది. బావమరది ఏం చెయ్యడానికీ పాలుపోక నిశ్చేష్టుడై వంటింటి తలుపుకి చేరబడి కూర్చుండి పోయాడు

అది చిన్న స్టేషను. మెయిలు ఆగదు మెయిలు పక్కస్టేషను వదిలింది టోకెన్, బెత్తానికి కట్టడానికి పరసయ్యను లేపలేదతను మెయిలు ఔటర్ సిగ్నల్ దగ్గర టోకెన్‌తో ఉన్న పికప్ లేకపోగానే కూతవేసుకుంటూ వేగం తగ్గింది. పరసయ్యని గబగబా లేపాడు సంజీవరావు. "పరసయ్యా! కొంప మునిగింద్రోయ్! నాకు నిద్ర పట్టేసింది. మెయిలుకి టోకెన్ అందలేదు. ఇంద. చప్పున హూప్‌కి కట్టు— ప్లాట్‌ఫారమ్‌మీద అందించేద్దాం." అన్నాడు. మెయిలు ప్లాటుఫారంమీద ఆగిపోయింది. పరసయ్య ఇంజనువైపు పరుగెత్తాడు టోకెన్ బెత్తం డ్రైవరుకి అందివ్వడానికి. చీకటిలో ప్లాటుఫారంమీద సంజీవరావు ఆకుపచ్చరంగు దీపం ఆడించాడు. మెయిలు కూతవేసి మళ్లీ కదిలింది. వేగం హెచ్చుతూంటే ఒక కంపార్టుమెంట్ ఊతగుబ్బం అందుకుని ఎక్కిపోయాడు సంజీవరావు. తిరిగివచ్చిన

శరనయ్యకి సంజీవరావు కనుపించలేదు. డ్యూటీకి తప్పిన దామోదరానికి కనుపించలేదు సంజీవరావు ఇంటికి వెళ్లి కనుక్కుంటే ఇంటికి రాలేదన్నారు. పోలీసు రిపోర్టు ఇచ్చారు ఊరల్లా వెదికారు సంజీవరావు కనుపించలేదు ఇనప్పెట్టె పగ్గాలు మారు తాళంచెవులతో తీస్తే అందులో పదివేలు కనుపించలేదు. సంజీవరావు మరి ఎవ్వరికీ కనుపించలేదు.

మద్రాసునుంచి గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఎక్కి ఢిల్లీ వెళ్లాడు సంజీవరావు! రైలులో ఒక వ్యాపారస్తుడితో పరిచయం అయింది. ఢిల్లీ వెళ్లే సరికి ఇద్దరికీ బాగా పొత్తు కుదిరింది ఆ వ్యాపారస్తుడు తన సంస్థకి మేనేజరుగా చేస్తానన్నాడు సంజీవరావుని మీ పేరేమిటంటే కృష్ణమూర్తి అన్నాడు సంజీవరావు మీ ప్రాంతం వాడివంటే మైసూరు అన్నాడు ఇద్దరూ కలిసి ఒకహోటల్‌లో దిగారు. ఒక గదిలో బసచేశారు. భోజనాలుచేసి పడుకున్నాక సంజీవరావుకి ఒక కలవచ్చింది.

తాను పడుకున్న కిటికీలోంచి పుష్పకవిమానం వచ్చింది. తన స్నేహితుడు పట్టుపంచ, సిల్కులాల్చీ తొడుక్కుని మెడలో పూలదండవేసుకుని పకపక నవ్వుతూ ఆ విమానం ఎక్కాడు తనుమాత్రం మంచంమీదినుంచి కదలకుండా అలా చూస్తున్నాడు ఎవరో తనను గుంజుతున్నారు పక్కకి చూస్తే తన మామగారు

“అదేమిటోయ్! రథం వెళ్లిపోతూంది నువ్వూ ఎక్కు” అంటున్నాడు దగ్గరగా. “ఎలా ఎక్కను? నాకు టిక్కెట్టు లేదే!” అన్నాడు తను స్నేహితుడు పకపకా నవ్వాడు “ఫరవాలేదు రావోయ్ నీటిక్కెట్టు నేను తీస్తానులే” అన్నాడు రథం కిటికీలోంచి వెళ్లిపోతోంది “ఆగు! నేను ఆకుపచ్చ లాంతరు తెస్తాను” అని తాను లోపలికి పరుగెత్తాడు అలా పరుగెత్తుతూనే ఉన్నాడు చుట్టూ చీకటి అలసిపోతున్నాడు, ఏడుస్తున్నాడు “ఎందుకు నాయనా! అలా ఊరికే పరుగెత్తుతున్నావ్?” అన్నాడొక సాధువు ఎదురుపడి “బండి వెళ్లిపోయింది నా ఆకుపచ్చలాంతరు కనుపించడంలేదు” అన్నాడు

“ఇదిగోనండీ! మీ ఆకుపచ్చలాంతరు! మరచెంబులో దాచాను ఇదుగో” అంది తన భార్య అది తన శోభనం—గది, గదినిండా అనేక తినుబండారాలున్నాయి తాను పూలరంగడిలా అలంకరించుకొని మంచం మీద పడుకున్నాడు తన భార్య మంచంమీద కూర్చొని మరచెంబు మూతవిప్పుతోంది ఎప్పటికీ ఆ మూత విడదూ! “చప్పున విప్పూ! నాకు దాహం వేస్తోంది” అన్నాడు ఆమె నవ్వుతోంది కాని మూత మాత్రం అలా తిరుగుతూనే ఉంది తనకి కోపంవచ్చి ఆమె దగ్గరనుంచి మరచెంబు లాక్కున్నాడు మూత విప్పాడు. మరచెంబు మీదికి ఎత్తాడు అందులోంచి గలగలమని రూపాయలూ, నోట్లూ పడుతున్నాయి. ఆ నోట్లన్నీ ఆకుపచ్చనోట్లే

“అమ్మో! ఎంతడబ్బో! ఎక్కడివండీ ఈ మారు రూపాయల నోట్లన్నీ?” అంది తన భార్య “నీకోసం, మనకోసం తెచ్చాను. ఇంద జాగ్రత్తగా దాచు” అన్నాడు. ఆమె చెయ్యిచాపి ఆ నోట్లు ముట్టుకుంది. చెంబులోంచి ఒక నాగుపాము సర్రున వచ్చి ఆమెను కాటేసింది. ఆమె కెవ్వున కేకవేసి పడిపోయింది. “అయ్యయ్యో! ఎవరో ఆడమనిషి పడిపోయింది నీళ్లు జల్లండ్రా” అంటూ రెవరో ఒక పెద్దగుంపు పోగయింది ఆమె చుట్టూ అంతా సిల్కుచీరలు కట్టుకున్నవారు, సూట్లు తొడుక్కున్నవారూ

“ఆమె నా పెళ్లాం. నన్ను చూడనియ్యండి” అన్నాడు తను ఎవరో టిక్కెట్టు కలెక్టరువేషంలో ఉన్నవాడు తనని ఆపాడు — వరదయ్య! “నీ టిక్కెట్టు ఏదయ్యా! నువ్వు బండి ఎక్కడానికి వీల్లేదు” అంటున్నాడు. అంతా కలిసి తన భార్యని ఒక ఫస్టుక్లాసులో ఎక్కించారు. ఆమె వళ్లంతా పసుపుపచ్చగా ఉంది ఆమె వాళ్లందరితో పకపక నవ్వుతూ తనవైపు తిరిగి చేతి రుమాలు ఊపింది “నేనూ నీతో వస్తాను” అన్నాడు “రండి” అంది ఆకుపచ్చ లాంతరు ఊపాడు బండి ప్లాటుఫారం వదిలింది. “చట్టున ఎక్కండి” అందామె పరుగెత్తి, పరుగెత్తి ఒక కంపార్టుమెంటు ఊతగజం అందుకున్నాడు. చెయ్యి జారింది. కిందపడిపోయాడు. రైలు పట్టాలమీద బుర్ర పడిపోయింది. బుర్ర మీదనుంచి రైలు చక్రాలు ధనధన శబ్దం చేసుకొంటూ వెళ్లిపోతున్నాయి. కెవ్వున కేకవేశాడు.

సంజీవరావుకి తెలివొచ్చింది పక్కనే మంచం మీదఉన్న వ్యాపారస్తుడి గుండెలో బాకొకటి గుచ్చిఉంది అతని తెల్లచొక్కాలోంచి బాకు తీసి పిచ్చివాడిలా చూడడం మొదలుపెట్టాడు గది తలుపులు ఎవరో గుద్దుతున్నారు తను మళ్లీ ఈ లోకంలోకి వచ్చేలోగా తలుపుని ఎవరో బలంగా తన్నారు. అది ఊడిపడింది ఓ పదిమంది మనుష్యులు గదిలోకి జొరబడి లైటువేశారు సంజీవరావు ఇంకా బాకుని అలానే పట్టుకుని మంచంమీది శవం వైపూ, వచ్చినవాళ్లవైపూ వింతగా చూస్తూనే ఉన్నాడు


కోర్టులో నీపేరేమిటంటే కృష్ణమూర్తి అన్నాడు మీ బంధువులెవరు? అంటే నా కెవరూ లేరు; నేను ఏకాకిని అన్నాడు. కోర్టువారు ఇతణ్ణే నమ్మలేదు. యావజ్జీవ కారాగార శిక్ష వేశారు. సంజీవరావు మరి పదిహేను సంవత్సరాలదాకా ఎవ్వరికీ కనుపించలేదు.


పదిహేను సంవత్సరాలలో సంజీవరావులో చాలా మార్పులు వచ్చాయి అతని జుత్తు బాగా నెరసింది గడ్డం పెంచాడు ఇన్ని దీర్ఘ హేమంతాలూ అతను ఎవ్వరితోనూ మాట్లాడలేదు ఎవ్వరికీ ఉత్తరాలు రాయలేదు ఈ పదిహేను సంవత్సరాలలోనూ అతనిలో ఒకే ఒక ఆలోచన తన భార్య, బిడ్డలు ఏమయ్యారు? జైలునుంచి బయటికి రాగానే తన ఊరు బయలుదేరాడు

ఊళ్లో చీకటిపడేదాకా ఎవరికీ కనుపించలేదు చీకటిపడ్డతర్వాత రామ్మూర్తినాయుడు ఇంటికి వెళ్లాడు గేటుదగ్గర అటూ ఇటూ తిరుగుతూంటే, ఓ పదహారు — పదిహేడేళ్ల అబ్బాయి ఇంట్లోంచి బయటికి వచ్చాడు.

“అబ్బాయ్! మాట” అన్నాడు సంజీవరావు అతని పాతబట్టలూ, మాసిన తల, గడ్డం చూసి కాస్త జంకాడు ఆ అబ్బాయి

“ఏం? ఏం కావాలి?” అన్నాడు.





యుగధర్మం

"రామ్మూర్తి నాయుడుగారు ఇంట్లో ఉన్నారా?"

"మా తాతకి ఒంట్లో బాగులేదు లోపల పడు కున్నాడు" అన్నాడు కుర్రాడు

"అయితే నువ్వు వెళ్లి నీ పాత స్నేహితు డొకాయన నిన్ను చూడ్డానికి వచ్చాడని మీ తాతగారితో చెప్పు" అన్నాడు సంజీవరావు.

అబ్బాయి మళ్లీ అనుమానంగా ఇతడివైపు చూసి చివరికి లోపలి కెళ్లాడు కాస్సేపటిలో బయటికి వచ్చి "రమ్మంటున్నారు" అన్నాడు సంజీవరావుని వాళ్ల తాతయ్య గదిలోకి తీసుకువెళ్లాడు నాయుడు సంజీవరావుని గుర్తుపట్టలేదు సంజీవ రావు అతని మంచందగ్గర వేసిన కుర్చీలో కూర్చుంటూ "మీతో ఏకాంతంగా మాట్లాడాలి" అన్నాడు.

ముసలాయన అబ్బాయివైపుచూసి "ఆ తలుపు ఓరగా వేసి పో" అన్నాడు.

కుర్రవాడు మళ్లీ అనుమానంగా చూశాడు

"ఫరవాలేదురా నువ్వెళ్ళు" అన్నాడు నాయుడు.

అబ్బాయి వెళ్లిపోయాడు గదిలో ఇద్దరే మిగి లారు. ఆ గది చాలా పరిచితమైన గది సంజీవరావు చాలాసార్లు ఈ గదిలో రామ్మూర్తితో చదరంగం ఆడేవాడు ఆ గదిని చూడగానే సంజీవరావు కళ్ల వెంట నీళ్లు తిరిగాయి ముసలాయన నీరసమైన గొంతుకతో "ఎందు కేడుస్తారు ?" అన్నాడు

"ఈ గదిని చూస్తుంటే పాత విషయాలు ఏవేవో జ్ఞాపకం వస్తున్నాయండి" అన్నాడు రావు.

"క్షమించాలి నేను మిమ్మల్నింకా పోల్చుకో లేదు" అన్నాడు ముసలాయన

ముసలాయనమీదికి బాగా వంగి "నేను సంజీవ రావుని" అన్నాడు చాలా మెల్లిగా ముసలాయన గతుక్కుమన్నాడు. ఆయనికికూడా దుఃఖం వచ్చింది

"మళ్లీ ఎన్నాళ్లకి చూశాను నాయనా నిన్ను! కాలం ఎంత పాపిష్టిది నిన్నే పోల్చుకోనివ్వకుండా చేసింది నన్ను ఇన్నాళ్ళూ ఎక్కడున్నావ్ ? ఏం చేస్తున్నావ్ ?"

సంజీవరావు నిట్టూర్చాడు "అదంతా ఓ పెద్ద కథ. అదలా ఉంచండి. "నా భార్యాబిడ్డలు ఇప్పుడెక్క డున్నారో మీకు తెలుసా ?" అన్నాడు. ముసలాయన మళ్లీ ఆశ్చర్యపోయాడు

"ఏమిటీ ? ఇన్ని సంవత్సరాలూ వాళ్ల సంగతే నువ్వు కనుక్కోలేదా ? భలేవాడివోయ్ ! నాకు మాత్రం ఎలా తెలుస్తుంది ? నువ్వు పారిపోయిన నెల్లాళ్ళలోనే ఈ ఊరొదిలి వెళ్లిపోయారు ప్రస్తుతం విశాఖపట్నంలో ఉంటున్నారని ఆమధ్య ఎవరో అన్నారు అంతకు మించి నాకు మరేమీ తెలియదు"

సంజీవరావు లేచాడు

"అదేమిటోయ్ అప్పుడే లేచావ్ ? కూర్చో కూర్చో ఇప్పుడు నువ్వు వెళ్లాలన్నా బళ్లు లేవు. ఈ రాత్రికి ఇక్కడ భోజనం చేసి విశ్రాంతి తీసు కొని, తెల్లవారు జామున బండికి వెళుదువుగానిలే" కాసేపాగి మెల్లగా అన్నాడు "నిన్ని ఇంట్లో ఇప్పుడు పోల్చేవా రెవ్వరూ లేరు, నేను తప్ప. అంచేత భయంలేదు"

భోజనం చేసి రాత్రంతా చదరంగం ఆడారు ఇద్దరూ అన్ని ఆటలూ సంజీవరావు ఓడాడు. "ఏ మనస్సు ఆటమీద లేదోయ్" అన్నాడు ముస

లాయిక నిరుత్సాహంగా.

తెల్లవారు జామున బండిలో బయలుదేరి విశాఖపట్నం చేరుకున్నాడు విశాఖపట్నం వీధులు మూడు రోజులు తిరగ్గా తిరగ్గా, మూడో రోజున స్నేహితుడొకడు బీచిలో కనుపించాడు. అతడి దగ్గర చేరి మెల్లిగా తనెవరో చెప్పాడు.

స్నేహితుడికి జాలి, విచారం వేశాయి. "ఎంతగా మారిపోయావురా ! మా ఇంటికి పద. వాళ్ళ గురించి వాకబుచేసి నీకు చెప్తాను" అన్నాడు.

మర్నాడు చీకటి పడుతూంటే స్నేహితుడు ఇంటికి వచ్చాడు ఒక రిక్షా మాట్లాడాడు రిక్షాలో సంజీవరావుని కూడా కూర్చోపెట్టుకుని బయలుదేరాడు డాబా—గార్డెన్స్‌లో ఒక భవనం ముందు ఆగింది రిక్షా రిక్షావాడికి డబ్బులిచ్చి దిగాడు సంజీవరావూ దిగాడు.

"అదే నీ ఇల్లు" అన్నాడు స్నేహితుడు భవనాన్ని చూపిస్తూ.

భవనాన్ని నిండుగా విద్యుద్దీపాలతో అలంకరించారు. ఇంటిముందున్న తోటలోని లౌడ్‌స్పీకర్ లోంచి సినిమా పాటలు వినిపిస్తున్నాయి ఇల్లంతా వచ్చే జనం, పోయే జనంతో కళకళలాడుతోంది ఇంటిముందు కొన్ని కార్లు ఆగిఉన్నాయి.

సంజీవరావు తల తిరగడం ప్రారంభించింది. అతని నోటంట మాట రావడంలేదు. కళ్ళవెంట ఆనందాశ్రువులు రాలుతున్నాయి స్నేహితుడి వైపు ప్రశ్నార్థకంగా చూశాడు

"ఈ రాత్రి పన్నెండు గంటలకి నీ పెద్ద కూతురు పెళ్ళి ఇదుగో శుభలేఖ" అన్నాడు స్నేహితుడు జేబులోంచి ఓ కాగితాన్ని తీస్తూ అది తన బావమరది పంపించినది

" . . . నా మేనకోడలు, కీ.శే. శ్రీ అధికార్ల నారాయణమూర్తిగారి జ్యేష్ఠ మనుమరాలు అయిన చి ల సౌ సుశీలను మహారాజశ్రీ మల్లాది అచ్యుత రామయ్యగారి (రిటైర్డు పోలీసు సూపరింటెండెంటు) కనిష్ఠ పుత్రుడు చి. బాల్‌చందర్ (అసిస్టెంట్ ఇంజనీర్, రూర్‌కేలా) కు ఇచ్చి వివాహము చేయ పెద్దలు నిశ్చయించినారు గాన నీ తత్శుభముహూర్తమునకు "

శుభలేఖ చాలాసార్లు చదువుకున్నాడు పక్కన చూస్తే స్నేహితుడు లేడు కాసేపు అలానే నిల్చుండి తాపీగా భవనంలోకి అడుగుపెట్టాడు.

తన నెవరూ గమనించలేదు ఇంటిచుట్టూ తిరిగి, పెరటివైపు వెళ్ళాడు పెరట్లో ఒక నౌకరు ఇతడివైపు అనుమానంగా చూశాడు "లబ్బీ! మాట మీ జనార్దనం బాబుగారితో అర్జంటుగా మాట్లాడాలి పిల్చుకొస్తావ్ ?" అని వాడి చేతులో ఒక పావలా పెట్టేడు

మరో పది నిముషాలకి తన బావమరిది వచ్చాడు సంజీవరావుని చూచాక గుర్తుపట్టడానికి ఒక నిముషం తీసుకున్నాడు

"నేనూ, జనార్దనం!" అన్నాడు సంజీవరావు

జనార్దనం అటూ ఇటూ చూశాడు అప్పుడే నౌకర్లంతా వింతగా చూస్తున్నారిద్దర్నీ

"లోపలికి రా" అని దారితీశాడు బావమరిది

ఇద్దరూ మేడమీదికి వెళ్ళారు మేడమీద ఒక గదిలోకి తీసుకవెళ్ళి, తలుపులు గడియవేసి 'బావా!' అని కౌగిలించుకుని ఏడ్చాడు జనార్దనం.

"ఇన్ని సంవత్సరాలూ ఎక్కడున్నావ్ ? ఏమయ్యావు ? . "

ఒక వంద ప్రశ్నలడిగాడు సంజీవరావు చెప్పినదంతా విన్నాడు

"లక్ష్మి ఏదీ ?" అన్నాడు రావు

"లోపలుంది. నువ్విక్కడే ఉండు అక్కని తీసుకొస్తాను" అని వెళ్ళిపోయాడు.

ఒక గంట గడిచింది. తలుపెవరో తట్టారు. ఆత్రుతతో తలుపు తీశాడు. ఒక నౌకరు భోజనంతో నిల్చుని ఉన్నాడు

భోజనం చేశాడు మరో గంట గడిచింది ఈమారు జనార్దనం తలుపు తట్టాడు తలుపు తీశాడు ఒక్క జనార్దనమే బయట నిల్చుని ఉన్నాడు లోపలికొచ్చి తలుపు మళ్ళీ గడియ వేశాడు

"లక్ష్మి ఏదీ ?" అన్నాడు సంజీవరావు ఆశ్చర్యంగా

జనార్దనం వెంటనే జవాబు చెప్పలేదు

"అలా మంచంమీద కూర్చో ఇవాళ నీ పెద్ద కూతురు పెళ్ళని ఎవరైనా నీ కీపాటికి చెప్పే ఉంటారు" అన్నాడు

ఉపాధ్యాయుడు : మీ వయస్సులో జార్జి వాషింగ్‌టన్ ఇంతకన్న పెద్ద లెక్కలు చేసేవాడు

ఒక విద్యార్థి : మీ వయస్సులో ఆయన అమెరికా ప్రెసిడెంటు అయ్యాడు సార్!

ఎం. టి రాజు

"చెప్పడమే కాదు శుభలేఖ కూడా నా జేబులో ఉంది"

"మరింకేం ? చూడు బావా! గత పదిహేను సంవత్సరాలలోనూ ఈ ఊళ్లో ఊరూ పేరూ లేకుండా వచ్చి, నేటికి ఇంత హోదా, గౌరవం సంపాదించుకున్నాం"

"నే నిచ్చిన డబ్బుతో" అన్నాడు రావు కసిగా

"కాదనగలవా ? ఇదంతా నీ చలవే! కాని ఒక్క సంగతి నువ్వాలోచించాలి మన సంఘానికో దుర్బుద్ధి ఉంది ఒకసారి దాని నియమాలలోంచి కట్టుతప్పి అధోగతిపాలైనవాళ్లని అది మరి క్షమించదు వారికి దానిలో మరి స్థానంలేదు నువ్విప్పుడేమని మళ్ళీ అందరిలో కలియగలవ్ ? ఇప్పుడీ క్షణంలో నిన్ను నేను ఈ పెళ్ళి పందిరిలోకి తీసుకువెళ్ళి "ఇదుగో! ఈయన నా బావగారు పెళ్ళికూతురు తండ్రిగారు" అన్నాననుకో వచ్చినవారిలో ఎవరైనా నిన్ను గుర్తుపట్టి "అవును ఇతనే పదిహేను సంవత్సరాల క్రితం పదివేల రూపాయలు రైల్వేవారి దగ్గర దొంగలాడి పరారైన మనిషి" అని అన్నారనుకో అప్పుడు నీ కూతురు పెళ్ళి అవుతుందంటావా ? బాగా ఆలోచించుకో నీ బిడ్డలు వృద్ధిలోకి రావాలంటే, నీ ఆశయాలు నెరవేరాలంటే నువ్వు గత పదిహేను సంవత్సరాలు నడిపినట్టే ఇకమీదట కూడా అజ్ఞాతంలోనే గడపడం అన్నివిధాలా మంచిదని అక్క చెప్పమంది. నువ్వు భార్యా బిడ్డల్ని దిక్కుమాలినవాళ్ళగా చేసి ఆ డబ్బుతో రంగూను పారిపోయావని పుకార్లు పుట్టించాం నువ్వు రంగూను నుంచి రాసినట్టు ఒక దొంగ ఉత్తరం కూడా సృష్టించేసి ఆ ఉత్తరం నలుగురి చేతుల్లోనూ పడ్డట్టు చేశాం."

"అయితే ఇప్పుడు నన్ను రంగూను పొమ్మంటుందా ?"

"ఎంత మాట ! ఎంత మాట ! అలా ఎందుకంటుంది ? ఏదైనా దూరదేశానికి వెళ్ళి మారు పేరుతో మాకు ఉత్తరాలు రాయమంటుంది నీకే లోపమూ రాకుండా అక్కడ నీకు సరిపోయినంత డబ్బు మేము పంపిస్తూ ఉంటాం"

"నువ్వు ఈ సంప్రతింపులు చెయ్యడానికి పూర్తిగా రెండు గంటలు తీసుకున్నావు అంచేత బహుశః ఈ విషయం కూడా మీరు ఆలోచించి ఉంటారు. ఒకవేళ నేను ఆమె చెప్పినట్టు చెయ్యడానికి నిరాకరిస్తే ?"

జనార్దనం చిన్న నవ్వు నవ్వాడు

"సరిగ్గానే ఊహించావు బావా! మే మది కూడా ఆలోచించాం. కింద ఇద్దరు పహిల్వాన్లని తయారుగా ఉంచాను నీ నిర్ణయం ఏమిటో నువ్వు చెప్పగానే నిన్ను వాళ్ళిద్దరూ గప్‌చిప్‌గా ఈ ఊరవతలకి తీసుకొని పోతారు ఒక వారం రోజులదాకా మరి నువ్వెవరికీ కనపడవు ఈలోపున పెళ్ళిసందడి పూర్తిగా తగ్గిపోతుంది తర్వాత నీ ఆచూకీ పోలీసులకి చెప్పి ఆ దొంగతనం నేరానికి నిన్ను మళ్ళీ జైలుకి పంపిస్తాం"

చాలాసేపు ఇద్దరూ ఒకరి ముఖా లొకరు చూస్తూ నిశ్శబ్దంగా ఉండిపోయారు.

"ఏమంటావ్ ?" అన్నాడు జనార్దనం ఆఖరికి.

ఒక వేడి నిట్టూర్పు విడిచాడు సంజీవరావు.

"జనార్దనం! నువ్వు చెప్పినట్టే కానియ్. కాని వెళ్ళేముందు నాదో ఆఖరి కోరిక లక్ష్మిని ఒకసారి చూసిపోతాను" అన్నాడు

జనార్దనానికి జాలి వేసింది "సరే ఉండు" అని కిందికి వెళ్ళాడు మరో పది నిముషాలకి గది గుమ్మం దగ్గర గలగలమని శబ్దం వినిపించి మంచం మీద కూర్చున్న సంజీవరావు వంచిన ముఖం ఎత్తాడు

గుమ్మం దగ్గర తన భార్య నిల్చుని ఉంది. ఆమె ముఖంలో ఎటువంటి భావనా లేదు చేతుల నిండా బంగారు గాజులు, చెవులకు, ముక్కుకు, మెడలో బంగారు నగలు ఆ దీపంకాంతిలో తళతళ మెరుస్తున్నాయి

ఫక్కున నవ్వాడు సంజీవరావు

"లక్ష్మి! నిన్ను పదివేల రూపాయల నాగుపాము కరచింది నీ వొళ్ళు ఎంత పచ్చగా ఉందో! సాధువు ఏమన్నాడో తెలుసా ? 'ఎందుకు నాయనా! అలా ఊరికే పరుగెత్తుతున్నావ్ ?' అన్నాడు పిచ్చి నాయన! వాడి కేం తెలుసూ నువ్వు ఫస్టు క్లాసులో పారిపోతున్నానని! మరి నేనో ? నా పచ్చ లాంతరు ఏదీ ? ఏదీ నా ఆకుపచ్చ లాంతరూ ? మరచెంబులో దాచేశావా ? మూత తియ్యకూ! అందులో నాగుపాముంది నాగుపామూ! పదివేల రూపాయల నాగసర్పం! . . ." అలా నవ్వుతూనే ఉన్నాడు సంజీవరావు. ★

ఆనందరావు

21 వ పేజీ తరువాయి

వంగా అడిగినట్లు అయ్యరు తన గారపళ్ళు బయట పెట్టి "నేనుదా ఆ కాకరకాయలు కూరచేయడం మొదలుపెట్టిన మీరుదా 'వాలనుండి' ఇంటితో వండుకుని తివాలి" అన్నాడు నవ్వుతూ. ఆనందం ఆశ్చర్యంగా "ఏం" అన్నాడు. అయ్యరు ఆ కూర చేయిస్తే తనెందుకు ఇంటితో వండుకోవాలో బోధపడక "నేను శేరు రూపాయున్నర, రెండు రూపాయలు పెట్టిదా కూర చేయిస్తే హోటలు రేపే దివాలాతీస్తుంది" అన్నాడు తన విట్కుకి తనే మురిసి పోతూ అప్పుడు "మరి ఎందుకు దివాలా తీయను! నానా చెత్త కలిపి మా మొహాన్న కొట్టి లాభాలు తీస్తున్నావు" అని అనుకొన్నాడు మనస్సులో, పైకి అనే ధైర్యంలేక మళ్ళీ ఈ హోటలే గదా గతి! ఈ అయ్యరు కలగాపులగం చేయించని కూర అంటూ ఉందా అని ఆశ్చర్యపోతాడు ఆనందం. వంకాయలో బెండకాయ, బీరకాయలో చిక్కుడుకాయ, గుమ్మడికాయలో పొట్లకాయ ఇలా రకరకాలు కలిపి క్రొత్తరకం సృష్టిస్తూ ఉంటాడు ఈ కూరలు కలపడం అంటే ఒక సంగతి జ్ఞాపకం వస్తుంది అది ఇక్కడ చెప్పడం అనవసరం అయినా అప్రస్తుతం కాదనుకుంటా.

ఒకసారి అయ్యరు చామదుంపలు, బెండకాయ బచ్చలికూర కలిపి కూటు చేయించాడు దాన్లో ముక్కలు అన్నీ బాగా ఉడికి అదేమిటో ఆనవాలు తెలియకుండా ఉంది మామూలుగా ఆనందం భోజనంముందు కూర్చుని ఇవాళ ఈ క్రొత్త సృష్టి ఏమిటో అనుకుంటూ కొంచెం 'కూటు' తీసి నోట్లో పెట్టుకోబోయేడు అంతే! ఆకునించి నోటిదాక ఒకటే 'తీగలా' దట్టంగా సాగివుండి పోయింది అప్పుడు చూడాలి ఆనందం మొహం. అప్పుడే గనక ఎవరైన ఫొటో తీసి ఏదైన 'కాంపిటీషన్‌కి' "ఆశ్చర్యాంబుధిలో" అని కొటేషన్సులో పెట్టి పంపుతే మొదటి బహుమతి కొట్టేసి ఉండేవారని ఘంటాపథంగా చెప్పగలను ఆ చేయి వదుల్చుకోడానికి బాల్చీడు నీళ్ళ, ఒక పర్వరు సహాయం కావల్సివచ్చాయని నేనంటే నమ్మరేమో ఆనందం చేయి గబగబా కడిగేసుకుని అయ్యరు దగ్గరికి వెళ్ళి, "అయ్యరూ! కంగ్రాచ్యులేషన్స్! నీ ఊహ అమోఘం, నీవింకా ఈ హోటలు పట్టుకుని ఎందుకు వేళ్ళాడుతున్నావో నాకు బోధపడడంలేదు వెంటనే ఆ 'జిగురు' (బంక) సీసాలలో పెట్టి మార్కెట్టులో పెట్టించు మన గవర్నమెంటు స్టాకు అంతా ఒకసారే కొనేసి విదేశాలకు కూడా ఎగుమతి చేస్తారు ఇంక చూడు నీ జిగురు బుడ్లకి వచ్చినంత విదేశీ మారకద్రవ్యం దేనికి రాదు, లక్షాధికారివి అయిపోతావు అంటే నమ్ము" అన్నాడు గడగడా అయ్యరూ, చుట్టూ ఉన్నవాళ్ళు ఆనందం అంటున్నది ఏమిటో బోధపడక వెల్లమొహాలు వేశారు "ఏమిటె సార్! మీరంటున్నది ?" అన్నాడు అయ్యరు. "అదేనోయ్! నీ ఇవాళ

వేయించిన 'కూటు' ఉంది చూశావు. అదంతా వదబోస్తే దాని 'సారం' బ్రహ్మాండమైన జిగురుగా పనికొస్తుంది. ఈ హోటలు వ్యాపారం ఎత్తేసి ఆ వ్యాపారం పెట్టావంటే లక్షలు ఆర్జిస్తావు" అన్నాడు ఆనందం నవ్వుతూ. చుట్టూ ఉన్నవాళ్ళు గొల్లున నవ్వారు. అయ్యరు దిమ్మడి అంత మొహం చేసుకొని "అదేమిటి సార్! అట్లంటారు. చాల బాగుందని అందరు మరి మరి అడిగి వేయించుకున్నారు" అన్నాడు. అవును తినక ఏం చేస్తారు? అంతకంటే ఏం లేనప్పుడు అని అనుకున్నాడు. సరే ఇంతకీ చెప్పేదేమిటంటే అయ్యరు హోటలులో ఆ కాకరకాయలు వండించడని తేలిపోయింది రెండు రోజులు పోయాక ఆనందానికి ఒక ఆలోచన వచ్చింది అయ్యరు కొని, చేయడు కాని, తను కొని పట్టుకు వెడితే చేస్తాడేమో అని అడుగుదా మనుకున్నాడు ఆరోజు అయ్యరు దగ్గర కూర్చుని నెమ్మదిగ "చూడు అయ్యరూ! నాకు ఆ కాకరకాయ కూర అంటే పెద్ద ఇష్టంగాని, ఒక పావుశేరు తెస్తాను, మీ హోటలులో వేయించి పెడుదూ" అన్నాడు. అయ్యరు నిర్మొహమాటంగా, రెండేళ్ళనించి ఉన్న 'ఖాతాదారు' అని అయినా ఆలోచించకుండా 'అదెట్లా స్వామి! ఇవాళ మీరు ఆ కాకరకాయంటారు రేపు ఇంకోరు ఇంకోటి వేయించమంటారు. ఇవన్నీ చేస్తూ కూచోడానికి మాకుదా తీరుబాటు ఎక్కడ? మా పనితోనే మాకు తీరదు. అయినా మా పెద్ద తప్పేలాలో మీ పావుశేరు కూర ఎట్లా వండమంటారు సార్?" అన్నాడు పాపం ఆ ఆశ కూడ పోయింది ఆనందానికి ఎంత నిగ్రహించుకుందామన్నా అవి చూసేసరికి ఆ నిగ్రహం సడలిపోయేది పోనీ తనే తన గది ఆ కాకరకాయలు తెచ్చుకుని వండుకుందాం అనుకున్నాడు కాని దానికి కావలసిన జాబితా (ఒక స్టౌ, చచ్చు స్టౌ అయినా తొమ్మిది రూపాయలు! కిరసనాయిలు, గిన్నె, గరిట, ఉప్పు, కారం, చాకు, పోపుసామాను, మూత) చూసేసరికి ఆనందం గుండె గుభేలుమంది ఒక్క కూర కోసం 20, 25 రూ ఖర్చు పెట్టడమా? పోనీ డబ్బుకి చూసుకోకపోయినా, ఇంతా చేస్తే అది సరిగా వచ్చి ఏడుస్తుందని ఏముంది? పాపం! తినడం అంటే తెలుసు కానీ, ఎప్పుడైనా వండేడా! వండుతూంటే చూశాడు గనుకనా! ఇంక తన యోగంలో ఆ కాకరకాయ కూర తినడం లేదేమో అని నిరాశ చేసుకున్నాడు ఆనందం. కాని భగవంతుడు అంత నిర్దయుడు కాడు. ఆనందం మొర ఆలకించాడు ఆనందం తండ్రికి పెండ్లి చేయాలని బుద్ధిపుట్టి, రెండు మూడు సంబంధాలు ఉన్నాయి; చూసుకోడానికి రమ్మని రాశారు ఆరోజు 'ఆనందం' ఇంతా అంతా కాదు. ఇంక ఆ హోటలు భోజనానికి స్వస్తి చెప్పొచ్చు; కావలసినప్పుడల్లా ఆ కాకరకాయలు వండించుకుని తినవచ్చు అనుకున్నాడు పిల్లని చూసి ఒప్పుకున్నాడు. పెద్ద అందగత్తె కాకపోయినా సంసారపక్షంగా ఉంది. అయినా ఇంతటి బి. య్యేకి, తన బోటి య్యు డి గుమాస్తా ఉద్యోగానికి ఇంతకంటె మంచిది ఎక్కడ వస్తుందిలే అని సరిపెట్టుకున్నాడు ఒక శుభ ముహూర్తంలో ఆనందం ఒక ఇంటివా డయ్యాడు ఇంక ఆ కాకరకాయ కూర తినడానికి ఏ అడ్డు లేదని అనుకున్న ఆనందానికి 'మూఢ మాసం' వెడితే గాని పిల్లని పంపనన్న మామగారి మాటలు అఘాతంలా తగిలాయి. చేసేదిలేక ఒంటరిగా వెళ్లాడు మూఢాన్ని తిట్టుకుంటూ. అంటే ఇంకో నెలాయిదా పడిందన్నమాట ఆ కాకరకాయ కూర తినడం. క్రమంగా ఆ నెల గడిచి ఒక మంచి రోజున జానకి, ఆనందం—గృహం పావనం చేసింది ఒక పది, పదిహేను రోజులపాటు ఆ కాకరకాయ కూర సంగతి కూడ మరిచిపోయి ఆనందం, జానకి

ఇనస్పెక్టరు: నిన్ను విడుదల చేస్తున్నా! తిన్నగా ఇంటికి వెళ్ళు. భార్య, తల్లి ఎదురు చూస్తూంటారు.

దొంగ: అయ్యబాబు! ఇంకా ఏం తప్పు చేశాననీ, నాకీ శిక్ష విధించారు. ఇప్పుడైనా నన్ను స్వేచ్ఛగా బతకనియ్యరా?

కె. రంగారావు

సాంగత్యంలో వోలలాడాడు ఒకరోజు ఆఫీసునుంచి వస్తూంటే ఆ కాకరకాయలు చూసేసరికి జ్ఞాపకం వచ్చి, ఇంటికి రాగానే జానకితో "చూడు 'జానీ' నాకు ఆ కాకరకాయ కూర అంటే బలే ఇష్టం, ఇవాళ తెస్తా గాని వండుదూ" అన్నాడు అనునయంగా. "ఏమిటి? ఆ కా—క—ర—కాయలా? తె—స్తా—రా? వం—డ—మ—న్నారా? అది ఒక కూరేనా, మనుషులు తినేదానా" అన్నట్లు ఆశ్చర్యపోతూ ప్రతిమాట నొక్కి పలికింది జానకి. ఆనందం అంతకంటె ఎక్కువ ఆశ్చర్యపోతూ "అదేమిటి అలా అంటున్నావు; నీ వెప్పుడు ఆ కాకరకాయ కూర తినలేదా?" "ఏమో సుమండీ! నే నెప్పుడు చూడలేదు, తినలేదు, అసలు మాఇంట్లో అలాంటి చెత్తకూరలు వండుకోము" అంది

"హతోస్మి! శేరు రూపాయున్నర పెట్టి కొనుక్కునే కూర చెత్తకూరా! కూర లన్నింటి ధర మించి, అపురూపంగా దొరికే కూర చెత్తకూరా!" అని అనుకుని ఈ విషయం గురించి వాదనలోకి దిగితే, అసలుకే మోసం వస్తుందని "పోనీలే నీ కిష్టం లేకపోతే నీవు తినద్దు, నాకోసం వండుదూ" అన్నాడు బతిమిలాడుతున్నట్లు జానకి ఇబ్బందిగా మొహం పెట్టి "అది ఏ వండాలో నాకు తెలియదే" అంది అబ్బబ్బ ఈ కూర కాదు కాని, అన్నీ సమస్యలే రెండు నిమిషాలు, ఆలోచించి "దానికేముంది! ఎదురింటి పిన్నిగార్నో పక్కింటి బామ్మగార్నో కనుక్కుని చేయి" అన్నాడు ఆనందం. ఇంక ఎలాగో తప్పేటట్టు లేదని "సరే లెండి! కనుక్కుంటాను. మీరు కూర పట్టుకు రండి" అంది జానకి. అసలు పాపం జానకికి పెండ్లయి, భర్త—ఇంటికి వచ్చేవరకు ఒక్క పూట కూడ వంట చేసిన పాపాన పోలేదు ఇంటిదగ్గర తల్లికి తోడుగా తలచెడిన మేనత్త ఉండడం చేత, మడి పనులు మేనత్త చేస్తే, మైల పనులు తల్లి చేసుకునేది జానకి వంతల్లా కంచంలో వేసిన పదార్థాలకు వంకలు పెడుతూ తినడమే. జానకి ఇంక రెండు రోజులకు వస్తుందనగానే ఆనందం ఇంట్లోకి కావలసిన బియ్యం, పప్పులు, గిన్నెలు,వంటకి కావలసినవిఅన్నీతయారుచేసి ఉంచాడు. వచ్చిన రోజున ఎన్నిగంటలయినా జానకి వంట ప్రయత్నం మొదలుపెట్టకపోవడం చూసి 'జానకీ! త్వరగా వంట కానీ ఆఫీసుకు టైము అయిపోతూంది" అన్నాడు ఆనందం జానకి తెల్లమొహం వేసి "ఎలాగండీ! నాకు వంట రాదే" అంది నెమ్మదిగా "చంపేశావు, మరెలాగా?". "నేను నెమ్మదిగా నేర్చుకునేవరకు హోటలునించి తెప్పించుకుందాం" అంది జానకి "హోటలా! చస్తే నేను ఇంకా హోటలు—భోజనం చేయనని ఒట్టు పెట్టుకున్నాను ఎలాగో అలాగా నీకు వచ్చినట్లే వండు అదే తింటాను" అన్నాడు ఆనందం నెమ్మదిగా ఆ పూటకి గిన్నెలతోటి, కుంపటితోటీ కుస్తీ పట్టి, ఇంత ముద్దన్నం, మాడిన అరటికాయ వేపుడు తయారుచేశారు భార్యాభర్తలు ఇద్దరూ కలిసి జానకి ఇంటినుంచి తెచ్చిన కందిపొడి, ఆవకాయలతోటి ఆ పూటకి భోజనం కానిచ్చారు. "ఆ హోటలు—భోజనం కంటే ఇదే బావుంది" అన్నాడు ఆనందం ఇంక తనకి వంటచేయక తప్పదని నిశ్చయం చేసుకొని జానకి పక్కింటి బామ్మగారి దగ్గరకు వెళ్లి అన్నం, పప్పు, చారు, ఏవో నాలుగు రకాల కూరలు చెయ్యడం నేర్చుకువచ్చి ఎలాగో వంట చేస్తున్నా సనిపించుకునేది ఆనందం ఆ ఉప్పులేని పప్పు, పుల్లగొడ్డు చారు, నీళ్ళకారే కూరలే తిని భార్యని మెచ్చుకునేవాడు. సరే. ఆనందం తను బజారుకి బయలుదేరి, జానకిని ప్రక్కింటి బామ్మగారి దగ్గరకు వెళ్ళమన్నాడు. వారంరోజులనించి బజారులో ఆనందాన్ని ఊరిస్తున్న ఆ కాకరకాయలు ఆరోజా మచ్చుకి ఒకటైన కనుపిస్తే ఒట్టు పాపం సందులు, గొందులు కాళ్లరిగేటట్టు తిరిగి హతాశుడై ఖాళీసంచి ఊపుకుంటూ వచ్చిన భర్తకి ఎదురేగింది జానకి.

"జానీ! ఇవాళ దొరకలేదు రేపు పట్టుకువస్తా కాని, నీవు బామ్మగారి దగ్గర నేర్చుకున్నావా?" అని

చెలిమి

"సత్యం"

ఎవరు ఎవరో? తెలియకున్నా
ఎచటివారో? ఎరుగకున్నా,
ఒకటిగా చేసేటి కలిమి
వింత ఐనది సుమా! చెలిమి!

బంధువుల మించిన మమత్వం
ప్రాణమైనా యిచ్చు తత్వం
ఉన్నదోయి స్నేహమందున
ఊహ కందని అమృతత్వం!

పెద్ద—చిన్నను భేద భావం
కొద్ది-గొప్పను అహంకారం
మచ్చుకైనా లేని, మానవ!
మనుగడకు స్నేహమే మార్గం!

చెలిమి ఒకటే జీవితమ్మును
తీర్చిదిద్దెడు—సాధనం,
చెలిమి మేలే! జీవితమ్ముకు
వెలుగు నిచ్చెడు కాంతికిరణం!

హృదయమందున తనివితీరని
సుధల నెప్పుడు నింపు చెలిమి
కన్నవారలకన్న, మిన్నగ
'కంటిరెప్పగ' కాచు—చెలిమి!

మరుపురానిది మరువలేనిది
మధురమైనది స్నేహము!
మహిని సాటియె లేదు దానికి
మదికి శాశ్వత బంధము!

ఆనందరావు

అడిగాడు ఆనందం "ఓ! మరిచిపోతానేమో అని కాగితంమీద రాసుకొచ్చానంది" గర్వంగా జానకి.

"బాగుంది, అలా ఉండాలి" అన్నాడు జానకి బుగ్గ మీద చిటికె వేస్తూ. ఆ మర్నాడు కాదుకదా మరి వారం పది రోజులదాకా ఆనందం కాళ్లరిగిపోయేట్టు బజార్లు అన్నీ గాలించినా, ఆ కాకరకాయల దర్శనం అవలేదు. వెధవ వంకాయలు, బెండకాయలు, దొండకాయలు గుట్టలు గుట్టలుగా పోసిఉన్నాయి బజార్లో. అంత తక్కువగా సృష్టించాలా భగవంతుడు ఈ కాకరకాయలని అనుకున్నాడు ఆనందం.

ఒకరోజు సాయంత్రం ఆఫీసునించి జోరుగా వచ్చేస్తున్న ఆనందం ఒకచోట టక్కున ఎదురుగా ఏ పెద్ద పులో, పామో ఉన్నట్లు సడన్ బ్రేకు వేసి సైకిలు దిగాడు. ఎదురుగా పులి లేదు పాము లేదు. ఏం కనిపించిందో తెలిస్తే మీరు ఊహించే ఉంటారు. ఆ రోడ్డు ప్రక్కన ఓ ముసలమ్మ గోనెగుడ్డ పరిచి తక్కిన కూరలతోపాటు, ఓ అర్థ శేరు ఆ కాకరకాయలు పోసికొని అమ్ముతూంది. ఆ ముసలమ్మ రూపాయంత బొట్టు పెట్టుకుని, కొప్పు పెట్టింది అసలు ఆ భగవంతుడే ఆనందం బాధ చూడలేక సాక్షాత్తు లక్ష్మీదేవినే పంపాడేమో అనుకున్నాడు. (ఆనందం చిన్నప్పుడు కథల్లో దేవుళ్ళు భక్తుల కోరికలు తీర్చడానికి మారు వేషంతో వస్తారని చదివాడు) సరే. ఆ ముసలమ్మ దగ్గరికి వెళ్ళి ఆ అర్థశేరు బేరమాడి డబ్బులకోసం జేబులో చేయి పెట్టాడు ఏది పర్సు! జేబు ఖాళీ, దమ్మిడీ లేదు. ఆ క్షణంలో ఇప్పటివరకు కోపమంటే ఏమిటో తెలియని ఆనందానికి జానకి మీద పీక పిసికేద్దామా అన్నంత కోపం వచ్చింది. జానకి కాపరానికి వచ్చిన మర్నాడే మాటల సందర్భంలో మొగుడు రెండేండ్లబట్టి ఉద్యోగం చేస్తున్నా దమ్మిడీ నిలవచేయలేదని తెలుసుకుని, ఒక్కడూ ఉన్నప్పుడు జీతం అంతా ఖర్చు చేసినట్లు చేసేస్తే ఇప్పు డెలాగని దూరం ఆలోచించి, అతనికి నచ్చ చెప్పి, పర్సు హస్తగతం చేసుకుని, జీతము రాగానే తన కివ్వాలని ఒక ఆర్డరు వేసి, భర్తగారు ఆఫీసుకి వెళ్ళేటప్పుడు ముచ్చటగా మూడణాలు కాఫీకని జేబులో వడేసేది. ఆనందం కొత్త పెళ్ళాం మోజులో ఆవిడ 'అనుజ్ఞ' అడ్డు చెప్పలేక పోయాడు

నిజానికి అప్పుడు జానకి దూరదృష్టికి సంతోషించాడు కూడ కాని ఈ కోపంలో "ఛా, తనింత చవట దద్దమ్మ అయిపోయా డేమిటి, వచ్చి పది రోజులు అయిందో లేదో తనని గుప్పిట్లో పెట్టుకుంది 'భార్య చేతిలో కీలుబొమ్మ' అయిపోయి నందుకు తనని తాను తిట్టుకున్నాడు. ఏది ఏమైనా, ముందర చేతిలో కాసీ లేదు. ఏం చేయటం?, పోనీ ఇంటికివెళ్ళి తెద్దామన్నా రాను పోను మూడు మైళ్ళు ఉంటుంది. అరగంట అయిపోతుంది.

ఇంటోళ్ళకి ఈ అర్ధశేరు కాయలు తక్కువైనా పోతే ముఖం పోతారు. ఆనందానికి ఏం చేయడానికి పాలు పోలేదు. "చూడు అవ్వా! నా దగ్గర డబ్బులు అయిపోయాయి ఇంటికెళ్లి పట్టుకువస్తాను, ఆ కాకరకాయలు ఉంచుతావా? తప్పక తొందరగా వెళ్లి పట్టుకువచ్చేస్తాను" అన్నాడు ఆనందం సందేహిస్తూ. "బావుంది నాయనా. నీవు చెప్పేది ఇట్లా ముక్కు, మొహం తెలియనివారికి అరువులు పెడితే ఆ తాగే గంజినీళ్ళు కూడా దొరకవు బాబూ!" అంది అవ్వ నిజమే! ఆ అవ్వని ఏమన గలడు. "పోనీ ఒకలాగ చెయ్యి అవ్వా! నేను ఇంటికి వెళ్లి డబ్బు తెచ్చేవరకూ ఈ వాచీ నీ దగ్గర ఉంచుకో" అన్నాడు

"అమ్మ బాబో! ఎవరైనా చూస్తే దొంగతనం చేశానని జైల్లో కూకోబెడతారు నా కెందుకు బాబు ఈ బెడద, నా డబ్బులు పారేసి తీసుకుపో బాబు అంది" అవ్వ ఆనందం ఆందోళన వర్ణించ ఆ పరమాత్మునికైన శక్యంకాదు ఆ కాకరకాయలని వదలలేక అక్కడే నిలబడ్డాడు; రోడ్డుమీద ఇటూ అటూ చూస్తూ ఏ స్నేహితుడైనా కనపడడా అని ఇంతలో ఒకాయన వచ్చి ఆ కాకరకాయలు బేరంచేయ సాగాడు ఆనందం ప్రాణాలు పైపైనే పోయాయి, ఈ కాస్తిన్ని ఈయన పట్టుకు పోతాడేమోనని ఆనందం అదృష్టంవల్ల అవ్వకి, అతనికి బేరం కుదరలేదు 'ఇంత డబ్బుతో ఒక కూర కొనుక్కునే బదులు ఈ ఖరీదుకి రెండు కూరలు వస్తాయంటూ' కొనడం మానేశాడు. ఆనందం ఇదే సమయమని "కాను సార్! ఇంత ఖరీదులో ఏం కొనుక్కుతింటాము? అవ్వ మరీ ప్రియంగా చెపుతూంది" అని ఒక అడ్డుపుల్ల వేశాడు. అవ్వ ఆనందాన్ని మింగేసేటట్టు చూస్తూ "మా మంచి బాబువే! కొనేది లేకపోగా బేరం పెడ గొడుతున్నావు" అంది ఆనందం రోడ్డు నాలుగు ప్రక్కలా కనిపించినంత మేరా దృష్టి సారించి చూస్తున్నా పరిచయమున్నడు ఒక్కడూ కనపడ లేదు రోజూ సమలబారుల్లా తిరిగే స్నేహితులు ఇవాళ ఒక్కడూ కనిపించలేదు రోడ్డుమీద. ఆనందం ఓర్పు నశించిపోసాగింది. ఇంతలో ఇంకో యువకుడు వచ్చి బేరం వేశాడు ఆ కాకరకాయలు ఆనందం ఇదివరకులాగే అడ్డు తగిలాడు గాని ఆ యువకుడు వినకుండా "ఇవంటే మా శ్రీమతికి ప్రాణం వారం రోజులబట్టి తిరుగుతున్నాను ఇవాళ తీసికెళ్లకపోతే సత్యాగ్రహం చేస్తుంది" అని అర్ధశేరు కొనేయబోయి, ధర ఎక్కువగా ఉందని పావుశేరు కొని పట్టుకుపోయాడు అమ్మయ్య! ఇంకా పావుశేరు ఉన్నాయి ఏ గద్దో మళ్లీ వచ్చి తన్నుకుపోయేలోగా ఎవరైనా కనపడరా అని ఆశగా చూస్తున్నాడు ఏమయినా ఇవి పూర్తిగా అయ్యే వరకు కదలకూడదు అనుకున్నాడు ఆనందం అలా చూస్తున్న ఆనందం దూరదృష్టితో, శరవేగంతో సైకిలుమీద పోతున్న సుబ్బారావు కనబడ్డాడు అరే! వెళ్లిపోతున్నాడు "ఒరే సుబ్బారవూ!" అని ఒక్క పొలికేక పెట్టాడు తన ఉనికి కూడ మరచి ఆనందం. ఆ కేకకి రోడ్డుమీద 'ట్రాఫిక్' ఒక్క నిముషం ఎక్కడ వక్కడ ఆగిపోయాయి. ఏమిటి ఈ కేక! ఏదైనా ప్రమాదమా, ఆపదా! అని ఆశ్చర్యపోయారు. ఈ 'రాకెట్ యుగంలో' దానవులు లేరు కాబట్టి మానవుడనే నిశ్చయించి, ఆ కేక ధ్వనించినవైపు చూశారు అందరూ అక్కడ ఏ హత్యో, ఏక్సిడెంటో, చోరీ అయిఉంటుందనే ఉద్దేశ్యం కాని అక్కడ సిగ్గుతో మెలికలు తిరిగి పోతున్న (తన కేక రోడ్డుమీద ఎంత సంచలనం గలిగించిందో అని) ఆనందాన్ని అందరూ చూసి, ఏమీ జరగలేదని నిశ్చయించుకొని అందరూ కదలి పోయారు ఎవరి పాటికి వారు. ఆ పిలవబడిన సుబ్బారావు ఆనందం కేకకి హడలి, గాభరాపడి, ఎదురుగా వచ్చే బండిని గుద్దించబోయి, తప్పించుకుని వెనక్కి తిరిగి ఆనందం దగ్గర వాలాడు: 'ఏమిరా!' ఎందుకంత గావుకేక పెట్టావు? ఏం కొంప మునిగింది!" ఆనందం సిగ్గుపడుతూ "ఒక రూపాయి ఉంటే ఇయ్యి, మళ్లీ ఇచ్చేస్తాను" అన్నాడు. "ఓరి నీ ఇల్లు బంగారంకాను! ఈ మాత్రం

భర్త: ఏమైనా సరే, ఈసారి మన డ్రైవరుని మానిపించేస్తాను ఈ రోజు నాల్గవసారి ప్రమాదం తప్పింది.

భార్య: పోనీ మరో ఛాన్సు ఇచ్చి చూడండి, పాపం.

ఎం. టి. రాజు

దానికేనా రోడ్డుమీద అందరిని అంత గాభరా పెట్టావు" అంటూ రూపాయి తీసి ఇచ్చి వెళ్లి పోయాడు అవ్వ అరగంట క్రితమే వెళ్లిపోవలసిన ఆ కాకరకాయలు ఆనందం బేరం చెడగొట్టాడని కోపంకొద్దీ ఓ బేడ రేటు పెంచింది ఎలాగైతేనేం సాధించి గర్వంగా బయలుదేరాడు ఆ కాకరకాయల సమేతంగా ఇంటికి చేరి చూసుకో నా ప్రజ్ఞ అన్నట్లు మందహాసంచేసి జానకికి రుమాలు మూట అందించాడు..

మర్నాడు ప్రొద్దున కాఫీ తాగుతూ జానకితో "చూడు జానీ" మంచి సినిమా వచ్చింది చాలా బావుందిట సాయంత్రం వెడదాము అ అన్నట్టు ఆ కాకరకాయకూర బాగా చెయ్యి ఏం!" అన్నాడు ప్రేమగా ఆనందం. ఆనందం పెండ్లి అయి రెండు నెలలలోపే అయినా జానకికి సినిమా అంటే విపరీతమయిన పిచ్చి అని, ఏపనైనా కావలిస్తే సినిమా పేరు చెపితే చాలని గ్రహించాడు. పాపం ఆరోజు ఆదివారం అయినా ఏవో అర్జంటు కాగితాలు ఉన్నాయి రావాలని ఆఫీసరు నిన్న సాయంత్రమే ఆర్డరు వేశాడు. చక్కగా ఇంటిదగ్గర ఉండి ఆ కాకరకాయకూర వేడివేడిగా తినకుండా చేశాడు రాక్షసుడు అనుకున్నాడు ఆనందం. "జానకీ! నేను పన్నెండు లోపల భోజనానికి వచ్చేస్తా నీవు వంటచేసి ఉంచు" అని ఇంకోసారి ఆ కాకరకాయల సంగతి జ్ఞాపకంచేసి ఆఫీసుకి బయలు దేరాడు.

భర్తగారిని ఆఫీసుకి సాగనంపి జానకీదేవి వంట నిమిత్తం వంటింట్లో ప్రవేశించింది. కుంపటి మీద ఎసరు పెట్టి, ఆ కాకరకాయలు ముందేసుకుంది తరగడానికి. కాని ఆ కూర మొహం కూడ ఇప్పటివరకు చూడకపోవడంతో ఎలా తరగాలో తెలిసిందికాదు. పోనీ ఏ బామ్మగార్నైనా అడుగుదామంటే "ఈమాత్రం కూడ రానిదానివి, నీవు ఏం ఆడదానివి తల్లీ" అంటుందని అభిమాన పడింది. అసలు ఇదివరకు రెండు మూడుసార్లు వంట గురించి అడగడానికి వెళ్లినప్పుడే "ఈ కాలం పిల్లలు ఏమిటో, అత్తెసరు పెట్టుకోవడమేనా రాదు" అంటూ మొదలుపెట్టి, పిల్లలకి నేర్పక పోవడం తల్లిది తప్పంటూ ఒక చిన్న లెక్చరు దంచింది ఏమయినా ఇంక ఆవిడ దగ్గరకి వెళ్ల కూడదు అనుకుంది ఏముంది, పెద్ద బ్రహ్మాండం. తక్కిన అన్ని కూరలలాగే ఇదీ చెక్కుతీసి తరిగేస్తే సరి అనుకుంది. కాస్త భర్తగారి మీద భక్తిపాలు ఎక్కువ అయి, ముందు ఆముళ్లలా కనిపిస్తున్న అన్నీ కత్తితో గీసేసింది, తింటూంటే గొంతులో గుచ్చుకుంటాయేమో అని తర్వాత చెక్కుతీసి నిమ్మకాయ సైజు ఆ కాకరకాయలని గోలికాయల సైజులోకి తీసుకొచ్చింది గంట సేపటికి అబ్బ! ఈ బాధంతా ఎవరు పడతారు. చెక్కుతో తరిగి పారేద్దామా అనుకుంది ఒకసారి, కాని! పాపం, ఎంతో ఇష్టంగా తెచ్చుకున్న కూర పాడుచేస్తే ఆయనకి కోపం వస్తుంది. కోపం వస్తే, సాయంత్రం సినిమా ప్రోగ్రాం ఎగిరి పోతుంది అని లేని వోపిక తెచ్చుకుని అన్నింటికి చెక్కు తీసింది తర్వాత మధ్యకి కోసేసరికి అన్నీ గింజలే కనబడ్డాయి "ఛ! ఇన్ని గింజలున్నాయి ఏమిటని ఆ గింజలన్నీ తీసేసింది (నీ బొప్పాయి కాయి గింజలో తీసేసినట్లు) తర్వాత బామ్మగారు చెప్పిన కొలతల ప్రకారం అన్నీ వేసి కుంపటిమీద పెట్టింది అంటే ఆ కూర రుచి ఎలా ఉండబోతుందో మీకిపాటికి తెలుసుకునే ఉండాలి! పాపం ఆ బామ్మగారు ఏమైనా కలగంది గనకనా. పావుశేరు ఆ కాకరకాయలని చిత్రవధ చేసి, చిత్రికపట్టి పావుశేరులో నాలుగోవంతో, మళ్లీ మాట్లాడితే ఆరోవంతో చేస్తుందని అనుకోకపోవడంతో పావుశేరుకి కొలతలు యిచ్చింది కూర కుంపటిమీద పెట్టి జానకి ఆరోజు వచ్చిన 'పత్రిక' చదవడంలో పడిపోయింది ఆ పావుశేరులో నాలుగు వంతులు కూర ఉడికి, ఉడికి నీరు అడుగంటి మాడబోతూ ఉండగా, ఆనందానికి ఆ కూర రుచి చూసే యోగం ఉండడంవేల జానకి నాసికా రంధ్రాలకి ఆ మాడువాసన సోకి పుస్తక పఠనం లోంచి లేచి వంటింట్లోకి ఒక్క గెంతు గెంతింది. "అమ్మో! నయమే, పూర్తిగా మాడలేదు" అనుకుంటూ లిస్టు ప్రకారం పోపు పెట్టింది ఒక పెద్దసైజు నిమ్మకాయంత ముద్ద అయింది ఆ కూర కైమంతా ఆ కూర ఒక్కటే వండటానికి సరిపోవడంతో ఇంకేమి వండకుండా ఒక్క

ఆనందరావు

చారు మాత్రం చేసి ఆనందరావు రాకకోసం చూడ సాగింది.

అక్కడ పాపం ఆనందం ఆఫీసులో 'ఫైల్సు' ముందు వేసుకున్నా, ఇంటిదగ్గర తినబోయే కూర మీద దృష్టి ఉండడంచేత అన్నీ శుద్ధ తప్పులు రాసి, ఆఫీసరుచేత చివాట్లు తిన్నాడు ఎలాగయితేనేం పన్నెండు గంటలకి ఆఫీసరుచేత వెళ్లచ్చు అని పించుకొని ఆఘమేఘాలమీద ఇంటికొచ్చి పడ్డాడు. పదిగంటల భోజనం అలవాటయిన ఆనందానికి పన్నెండు అవడంతోటి ఆకలి జోరుగా వేసి, వీధి లోంచే "జానకీ! వడ్డించెయ్" అని కేకవేసి బట్టలు మార్చుకొని కాళ్లు కడుక్కొని కంచంముందు కూర్చుని ఆ కాకరకాయకూర కోసం ఆతృతగా చూశాడు కాని కూర కనిపించకపోవడంతో ప్రక్కన కూర్చున్న జానకిని "ఏది ! ఆ కాకరకాయ కూర పట్రా" అన్నాడు ఇంకొంచెం వేయమన్నాడు అనుకుని జానకి "అంతే అయిందండి అంతా కలపి. అంతా మీకే వేశాను" అంది ఆనందం మళ్లీ కంచంవేపు చూసి "ఏది? ఎక్కడ వేశావు" అన్నాడు విసుగుగా. "అదేమిటండీ, ఎదురుగా ఉన్నదే కనిపించడంలేదా ?" అని ఆ ముద్దవైపు వేలుతో చూపింది "బలేదానివే, అది బీరకాయ పచ్చడి, హాస్యాలు చాలించి త్వరగా పట్రా అంత కూరకి, పచ్చడికి తేడా తెలియనంత వెర్రివాడ్నని అనుకున్నావా" అన్నాడు ఆనందం. జానకి వెర్రి మొహం వేసి "పచ్చడి ఏమిటండీ ? ఆ కాకరకాయ కూరే. బామ్మగారు చెప్పినట్లే చేశాను" అంది లోలో పల ఆనందం పచ్చడి అంటున్నా డేమిటి, కొంచ తీసి కూర ఇలా చేయరా ఏమిటి అనుకుంటూ. ఆనందం ఆశ్చర్యంగా "ఇది కూరా ? ఇదేమిటి ఇలా చేశావు ముద్దలాగా మా అమ్మ చేసినప్పుడు ఇలా ఉండేది కాదే" అన్నాడు నీరసంగా సగం ఉత్సాహం చచ్చి. అయినా ఆశ చావక కొంచెం తీసి నోట్లో పెట్టుకున్నాడు. ఆ కూర రుచి వర్ణించడం నాకు కాదు, ఆనందాన్ని పుట్టించిన బ్రహ్మకి కూడా శక్యంకాదు అది తిన్న ఒక్క ఆనందానికి తప్ప పుల్లగా, కారంగా, ఉప్పగా, నల్లగా, పచ్చగా, ఎర్రగా అన్ని రుచులు, అన్ని రంగులు కలిసిన ఆ కూరని నోట్లో పెట్టుకున్న ఆనందం వెంటనే తుబుక్కుని ఉమ్మేసి, ఉగ్రుడై కంచం నెట్టేసి లేచి విల్చుని జానకిమీద విరుచుకుపడ్డాడు జానకిని ఏం కేకలు వేశాడో, నేను చెప్పనక్కరలేకుండానే మీరు గ్రహించిఉంటారు. నిజమే ఆనందం కాదు, ఎవరికైన వస్తుంది కోపం. పాపం ఏడాదినించి తినక, బజార్లో దొరకక దొరికినది, ఎంత కష్టం, ఎంత అవమానపడి తెచ్చాడు ప్రియంగా. అది అలా తగలబడినప్పుడు ఎవరికి కష్టం కలగదు? తల్లి తోనే తనకు, ఆ కాకరకాయలకీ ఋణం తీరిపోయిం దని, చస్తే ఇంక ఆ కాకరకాయల పేరెత్తను, తినను అని ఒట్టు వేసుకున్నాడు ఆనందం. పాపం జానకికి ఆరోజు ఆ కొత్త సినిమా ప్రోగ్రాం 'కేన్సిల్' అయిందని నేను వేరే చెప్పనక్కరలే దనుకుంటాను.

★

విశాల నేత్రాలు

19—వ పేజీ తరువాయి

కొన్నేళ్ళు గడచిన పిదప పుష్కల్యంగా సేధించింది. ఒకనాటి సాయంకాలం శ్రీ రంగ పౌరుల సమక్షంలో మళ్ళా వివాదం ముగించుకొని నిర్విఘ్నంగా కానుక లందుకొని ఇంటికి తిరిగివస్తున్న సమయంలో అతనికి అకస్మాత్తుగా గోపాలయ్య కనిపించాడు. రంగనాయకుడు ఎంతో ఆత్మీయతతో దగ్గరకి వెళ్ళి కుశల ప్రశ్నాదికం ముగిసిన తరవాత రవంత ఆశ్చర్యంతో ప్రశ్నించాడు

'గోపాలయ్యా! రెండు మూడు వారాలలోనే మళ్ళీ ఇక్కడికి వచ్చి మా ఇంట దిగుతా నన్నావు! ఒకవేళ వచ్చి నన్ను చూడకుండానే తిరిగివెళ్ళిపోయావా? లేక రానేలేదా? ఈమధ్యన ఎక్కడ నీ జాడేలేదే!'

ఇంటిదగ్గర ఏవో తొందర పనులుండడంవల్ల అనుకొన్నంత త్వరగా శ్రీరంగం రావడం పడలే దన్నాడు గోపాలయ్య ఇప్పుడు కూడా నిలుచున్న పాటుగా శ్రీశుంగా తిరిగి వెళ్ళిపోవలసిన అగత్యం వచ్చిపడిందని బాగా నొచ్చుకొన్నాడు. రంగనాయకు డతని ధోరణి కనిపెట్టి మరి అంతగా బలవంత పెట్టలేదు! కాని ఒక చిన్న ఉపకారం చేసిపెట్టి వలసినదని వేడుకొన్నాడు సింహాచలం వ్యవహారం అతనికి వూనగుచ్చినట్టు వెల్లడించి తా నిచ్చిన సొమ్ముతో ఆ దురదృష్టవంతుని కుటుంబాని కేవిధమయిన లోటు రాకుండా చూడవలసినదని ప్రతిమాలుకొన్నాడు అయితే ఆ సంగతిమాత్రం మరి రెండో కంటివాడి కెవడికి తెలియనీయవద్దని గట్టిగా హెచ్చరించాడు

గోపాలయ్య ఆ ఘోర వృత్తాంతం విని మొట్ట మొదట ఎంతో ఆశ్చర్యపడ్డాడు మాటిమాటికి అనేక విధాల ప్రశ్నించి దానిలో రంగనాయకుని తప్పిద మేమి లేదని కొంతవరకు సంతృప్తిపడ్డాడు అయితే సింహాచలంవంటి నమ్మినబంటు తిరుమల రెడ్డి దురాలోచనవల్ల ఆవిధంగా కావేరి పాలయి నాడే అని కంట నీరు పెట్టుకొన్నాడు ఏది ఏమయినా చేసిన సహాయమాత్రం చాలా పెద్దదని చెప్పలేని మాట మాటికి మందలించాడు అయితే దుష్పరి పశ్చాత్తాపంతో మేళవించిన రంగనాయకుని దైన్య ధోరణిగమనించి సొమ్ము చాటుమాటుగా సింహాచలం కుటుంబాని కందీయడాని కంగీకరించాడు తిరిగి ఇంకొకమారు శ్రీరంగం వచ్చినప్పుడు తప్పక ఆతిథ్యం స్వీకరించగలనని మాట ఇచ్చి, అత డందించిన విలువయిన కానుకలు కొన్ని స్వీకరించి తీయ తీయని ప్రసంగంతో వీడ్కొన్నాడు

రంగనాయకున కప్పటికి గుండెమీద మోపిన పెద్ద బరు వొకటి తొలగిపోయినట్టనిపించింది వెంటనే ఇంటికి తిరిగివచ్చి భోజనాలవేళ హేమసుందరి కా సంగతి తెలియజేశాడు ఆమె అతని ఔదార్యాని కెంతో సంతోషించి అభినందించింది

'అవును! మరి! మధ్యన ఆ నిర్భాగ్యు డన్యాయంగా కావేరి పాలయిపోయాడు! అంబోతు అంబోతు పోట్లాడుకొని మధ్యన లేగదూడ కాళ్ళు విరిచేశాయట! పాపం చిట్టచివరికి వాడి బతు కిలాగ తెల్లవారిపోయింది! పోనీయండి! ఏదో చేతనయిన సాయం చేశారు! ఇంతకీ మీరే పాపము ఎరుగరు కదా!'

రంగనాయకుని కానాడు తృప్తిగా భోజనం సయించలేదని గ్రహించడానికి హేమసుందరి కెంతో సేపు పట్టలేదు.

"ఇదేమిటివేళ ఇలాగున్నారు! ఒంట్లో బాగా లేదా?'

'లేకేమి? మొన్న శ్రీశైలం చెప్పినమాటలు విన్నప్పటినించి నా మనస్సేమీ బాగాలేదు మనం మఠానికి వెళ్ళడం ఆ యజ్ఞమూర్తిగారి కేమాత్రము ఇష్టంలేదట! మన మూలాన తగు మనుష్యు లెవ్వరు అక్కడ అడుగుపెట్టడమేలేదట! అందుచేత ఆనాటి కానాటికి బ్రహ్మచారుల కింత అన్నం దొరకడమే గగనమైపోతున్నదట!'

"ఈ సంగతి శ్రీశైలానికెలా తెలిసిందో! ఎప్పుడయినా మీ రతని దగ్గిరికి వెడుతున్నారా?'

'లేదు మొన్న స్వామి పుష్కరిణి ఒడ్డున కనిపించి చెప్పాడు ఇక తన మాటే తలపెట్టక నే నస్తమానము మఠంలోనే కాలక్షేపం చేస్తున్నానని ఒకవేళ నేనంటే కొంచెం అసూయ పడుతున్నాడేమో తెలియదు మరి! అయినా ఈమధ్య బ్రహ్మచారులు కొందరు ఎంతో ఇబ్బంది పడుతున్నట్టే కనిపించారు అయ్యో! మన మూలాన మఠాని కెంతటి ఇబ్బంది కలుగుతున్నదో!'

నిజానికి హేమసుందరి కా పరిణామం కొంత వరకు సంతోషం కలిగించింది మొట్టమొదటి నించి ఆచార్యుని యెడల అతని ప్రగాఢ భక్తి హేమ కెంతో అలజడి కలిగించింది. ఆ నిరంతరాందోళన ఇంతవరకు ఆమె నడుగడుగునా వెంటాడిస్తూనే ఉన్నది అయినా ఇంతకాలంనించి ఆమె ఎడతెగని ఓరిమితో సహించింది ఇప్పుడిక అతని మనస్సు కష్టపెట్టడంవల్ల మరి ప్రయోజనమేమి లేదని గ్రహించుకొని నెమ్మదిగా అడిగింది:

'అయితే రామానుజు లెప్పుడయినా అక్కడికి రావద్దని మిమ్మల్ని హెచ్చరించారా?'

ఆ ప్రశ్న విని రంగనాయకు డెంతో ఆశ్చర్య పడ్డాడు:

'ఎంతమాటన్నావు! ఆయన మాటలలో నా కెప్పుడు అటువంటి సూచనే స్ఫురించలేదు! పైగా ఎప్పుడయినా ఒకనాడు వెళ్ళకపోతే 'నిన్న రాలే దేమి నాయనా!' అని ఎంతో ఆప్యాయంగా అడుగుతున్నారు ఇంతకీ వారి దర్శనం కోసమేకదా నే నక్కడికి వెడుతున్నది?'

హేమ రవంతసేపు ఆలోచించింది

'దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుకొన్నాడట! అలాగుంది ఆ మఠాధిపతి వరస! పోనీయండి! వారి కంత ఇష్టంలేకపోయినప్పుడు మన మక్కడికి వెళ్ళడం ఎందుకు? ఎప్పుడయినా నేను వెళ్ళినా అంతే! వారిలో కొందరు నన్ను పురుగుని చూసినట్టు ఈసడించి దూరదూరంగా తప్పుకొంటున్నారు అయినా నేనేమి పట్టించుకోవడంలేదు లెండి! కాని ఇటీవల అక్కడ అడుగు పెట్టడానికే నాకు మనసొప్పడంలేదు'

'పాపిశే! హేమా! ఎప్పుడు వెళ్ళినా ఆచార్య

కెంతో ఆదరంతో సత్కరిస్తున్నారు గదా! మరి పెగిలినవారితో మన కేమి పని! అదీగాక మనవల్ల అంతమంది లేనిపోని ఇబ్బందుల పాలవుతున్నప్పుడు మాటిమాటికి అక్కడికి వెళ్ళడం కూడా న్యాయం కాదేమో! వారి మాట తలుచుకుంటే నా కీవేళ అన్నం కూడా తిన్నగా సయించడంలేదు.'

రంగనాయకుడు ఆదరాబాదరాగా భోజనం ముగించుకొని ఒక దంతం పెట్టెలో తన రత్నాంగుళీయకా లయిదు, కుంకెల కడియము ఉంచి హేమ వైపు చూచి కొంచెం తటపటాయిస్తూ 'ఏ నగ లేమయినా ఇస్తావా?' అన్నాడు ఆమె ఎందు కన్నట్టు నవ్వుగా భోమముడి విరిచింది.

'ఒకసారి మఠంవైపు వెళ్ళివద్దామని అనుకుంటున్నాను'

హేమ క్షణంలో అతని అభిప్రాయం గ్రహించింది. 'అవును! బ్రహ్మచారు లక్కడ పట్టెడన్నానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలిసినప్పుడు మనకేమి పట్టనట్టు చూస్తూ ఊరుకుంటే ఎలాగ!'

ఆమె వెంటనే తన మెడలో మిక్కిలి విలువయిన సువర్ణాలంకారాలు కొన్ని తీసి అతని చేతిలో ఉన్న పెట్టెలో ఉంచింది రంగనాయకు డది మూసి, మఠానికి బయలుదేరాడు

'ఇంత మిట్టమధ్యాహ్నంవేళ వెళ్ళడ మెందుకు? కొంచెం చల్లబడిన తరవాత వెళ్ళకూడదా?'

హేమ అనునయగర్భిత స్వరంతో ప్రశ్నించింది

'చలికాలం ఎండ కూడా ఒక ఎండేనా?' రంగనాయకు డలాగే తొందర తొందరగా అడుగులు వేసుకుంటూ సాగిపోయాడు. అతడు మఠంలో అడుగుపెట్టేసరికి రెండు జాము లయింది మొట్టమొదట రంగనాయకుడా అలంకారాలతో నింపిన పేటిక దాశరథి కందీయవలెనని అనుకొన్నాడు. అది మఠంలో వారందరు రవంత విశ్రమించేవేళ. అందుచేతనే దాశరథి ద్వారంలో కనబడి ఉండకపోవచ్చునని నని రంగనాయకు డనుకొన్నాడు నెమ్మదిగా ఆ ఆ అంతేవాసి విశ్రమించిన ప్రదేశంలో ప్రవేశించి దేవదాసస్వామికి తన కానుక అర్పించవలసినదని ఎంతో వినయంతో వేడుకొన్నాడు. కాని దాశరథి కొంచెం సంకోచించి 'స్వయంగా మీరే ఇవి యజ్ఞమూర్తి గారికి సమర్పించకూడదా?' అన్నాడు

'వా రెక్కడ ఉన్నారో!' అన్నాడు రంగనాయకుడు రవంత ఆశ్చర్యపడి అంత ఉంతకుమును చెప్పుడు స్వామి పేరిట దాశరథికే తన కానుక అర్పించాడు నే డాతని సంకోచంతో రంగనాయకుని గుండెలో కొంచెం గుబులు బయలు దేరింది.

'ఇప్పుడే తిగుడు బావి దగ్గరికి వెళ్ళారు తోటమాలితో ఏదో మాట్లాడుతున్నట్టున్నారు! అదిగో, వారి గదిలో చిత్రాగానాని కెదురుగా కొంచెంసేపు విశ్రమించండి! ఎంతోసేపు ఆలస్యం కాదు ఇప్పుడే తిరిగి వస్తారు'

రంగనాయకుడు దాశరథి నిర్దేశించిన చోట కూర్చుని యజ్ఞమూర్తి రాకకోసం నిమేష మొక యుగంగా నిరీక్షించాడు అలాగ ఒక అరగడియగడిచినా యజ్ఞమూర్తి తిరిగి రాలేదు. అంతలోనే మఠం

విశాల నేత్రాలు

పెరటిలో ఒక పెద్ద కలకలం చెలరేగింది బ్రహ్మచారులు కొందరు రెలుగులెత్తి పరుష స్వరాలతో ఒకరొకరిని పోరాహోరా దూషించుకొంటున్నారు. రంగనాయకుడిన్నాళ్ళనుండి మఠావరణలో ఎక్కడ ఎవ్వరు కొంచెం గొంతెత్తి మాట్లాడిన సవ్వడి కూడా వినలేదు. అందుచేత ఇప్పు డా పోట్లాట అతని కెంతో ఆశ్చర్యం కలిగించింది! వారి కలహ కోలాహలం క్రమక్రమంగా రంగనాయకుని వీనుదోయిలో విస్పష్టంగా ప్రతిధ్వనించింది:

'ఈవేళ ఉదయం ఇక్కడ ఆరవేసుకొన్న ఉత్తరీయం ఎక్కడికి పోతుంది? నువ్వే తీసిఉంటావు! లేకపోతే అది రెక్కలు కట్టుకుని ఎక్కడికయినా ఎగిరిపోతుందా?' ఒకటి రెండు మాసాల క్రితం కొత్తగా మఠంలో చేరిన ఒక బ్రహ్మచారి గొంతెత్తి గర్జించాడు

'నీ ఉత్తరీయం గొడవ నే నెరగనయ్యా! మహామ భావా! ఎందు కలా గొంతు చించుకుంటావు?'

మే నేజరు : ఇదిగో రామారావ్! ఈ వారం నీకు ఇరవై ఐదు రూపాయలు ఓవర్ టైం అయిందిట! ఏం పని చేశావని?

రామారావు : మన ఎకౌంట్సులో మూడు నయాపైసాలు తక్కువ ఒస్తున్నాయండి! వాటిని కనుక్కుందికి ఎక్కువగా పని చెయ్యవలసివచ్చిందండి!

కె. రంగారావు

ప్రతి సమాధానం మరింత కర్ణకఠోరంగా వినిపించింది

'అయ్యో! నీ ఉత్తరీయమే కాదు! నా కాటీ కూడా కనపడడం లేదయ్యా! ఏమయిపోయిందో గాని!'

'ఇదిగో! సోమయాజీ! నీవుగాని నా ఉత్తరీయం తీశావా! ఇంకెవరున్నారు తియ్యడానికి! నువ్వే తీసి ఉండాలి!'

మొట్టమొదటి కొత్త బ్రహ్మచారి గొంతు తిరిగి మరింత పరుషస్వరంతో ప్రతిధ్వనించింది.

'ఏమో నే నెరగను!'

సోమయాజి అన్న ఇంకొక బ్రహ్మచారి సమాధానం మరింత దురుసుగా దూసుకుపోయింది

'ఇదిగో నువ్వు ఇక్కడ అడుగుపెట్టి నప్పటినించి చూస్తున్నాను నీ వాలకం ఏమీ బాగాలేదు తీస్తే చెప్పు నీ కేమి భయంలేదు. లేకపోతే ఇది మన మఠం ధర్మాధికారి వరకు వెళ్ళిపోతుంది. కొంచెం జాగ్రత్తగా ఆలోచించుకో!'

'ఏమిటయ్యా! నువ్వు చేసేది? యజ్ఞమూర్తి గారితో చెప్పుకుంటావో, ఇంకెవరితో చెప్పుకుంటావో చెప్పుకో! ఆయనగాని వచ్చి నా తల తీసేస్తాడా?'

ఆ కలహం క్రమక్రమంగా మితిమీరింది. రోషవేశాలు మాటిమాటికి క్రితిమించి నాగా నాగాత వచ్చాయి. ఎవరెవరితో మాట్లాడుతున్నారో విస్పష్టంగా వినబడలేదు కర్ణకఠోరమయిన కోలాహలం మాత్రం క్రమక్రమంగా రెచ్చిపోయింది.

'మాటలు మాత్రం తిన్నగా రాని! లేకపోతే చూడు నిప్పం చేస్తావో!'

'ఏమిటి చేస్తావు! నా ఉత్తరీయము, ఆయన కాటీ నువ్వే తీశావు! ముమ్మాటికి నువ్వే తీశావు! లేకపోతే అవి రెండు అమాంతంగా ఎక్కడి కెగిరిపోతాయి! ఇన్నాళ్ళనించి ఎప్పుడయినా ఈ మఠంలో ఇంతటి ఘోరం జరిగిందా?'

'నోరు ముయ్! మళ్ళీ కనక ఆ మాట రెట్టించావంటే మెడ దొరక బుచ్చుకొని వీధిలోకి విసరివేస్తాను! తెలిసిందా?'

పట్టరాని దురాగ్రవేశంతో సోమయాజి భగ్గుమని ప్రజ్వలించాడు!

'ఆఁ ఆఁ ఏమన్నావు! మెడ దొరక బుచ్చుకొని వీధిలోకి విసిరివేస్తావురా! పశువా!'

'ఏమన్నావు! పశువునా నేను!'

సోమయాజి కళ్ళెర్రజేసి, పిడికిలి బిగించి అతని మీదికి లంఘించబోయాడు!

"నీలాంటి వచ్చిదొంగకన్న పశువే కోటిరెట్లు నయం!"

ఆ కర్కశాధిక్షేపణతో వా రొకరొకరితో తలపడి పోట్లాట ప్రారంభించి ఉండవలసినదే!

అంతలోనే యజ్ఞమూర్తి ఒక్క అంగలో అక్కడికి వచ్చి వా రిద్దరిని వేరుచేసి శాంతించవలసినదని గట్టిగా హెచ్చరించడంతో ఆ కలహం క్రమక్రమంగా చల్లారింది కాని తలవని తలంపుగా అకస్మాత్తుగా ఎదురుపడిన ఆ దుస్సంఘటనతో అతని హృదయం వేయి శకలాలుగా విడిపోతున్నంత దుస్సహవేదన కలిగింది! అతని ఎరుకలో అటువంటి ఘోర పరిస్థితి ఎన్నడు సంభవించలేదు! ఎంతగా జాగ్రత్తగా పరిశీలించినా వారి వస్త్రాలజాడలయినా ఎక్కడ గోచరించలేదు! సరే, ఆపైన నెమ్మదిగా కనుక్కొ వచ్చునన్న ధైర్యంతో యజ్ఞమూర్తి నెమ్మదిగా అడుగులు వేసుకుంటూ తన గదిలో ప్రవేశించాడు.

మఠాధిపతి లోపల అడుగు పెట్టగానే రంగనాయకుడు ఎంతో ఆతురతతో లేచి నిలుచున్నాడు. యజ్ఞమూర్తి అతడు పట్టుకొన్న పెట్టె కొంత వింతగా పరిశీలించాడు

'ఏమిటి బాబూ! విశేషం? ఇలాగ వచ్చారు?' రంగనాయకునికా ప్రశ్నలో రవంత పారుష్యం ప్రతిధ్వనించింది. అందుచేత దానికి సూటిగా సమాధానం చెప్పలేదు

"పాపం మఠంలో బ్రహ్మచారులు కాటీలు కూడా లేక ఎంతో ఇబ్బంది పడుతున్నారులాఉంది!"

యజ్ఞమూర్తి కతని సానుభూతి అంతగా రుచించలేదు

'అబ్బే! అలాంటి ఇబ్బంది ఏమిలేదు! అంతా

నష్టంగానే జరిగిపోతున్నది! ఆ బ్రహ్మచారులందరు ఇంకా ముక్కుపచ్చలారని పసివారు! ఇల్లదగ్గర తమ కేవిధమయిన లోటు లేకపోయినా ఆచార్యుల యెడల ప్రగాఢ భక్తి శ్రద్ధలతో అంతేవాసులయినారు! నీవేతో ఇబ్బందులవల్ల మాట మాట అనుకున్నారు! అంతే!'

అపకే యజ్ఞమూర్తి తన అధ్వర్యంలో అనుచరుల కంతటి దురవస్థ తటస్థించినదని అట్టుడికి నట్టుడికి పోతున్నాడు! దానికంతటికీ ప్రధాన కారణ మనుకొన్న రంగనాయకుడు తలవని తలంపుగా అదే సమయంలో అక్కడ కనబడగానే చిరకాలం నుండి లోలోపల అణగించి వేసుకొన్న అతని దురాగ్రహం తటాలున తలకెక్కింది! అయినా యజ్ఞమూర్తి అది అవ్యక్త సామాన్య నిగ్రహంతో లోలోపలే అణగించివేసుకొన్నాడు! అంతలోనే మఠావరణంలో రవంత కలహ కోలాహలం చెలరేగింది.

రంగనాయకు డింతవరకు అలాగే నిలుచున్నాడు యజ్ఞమూర్తి అతనిని తన కెదురుగా పరిచిన చిత్రాసనంమీద కూర్చోవలసినదని కూడా అనలేదు! రంగనాయకునికి మఠంలో అటువంటి అమర్యాద జరగడాని కదే మొదలు! అయినా అత డెక్కడ చెక్కు చెదరలేదు! అతి నగవుతో ఉట్టిపడుతున్న అడకువతో పెట్టె తెరిచి మఠాధిపతి ముందుంచి విన్నవించాడు:

'ఎప్పుడు లేనిది ఈమధ్యన మీవంటి మహనీయు లందరికిని నా మూలాన ఎంతో ఇబ్బంది కలుగుతున్నట్టున్నది! దయచేసి ఈ కానుకలు స్వీకరించి స్వామికి సమర్పించండి!'

యజ్ఞమూర్తి ఎటువంటి కష్టా లెదురుపడినా ఎంతో గుంభనగా సహించుకోగలడు! కాని రంగనాయకుని అతి వినీత వైఖరి ఒక్కమారుగా ఆతని ఓరిమిఅంతా క్షణంలో సడలించివేసింది! మరి భరించలేక తోక తొక్కిన తాచులా కస్సుమన్నాడు:

'నీ పాపిష్టి ద్రవ్యం మా కక్కరలేదు! తీసుకుపో!'

రంగనాయకుని కా దారుణాధిక్షేపణ విని వినగానే నడినెత్తిమీద పెద్ద పిడుగు మొత్తినట్టనిపించింది! గొంతెండిపోయింది! ఎంతగా ప్రయత్నించినా మరికొంతసేపటివరకు అతని నోట మాటే వెలువడలేదు! అయినా అతికష్టంమీద తమాయించుకొన్నాడు. ఇనుమడించిన అడకువతో శిరస్సు కొంచెం వంచుకొని దోసిలికట్టి తిరిగి నివేదించుకొన్నాడు:

'నేను పాపినయితే కావచ్చును! కాని నా ఈ ద్రవ్యంమాత్రం పాపిష్టిది కాదు! శ్రీరంగంలో చెమట ఓర్చి కష్టపడి సంపాదించుకొన్న సొమ్మిది! నా మాట నమ్మండి! దయతలిచి స్వీకరించండి!'

అంతలోనే యజ్ఞమూర్తి రూక్ష వీక్షణం చెండ్ర నిప్పులు చెరిగింది:

'నీ పుట్టుపూర్వోత్తరాల సంగతి నాకు తెలియదనుకున్నావా! నిచుళాపురంలో నీ దొంగతనం సంగతి అంతా బయటపడిందిలే! కొంచెం ఒళ్లు దగ్గర పెట్టుకుని జాగ్రత్తగా మసలుకో!'


మరి రంగనాయకుని నోట మాట పెగలలేదు! అతని శిరస్సు ఇంకా కిందికి వంగిపోయింది! నాలుక పిడచగట్టుకుపోయినట్టనిపించింది యజ్ఞమూర్తి ఇక అతనివైపయినా చూడక పక్కనున్న తాళపత్రాల కట్టొకటి తెరిచి అందలి వ్యాఖ్యాన శ్లోకాల పరిశీలించడం ప్రారంభించాడు. అప్పటికి రంగనాయకు డించుక తేరుకొన్నాడు. కాని శిరస్సుమాత్రం మరి పైకెత్తలేక అస్పష్టస్వరంతో విన్నవించాడు:

'మీరన్నమాట నిజమే! కాని, అది చాలా కాలం క్రితం జరిగిన సంగతి! ఆ సొమ్మంతా అయిపోయి అప్పుడే చాలాకాలమయింది. ఇది వీధి మొగలలో సాము గరిడీలతో ఒక్కొక్క చిల్లిగవ్వ చొప్పున గడించుకొన్న సొమ్ము! స్వామి పాదాలమీద పడి ప్రమాణం చెయ్యమన్నా చేస్తాను! నా మాట నమ్మండి! పాపం బ్రహ్మచారులు నా మూలాన కట్ట బట్టలేక, తిన తిండిలేక కాపీనాలలోనే కాలక్షేపం చేస్తున్నారులా ఉంది! దయఉంచి ఈ సొమ్ము స్వామి కర్పించండి! మఠంలో ఇన్ని ఇబ్బందులు పడుతున్నట్టు నాకు ఇటీవలే తెలిసింది. లేకపోతే ఇంతకుముందే కొంత సొమ్ము సమర్పించిఉందును ఎల్లుండి ఇంకా కొన్ని కానుకలు సమర్పించుకొంటాను!'

ఆ ప్రసంగం యజ్ఞమూర్తికి మరింతగా క్రోధావేశం కలిగించింది నిశితమయిన తార్కికదృష్టితో క్షణకాలంలో రంగనాయకుని ప్రత్యుత్తరంలోగల అసంబద్ధత అవగాహన చేసకొన్నాడు. సొమ్ము మంచిదయితేమాత్రం! పాపికి సంబంధించినది పాప ద్రవ్యం కాకపోతుందా? ఇదెక్కడి మాట! అయితే ఆ విషయమై రంగనాయకునివంటి అజ్ఞానితో వివదించదలుచుకోలేదు! అందుచేత లోలోపల చెలరేగుతున్న అక్కస్సంతా అతి కష్టంమీద అణగించి వేసుకొని ఒక్క నమస్కారంపెట్టి నిశితమయిన రూక్ష దృష్టితో హెచ్చరించాడు:

'కాబోలే! ఇన్నాళ్లనించి అయినదేదో అయిపోయింది! ఇక నువ్వు స్వామికి కానుక లేవి తెచ్చింప నక్కరలేదు! ఇంకొక్క మాట! ఆ వేశ్యామణితో కలిసి ఇక్కడ అడుగుపెట్టకపోతే మా కదే పదివేలు! ఇన్నాళ్లనించి ఆచార్యుల ముఖంచూసి ఎంతో ఓపిక పట్టి ఎందు కెందుకని మాట్లాడకూరుకున్నాను! ఇక ఉన్నమాట కాస్త చెప్పక తప్పలేదు!'

రంగనాయకుని కా హెచ్చరికతో ఒక్కమారుగా తల కొట్టివేసినట్టయింది! ఇన్నాళ్లనించి కట్టె మోటు మనుష్యులు ముష్కులు కూడా అతని వింతగా ఆక్షేపించి అవమానించలేదు! మఠంలోనయినా ఇటీవల చురుకు చూపులు మాత్రమే ఎదురువచ్చాయి. అంతేగాని పెదవి కదిపి అతని నెవ్వరు పల్లెత్తుమాట అనలేదు! ఆచార్యుని నోట అమృత మధురమయిన ఆత్మీయ ప్రసంగమేగాని యీనాడయినా కర్కశ ధోరణి వినబడలేదు! అందుచేత అతని హృదయం చండ్రనిప్పుల కుంపటిలోపెట్టినటు దుర్భర యాతనతో కుత కుతలాడి ఉడికింది! అయినా అతడా యమయాతన మిక్కిలి ఓరిమితో నిగ్రహించుకొని అలాగే తలవంచుకొని కూర్చున్నాడు. రంగనాయకుని కిక ఏమనడానికి పాలుపోలేదు. మఠాధిపతి ఏకాగ్ర దృష్టితో తన ముందున్న కవిలె కట్టలు పరిశీలించడం ప్రారంభించాడు అంతలోనే మఠావరణంలో తిరిగి పెద్ద రణగొణధ్వని చెలరేగింది! బ్రహ్మచారులలో కొందరు గొంతులెత్తి ఒకరొకరిని గట్టిగా తిట్టుకొంటున్నారు! క్షణకాలం ఆ కోలాహలం విన్నాడు యజ్ఞమూర్తి. మరి భరించలేక చేతులతో చెవులు రెండు మూసుకొని ఒక్క అంగలో ఆ పూలతోట



విశాల నేత్రాలు

వైపు వెళ్ళిపోయాడు!

అతడక్కడినించి వెళ్ళిన రెండు మూడు నిమిషాలలోనే బ్రహ్మచారుల కలహ కోలాహలం పూర్తిగా శాంతించింది కాని యజ్ఞమూర్తి మరి అక్కడినించి తిరిగిరాలేదు! రంగనాయకునికిక ఏమి చెయ్యడానికి పాలుపోలేదు! ఇంతకీ తా నర్పించిన కానుకలాయన స్వీకరించినట్లా? తిరస్కరించినట్లా? అతని కేమి అంతుచిక్కలేదు 'సరే ఒకవేళ అక్కరలేకపోతే తిరిగి తిన్నగా మా ఇంటికి పంపించివేస్తారు! లేకపోతే వారికి తోచినట్లు చేసుకుంటారు!' అని రంగనాయకుడు ఉసూరుమని నిశ్వసించాడు అతనికి యజ్ఞమూర్తి తీవ్రాధిక్షేపణలోగల అంతరార్థమేమో బోధపడలేదు సామాన్యంగా ఆచార్యుని అనుమతి లేనిదే ఆయన తానై సాహసించి ఏ వ్యవహారము ఇదమిత్థంగా నిర్ణయించడని రంగనాయకుడు ఉన్నాళ్ళనించి గుర్తిస్తూనే ఉన్నాడు అందుచేత రామానుజాని సంపూర్ణాంగీకృతితోనే మఠాధికారి తనయెడల అంతటి వైమనస్యంతో వ్యవహరించి ఉండవచ్చునని అనుమానించాడు కాని, అతనికంత గట్టి నమ్మిక కలగలేదు! ఏది ఏమయినా ఆచార్యుల నొకసారి సందర్శించి తిరిగి తన భవంతికి తరలిపోవచ్చునని నిశ్చయించుకొన్నాడు

కాని ఆచార్యుని గది సమీపించేసరికి అతని కళ్లంత దూరంలో చిత్రాసనంమీద కూర్చున్న యజ్ఞమూర్తి కనిపించాడు మరికొంత దూరంలో వేరొకవైపు ద్వారంలో దాశరధి చేతులు కట్టుకుని నిలుచున్నాడు. బహుశః దాశరధిద్వారా యజ్ఞమూర్తిని తమ సన్నిధికి రావలసినదని రామానుజు లాదేశించి ఉండవచ్చునని రంగనాయకుడూహించుకొన్నాడు ఆయన వెళ్ళిపోయిన తరవాత,తన దర్శనం ముగించుకోవచ్చునని నిశ్చయించుకొన్నాడు తాళపత్ర గ్రంథమేదో పఠిస్తున్న రామానుజ యతి రవంత శిరస్సు పైకెత్తి యజ్ఞమూర్తి ముఖవైఖరి గమనించి ప్రగాఢాదర దృష్టితో ప్రశ్నించాడు

'ఏమిటి యజ్ఞమూర్తీ! ఎందుకోగాని బాగా మథనపడుతున్నట్లున్నావే!ఆ బ్రహ్మచారులెందు కలాగ గొంతులు చించుకొంటున్నారు! ఇంతకీ ఏమి జరిగింది నాయనా! మనది శ్రీ వైష్ణవ మఠమేనా?'

మఠాధిపతి ముఖంమీద కత్తివాటు వేసినా నెత్తురు చుక్కలేదు! శిరస్సు బాగా కిందికి వంచి వేసుకుని ఉసూరుమని నిశ్వసించి విన్నవించాడు

'ఏమని మనవి చెయ్యను! ఆ బ్రహ్మచారులందరు అర్ధాకళ్ళతోనేసరిపెట్టుకుంటున్నారు!అందుచేత బాగా బ్రతిమాలుకొని అదుపులోపెట్టినా మాటిమాటికి ఇట్టే రెచ్చిపోతున్నారు! శాటి ఒకటి, ఉత్తరీయం ఒకటి ఎవరు తీశారోగాని ఎక్కడ కనబడడంలేదు! మిగిలినవారు ఆ నిందఅంతా సోమయాజిమీద పెట్టివేస్తున్నారు అతడు నే నే పాపము ఎరగను మొర్రో అని మొత్తుకొంటున్నాడు! ... '

రామానుజయతి అంతలోనే అర్థోక్తిలో అందు

కాని ఊహూరయుని విశ్వసించాడు:

'పట్టి కాటేంకానమేనా మన మిక్కడికి చేరు కొన్నది?....

యజ్ఞమూర్తికిక ఊపిరాడలేదు:

'ఇంతకీ పాపం వారిని అనవలసినదేమి ఉన్నది! కొంచెం సిరి సంపదలున్న భక్తులెవ్వరు మన మఠం వైపే రావడం మానుకొన్నారు! అందుచేత ఎంతగా ప్రయత్నించినా ఆ పూట గడవడమే గగనమయిపోతున్నది!'

రామానుజయతి ముఖతః తిరిగి ఒక సుదీర్ఘ నిశ్వాసం వెలువడింది:

'యజ్ఞమూర్తీ! ఐశ్వర్యవంతుల యెడల నీవెంతో అలక పెట్టుకొన్నట్టున్నావు! ఎన్నెన్ని విధాల ప్రయత్నించినా వారు సిరి సంపదలమీద పేరుకొన్న తమ విపరీత వ్యామోహం విడనాడుకోగలరా! ఎక్కడో సత్పురుషులుగాని ఐశ్వర్యం ఔదార్యంతో మేళవించదు! ఇంతకీ ఒకరి గోడు మనకేల? స్వామి స్వయంగా అనుగ్రహించిన భిక్షాపాత్రలున్నాయిగదా! మరి ఎందుకు నీకీ లేనిపోని ఆందోళన!'

ఆ ప్రశ్నతో యజ్ఞమూర్తి అట్టుడికిన ట్టుడికి పోయాడు! మరి భరించలేక దుస్సహ నైరాశ్యంతో నివేదించాడు:

'స్వామీ! భిక్షాపాత్రలమాట నాకు జ్ఞప్తికి రాక పోలేదు! కాని ఎన్నడులేనిది మఠాని కింతటి దుఃస్థితి తటస్థించినదే అని ఎంతో అల్లల్లాడిపోతున్నాను. కొంత కాలంనించి ఎంతగా ప్రయత్నించినా ఆదాయ వ్యయాల లెక్కలెక్క డమడిపడడంలేదు. ఏమి చెయ్యను!'

అయినా రామానుజుని పెదవులపై మార్మిక దరహాసితం మాత్రమే సాక్షాత్కరించింది:

'ఎందుకు నాయనా! నీకీ లేనిపోని మథన! అన్నిటికీ ఆ దేవరాజస్వామి ఉన్నారుగదా! ఎప్పుడు ఎడతెగని అనాసక్త దృష్టి అలవరుచుకో! అన్ని వాటంతట అవే నెరవేరుతూంటాయి! ఒకవేళ నెరవేరకపోయినా మనమిక చెయ్యగలిగినదేమిలేదు!. అన్నట్టు రంగనాయకుని మాట వినబడ్డట్టున్నది! అతడుగాని ఇక్కడికి వచ్చాడా?'

తమ ఇద్దరి మధ్య నడిచిన ప్రసంగం రామానుజునికి వినబడగలదని అత డూహించలేదు! అందువల్ల ఆ ప్రశ్న విని యజ్ఞమూర్తి రవంత నిర్ఘాంత పడ్డాడు:

'అవును! ఇప్పుడిప్పుడే కొన్ని కానుకలతో నా దగ్గిరికి వచ్చి అవి స్వీకరించవలసినదని వేడుకొన్నాడు. ఇటీవల అతని రాకపోకలవల్లనే మన కింతటి ఇబ్బంది కలుగుతున్నది! అయినా తీరా వచ్చిన తరవాత మరి కాదనలేక అవి స్వీకరించాము. కాని ఇక అతని సొమ్ము క్కరలేదని నిష్కర్షగా చెప్పివేశాను. మరి ఇక్కడ అడుగుపెట్టవద్దని కూడా గట్టిగా హెచ్చరించాను!'

ఆ ప్రత్యుత్తరం వినగానే రామానుజుని ముఖంపై దుస్సహ వ్యథారేఖ తాండవించింది:

'అయ్యయ్యో! ఎంతపని చేశావు! స్వామికి కానుక అర్పించవలెనని వచ్చిన వారిని కాదనడానికి మన మెవ్వరం నాయనా!'

తాను చేసిన పని ఆచార్యులకింతటి తీవ్ర మనస్తాపం కలిగించగలదని యజ్ఞమూర్తి ఒకింతయినా ఊహించి ఉండలేదు! అందుచేత ఆయన ముఖం వైపయినా కన్నెత్తి చూడలేక ఎంతో ఖిన్నుడై శిరస్సు వంచుకొన్నాడు. రామానుజు డంతలోనే తిరిగి ప్రశ్నించాడు:

'అయితే రంగనాయకుడు వెంటనే తిరిగి వెళ్ళిపోయినాడా!'

'లేదనుకొంటాను!'

అదే క్షణంలో కాటితో, ఉత్తరీయంతో ఒక బ్రహ్మచారి అక్కడికి వచ్చి వారిద్దరికి సవినయంగా నమస్కరించాడు. యజ్ఞమూర్తివైపు తిరిగి అవి రెండు పెరటిలో ఒకమూల దట్టంగా అలముకొన్న గుమ్మడిపాదులో దొరికినట్టు వెల్లడించాడు. గాలి కెగిరిపోయి లుంగలు చుట్టుకొని అక్కడ పడి ఉండవచ్చునని అందరు అనుకుంటున్నారని విన్నవించాడు. సెలవు తీసుకుని వాటితోపాటు తిరిగి వెళ్ళిపోయాడు.

యజ్ఞమూర్తి ముఖాన మరి కత్తి వాటువేసినా నెత్తురు చుక్కలేదు! ఆ భిన్న ధోరణి గమనించి ఆచార్య డార్ద్రస్వరంతో సమాశ్వాసించాడు:

'నాయనా! అనవసరంగా ఆత్రపడుతున్నావుగాని చిట్ట చివరికన్ని సవ్యంగానే సాగిపోతాయి. ఇంత మాత్రానికే ఆ బ్రహ్మచారులు తమలో తాము కలహించుకొన్నారు! నీకు తీరని మనోవ్యథ కలిగించారు!'

యజ్ఞమూర్తి కప్పటికి తన తప్పిదం పూర్తిగా తెలిసివచ్చింది. రవంతయినా ఓరిమి వహించలేని బ్రహ్మచారుల మూలాన, కానుక లర్పించవలెనని వచ్చిన రంగనాయకునిమీద విరుచుకుపడి మరి మఠంలో అడుగుపెట్టవద్దని గట్టిగా హెచ్చరించి అవమానించాడు! అతని మనస్సొక్కమారుగా శతధా వికలమయింది! మరి ఆ యాతన సహించలేక ఆచార్యుని కెదురుగా సాగిలపడి అస్పష్టస్వరంతో నివేదించాడు:

'ఎంతగా నిగ్రహం అవలంబించినా చిట్ట చివరికి నావల్ల పెద్ద అపరాధమే జరిగిపోయింది! ఇక ఈ మఠ నిర్వహణ నావల్లకాదు! నన్ను మన్నించి కరుణించి ఇది నాకంటె పెద్దల కెవ్వరికయినా అప్పగించండి! నా కిది పొత్తిగా తలకు మించిన పని! మరి నే నీ బరువు మోయలేను!'

దుస్సహమానసిక వ్యథతో యజ్ఞమూర్తి కంఠస్వరంలో రవంత గద్గదిక పొడకట్టింది. తిరిగి అలతివగపుతో రామానుజయతి అతనిని సమాశ్వాసించాడు:

'యజ్ఞమూర్తీ! ఈ భారమంతా స్వామి శిరస్సు మీద మోపిఉంటే నీ కింతటి మనోవ్యథ కలిగి ఉండదు! ఇంతకీ ఈ బరువంతా మోస్తున్నది ఆయనే కాని మనం కానేకాదు! ఇక ఎందుకు మనకీ లేనిపోని ఆరాటము!'

యజ్ఞమూర్తి మరి మాట్లాడలేదు! గభీర మౌనముద్రతో తిరిగి నమస్కరించి మిక్కిలి

ఆచార్యునితో వీడ్కోలు తీసుకోవాలని సంకల్పించుకొన్నాడు. కాని, ఆచార్యు డతని నంతటితో విడిచిపెట్టలేదు!

'నాయనా! నావల్ల మీ కందరికీ అడుగడుగునా ఎన్నెన్నో కష్టాలెదురవుతున్నట్టున్నాయి!'

అయినా యజ్ఞమూర్తి మౌన వైఖరిలో ప్రసన్నత గోచరించలేదు! ఎట్టకేల కెంతో అడకువతో దోసిలికట్టి విన్నవించుకొన్నాడు:

'ఎంత మాట! అజ్ఞుడను! నేను మీ క్షేమం విచారించుకోగలను! నా అసమర్థతవల్లనే నేటికి మన మఠానికింతటి అప్రతిష్ఠ కలిగినది! ఇప్పటికయినా కరుణించి నా కీ ఆందోళన తొలగించవలసినదని ప్రార్థన'

అయినా ఆచార్యుడు కేవలం గంభీర మౌనముద్ర వహించినట్టు గ్రహించి యజ్ఞమూర్తి మరి ప్రసంగించలేక అస్పష్టస్వరంతో వీడ్కొన్నాడు

వారిద్దరిమధ్యన సాగిన ప్రసంగం విని మఠాధిపతి ముఖవైఖరి పరిశీలించిన పిమ్మట రంగనాయకుని కెంతో కనువిప్పు కలిగింది! అంతలోనే అతడు దాశరధి కనుసన్నతో గదిలోపల ప్రవేశించి ఆచార్యునికి కినుము డించిన అడకువతో సాగిలపడి నమస్కరించి ప్రాణకాలం నిర్మల కారుణ్యంతో తొణికిసలాడుతున్న విశాలనేత్రాల వైపవలోకించి శిరస్సు వంచుకొన్నాడు అతని కా వెడద కనుదోయివైపు చూడగానే ఓరగా ఒరిగిన ఇంద్రధనుస్సులవంటి కనుబొమ్మల మధ్యభాగంతో వేగుజాక్కలవలె తళతళలాడుతున్న శ్రీ రంగశాయి సువిశాల విలోచనద్వయ ధావళ్యం తటాలున సాక్షాత్కరించింది! నేత్రాంతాలలో వేడి వేడి కన్నీటి బిందువు లొకటి

విశాలనేత్రాలు

రెండు పొటమరించాయి. 'అయ్యో! నా కీ ఆచార్యుల సాంగత్య భాగ్యం లభించదు కాబోలు!' అనుకొని ఉసూరుమని నిశ్వసించాడు

రామానుజ దాతని దైన్యధోరణి గమనించి తొణికిసలాడుతున్న ఆప్యాయతతో ఆర్ద్ర కంఠస్వరంతో సమాశ్వాసించాడు:

'నాయనా! యజ్ఞమూర్తి తొందరపడి నీ మనస్సెంతో నొప్పించినట్టున్నాడు! అయితే అతని మాటలేవి నీవు పాటించనక్కరలేదు! యథాప్రకారంగా ఇక్కడికి వస్తూ పోతూ ఉండవచ్చును!'

అయినా రంగనాయకు డామాత్రము వంచిన తల పైకెత్తలేదు;

'తమ దయ ఎంతటిదో నాకు తెలియకపోలేదు! కాని నా రాకపోకలవల్ల మఠాని కా పూట గడవడం కూడా గగనమయిపోతున్నట్టున్నది! నా జాతకమే అటువంటిది! నే నేమి చెయ్యను!'

రంగనాయకుని ముఖతః సుదీర్ఘ నిశ్వాసం వెలువడింది అదే క్షణంలో ఆచార్యుని అభిప్రాయం గ్రహించిన దాశరధి లోపల ప్రవేశించి స్వామిప్రసాదం రంగనాయకుని ముందుంచాడు అతడది స్వీకరించి తిరిగి ఆచార్యుని కెంతో అడకువతో సాష్టాంగ నమస్కృతి సమర్పించి వీడ్కొన్నాడు వీధిమలుపులో కనిపించినంతవరకు అతడు మాటి మాటికి రామానుజుని నేత్రాలవైపవలోకిస్తూనే ఉన్నాడు.

ఇంటిలో అడుగుపెట్టిన తరవాత హేమవైపు చూచి, 'ఇక ఈనాటితో మఠానికి నాకు ఋణం తీరిపోయింది' అన్నాడు ఆమె అదిరిపడింది!

'అదేమిటి? అలాగంటున్నారు? ఆచార్య లేమయినా ఇక అక్కడికి రావద్దని అన్నారా?'

'వారి నోట అటువంటి మాట ఎన్నడు వెలువడదు! కాని నే నక్కడికి వెళ్ళడం మఠాధిపతి కేమాత్రము ఇష్టంలేదు! అదీగాక మన రాకపోకలవల్ల వారికెంతో ఇబ్బంది కలుగుతున్నది. అనవసరంగా మన కెందుకీ అపనింద! ఇక నే నక్కడ అడుగుపెట్టదలుచుకోలేదు!'

వాస్తవాని కా పరిణామంవల్ల హేమసుందరి లోలోపల ఎంతో సంతోషించింది. కాని, దుస్సహ దైన్యంతో దిగాలుపడి కూర్చున్న అతని ముఖవైఖరి గమనించి రవంత ఓదార్చింది

'పోనీయండి! వారికంత ఇష్టం లేకపోయిన తరవాత మనమేమి చెయ్యగలము!, అయినా వారికి మనకీ సాపత్య మేమిటి? ఇంతకి ఆచార్యులేమి అనలేదుగదా! మనకదే పదివేలు!'

అయినా రంగనాయకుని ముఖవైఖరిలో రవంతయినా మార్పు కనబడలేదు! ఉసూరుమని నిశ్వసించి సాంగ్యఖం పెట్టుకొని కూర్చున్నాడు హేమ ఆ ధోరణి గమనించి నిలువునా నిర్ఘాంతపడి వల్లమాలిన మనస్తాపంతో లోలోపల సణుగుకొన్నది:

'మళ్ళీ ఏదోవిధంగా అక్కడికి వెళ్ళినా బాగుండును! ఈయన ధోరణి చూస్తే అప్పుడే మతిపోయినట్టున్నారు! అయ్యో! రాత! ఎందుకీ లేనిపోని యాతన!'

—ఇంకా ఉంది.

మనమూ–మన దేహస్థితి

23–వ పేజీ తరువాయి

పులోకి ఒకరకమయిన గొట్టం పంపి, దానిద్వారా సోడియం బైకార్బనేట్ కరిగిన నీళ్లను కడుపు లోపలికి పంపుతారు అది లోపలవున్న మ్యూకస్‌ను కరిగించి ఆ గొట్టంద్వారానే బయటికి వంపేస్తుంది. ఇది కొంచెం భయంకరంగానే ఉండవచ్చును. కాని ఈ వ్యాధి కింతకన్నా నిశ్చయమైన చికిత్సలేదు ఈ చికిత్సతో ఎన్ని సంవత్సరములుగానో ఉన్న అజీర్ణము, కడుపునొప్పి నివారింపబడవచ్చును.

విటమిన్ బి సముదాయం లోపించిన ఆహారమూ, పళ్లజబ్బులు, అందువల్ల ఆహారం బాగా నమలలేకపోవడం, దీర్ఘకాలం బాధించే క్రిమి జనితమయిన జ్వరములు, అంకురావస్థలోఉన్న క్షయవ్యాధీ, సాగాకు విపరీతంగా నమలడం, పీల్చడం, ఈ వ్యాధి రావడానికి కావలసిన మార్పులను ప్రారంభిస్తవి. ఆల్కహాలు పానీయములు వడని వారిలో వెంటనే ఈ ఇన్ఫ్లమేషనును కలిగిస్తుంది

ఈ వ్యాధిలో మలబద్ధకం సాధారణమై ఉంటుంది శరీరంలో క్రిమిదోష స్థావరములను (Septic Focci) నిర్మూలించడం, ఆహారం బాగా నమిలి మింగడం, ఆహారలోపములను సవరించుకోవడం, వేడిగాఉండే బిస్కట్లవంటి ఆహారం యిచ్చి, జఠర రసము స్యందనమును, లాలాజల స్యందనమును ప్రోత్సహించడం ఉపయోగకరమైన ప్రక్రియలు ఆహారానంతరం ఒక గంటసేపు రోగి విశ్రమించడం చాలా మంచిది

ఆల్కహాలుఉన్న పానీయములను పూర్తిగా విసర్జించాలి పొగత్రాగడం మానెయ్యాలి టీ త్రాగే అలవాటు ఉంటే, చిక్కగ కాయకుండా దుర్బలమైన 'టీ'ని తీసుకోవాలి, డికాషను అధికంగాఉన్న కాఫీ త్రాగరాదు సాలదీలు, పులిసిన ఆహారపదార్థములు, ఊరగాయలు, వేపుడు కూరలు వ్యాధి నివారణ అయ్యేవరకు మానెయ్యాలి. మైదా పిండిలో స్పినాష్—ఆకు కలిపి చేసిన పూరీలు చాలా ప్రయోజనకారులు

స్త్రాద్రోగం ఉన్నవారిలోనూ, ఈసాఫెగస్‌లో అటంకం ఉన్నవారిలోనూ కడుపు కడగడం పనికిరాదు. సోడియం బైకార్బనేట్ కరిగిన నీరుత్రాగి, కక్కు వేయవచ్చును పరగడుపున రెండు చెంచాలు తేనె తీసుకుంటే మలబద్ధకంపోయి కడుపులో మ్యూకస్‌పొర కాంతిస్తుంది మలబద్ధకానికి లిక్విడ్ పేరఫిన్ తీసుకోవచ్చును కాని ప్రేగులను ఇరిటేట్‌చేసే విరోచనౌషధములను తీసుకోకూడదు టాకాడయాస్టేజ్ పెప్సిన్ కాంపౌండు, ఎలిక్సిర్ యూపెప్టైన్ (లెమ్కాన్), ఆహారానంతరం తీసుకుంటే జీర్ణప్రక్రియ బాగుపడుతుంది ★

అనూరాధ

10—వ పేజీ తరువాయి

పెద్ద చదువు చదువుకోవాలని, పెద్ద ఉద్యోగం చెయ్యాలనీ ఆశించిన తన తండ్రిగారే— ఈరోజు తన భవిష్యత్తును మార్చాలని చూస్తున్నారు. ఏమో తన రాత అలా రాసిపెట్టి ఉందేమో!... అనూరాధ ఈ విషయమై మరేమీ చర్చించలేదు. కొంతకాలం తాను ప్రయత్నించటంలో తప్పేమీ లేదు. జయం పొందిందా— సరే. లేదా, ఇబ్బందేం లేదు!

ఈ విధంగా ఆమె జీవితం మలుపుతిరిగింది. ఆ మలుపును సార్థకం చేసుకోవాలని అనూరాధ ప్రయత్నించింది. కాని— ఎవరికీ సాధ్యంకానట్టే— ఆమెకూ సాధ్యంకాలేదు. అప్పుడు యల్. వి. రామారావు గారు 'పాండురంగ మహాత్మ్యం' చిత్రం నిర్మిస్తున్నారు. అనూరాధ తండ్రిగారు, రామారావుగారిని కలుసుకోగా— "చిత్రం పూర్తయిపోతున్నది. ఇప్పుడింక ఏం చెయ్యగలం?" అనా పర్వాలేదంటే, చిన్నపాత్ర ఉన్నది అన్నారు. ప్రథమంలో పెద్ద పాత్ర ఎట్లా వస్తుందనే ఉద్దేశంతో— రామారావుగారు ఇచ్చిన వేషన్ని వెయ్యటానికి ఆమె సిద్ధపడింది. రామారావుగారి ఆశీర్వాదంతో ఆమె ప్రథమంగా ఆ చిత్రంలో 'సక్కుబాయి'పాత్రను ధరించింది. తెరమీద తను కనిపించటానికి—ఈ పాత్ర సహాయపడిందే గాని— తన శక్తిసామర్థ్యాలను గాని, తను నటించగలనా లేదా అనే విషయాన్ని గాని— ఈ పాత్ర తేల్చలేదు. అంతమాత్రాన ఆమె నిరాశ పడనూలేదు.

ఆ తర్వాత అన్నపూర్ణావారి 'మాంగల్యబలం' చిత్రంలో నటించింది. ఆ చిత్రంలో రామారావు గారు ఆశీర్వదించినట్టే, ఈ చిత్రంలో నాగేశ్వర రావుగారూ ఆశీర్వదించారు. ఈ విధంగా ఆమెను అగ్రతారల ఆశీర్వాదాలూ, ప్రోత్సాహమూ లభించాయి.

'మాంగల్యబలం' చిత్రంతర్వాత అనూరాధకు చిత్రాల్లో నటించటంమీద మోజు కలిగింది. ఆ మోజుతోనే ఆమె, 'నటన'ను నేర్చుకోసాగింది. సంభాషణలు చెప్పే తీరూ మొదలైనవన్నీ అభ్యసించసాగింది. ఆ తర్వాత బి. ఏ. సుబ్బారావుగారు ఆమెను 'రాణీరత్నప్రభలో' ప్రవేశపెట్టారు. ఈ చిత్రంలో ఆమె కొండనాయకుని కూతురు పాత్రను ధరించింది. తర్వాతకూడా వారే, 'భీష్మ'లో గంగపాత్ర ఇచ్చి ప్రోత్సహించారు. ఈ పాత్రతో అనూరాధ 'మంచి నటి'గా కనిపించాలని సుబ్బారావుగారు బాగా శ్రద్ధ తీసుకుని— ఒకటికి రెండుసార్లుకూడా ఆమెచేత చక్కగా నటింపచేశారు. ఈ చిత్రం— విజయమయినతర్వాత, నిజంగానే ఆమెకు మంచి పేరు వచ్చింది.

అంతకుముందు ఆమె 'సీతారామకల్యాణం'లో ఆహల్యపాత్రనూ, 'అప్పగింతలు'లో సుబ్బులు పాత్రనూ కూడా ధరించింది. 'భీష్మ' చిత్రం చూసి, విఠలాచార్యగారు ఆమెకు 'మదనకామరాజు'లో మంచిపాత్రను ఇచ్చారు. ఆమె ఈ చిత్రంలో చక్కా సరిగా నటించింది.



[illegible]

ఫోటో: రూప.

"నాలో— ఈ ఉత్సాహం మొదట్లో లేకపోయినా ఇప్పుడుమాత్రం బాగానే ఉన్నది. చిత్రాల్లో రాణించగలనన్న ధైర్యంవచ్చింది. పట్టుదల, ఉత్సాహమూ ఉన్నవాళ్ళకు అసాధ్యంఅంటూ ఉండదని నా అభిప్రాయం. దానికితోడు పెద్ద ప్రోత్సాహం కూడా లభించాలి. నన్ను ప్రోత్సహించిన రామారావుగారిని, నాగేశ్వరరావుగారిని, బి. ఏ. సుబ్బారావుగారిని నే నెప్పుడూ తలుచుకుంటూనే ఉంటాను. వారికి ఎప్పుడూ కృతజ్ఞతలు తెల్పుకుంటూనే ఉంటాను" అన్నది అనూరాధ.

అనూరాధ ఇప్పుడుకూడా హిందీ చిత్రాలను విరివిగానే చూస్తున్నది. సాహిత్యాభిలాషఉన్న అమ్మాయి కాబట్టి, శరత్‌సాహిత్యాన్ని రవీంద్ర సాహిత్యాన్ని ఆకళింపు చేసుకొన్నది. తెలుగు, తమిళ హిందీ భాషలు స్పష్టంగా వచ్చును.

ఇప్పుడు అనూరాధ, బి. ఏ. సుబ్బారావుగారి సాంఘిక చిత్రంలోనూ, విఠలాచార్యగారి తర్వాతి చిత్రంలోనూ ప్రముఖ పాత్రలు ధరిస్తున్నది.

—సుకుమార్

తెలుగు చిత్రవార్తలు

భానుమతితో మరో సాంఘిక చిత్రం

అనురూప పిక్చర్స్ అనే సంస్థ ఇంకా పేరు పెట్టని తమ తొలి సాంఘిక చిత్రానికి ఈనెల 14 వ తారీఖున భానుమతి పాడిన పాట నొకదానిని రికార్డు చేశారు. దీనికి రచన మల్లాది; సంగీతం: శ్రీ పెండ్యాల. రామినీడు దర్శకత్వం వహించబోయే ఈ చిత్రం బహుశా ఈనెలాఖరుకు విజయా—వాహినీలలో సెట్సుకు వెళ్ళవచ్చును. భానుమతి గాక, గుమ్మడి, రేలంగి, జానకి, గిరిజ మున్నగు వారిందులో నటించగలరని తెలుస్తోంది. హీరోగా ఎవరు వేసేది తెలియదు. శ్రీ మల్లాది పాటలు, ఆత్రేయ మాటలు రాస్తున్నారు.

రాజ్యం పిక్చర్స్ చిత్రంలో పహిల్వాన్ గోపాలరావు

రాజ్యం పిక్చర్స్‌వారి పౌరాణికచిత్రం నర్తనశాల, రికార్డింగ్ ప్రారంభమైంది. ఈ చిత్రంలో "ఇండియన్ హెర్క్యులస్", "ఇండియన్ టార్జాన్" పేరుపొందిన దండమూడి రాజగోపాల్‌ను భీముడుగా బుక్‌చేశారు. రామారావు—అర్జునుడు. సావిత్రి—సైరంధ్రి. రంగారావు — కీచకుడు. గుమ్మడి—ధర్మరాజు. దర్శకత్వం —కమలాకర. మాటలు—సముద్రాల (సీనియర్) సంగీతం— సుసర్ల. కెమెరా—రహ్మాన్.

"రాజాధిరాజు కథ"

యం. జి. ఆర్., పద్మిని, నంబియార్, వీరప్ప నటించిన ఈ సైడ్ చిత్రం కావ్యశ్రీ పిక్చర్స్‌వారు తెలుగులో నిర్మిస్తున్నారు. ఇటీవల జయంతి స్టూడియోలో పాటలు యావత్తూ రికార్డు చేశారు. పి. బి. శ్రీనివాస్, మాధవపెద్ది సత్యం, పిఠాపురం నాగేశ్వరరావు, జానకి, ఏ. పి. కోమల, వైదేహి, ఎల్. ఆర్. ఈశ్వరి ప్రభృతులు పాడిన ఈ పాటలకు శ్రీ కె. వి. మహాదేవన్, 'టి. ఏ. కళ్యాణం' బాణీలు కూర్చారు. 'రాజశ్రీ', 'ముళుకుట్ల' పాటలు వ్రాశారు. 'అనిసెట్టి' మాటలు వ్రాస్తున్నారు. ఈ చిత్రాన్ని నవంబరు ఆఖరివారంలో విడుదల చేయాలని నిర్మాతలు సన్నాహాలు జరిపిస్తున్నారు.

"శ్రీ సామ్రాజ్యం"

పురుషోత్తము పిక్చర్సు సమర్పించు మహా



'మదన కామరాజు'లో కథలో కాంతారావు

స్తుత జానపదచిత్రం "స్త్రీ సామ్రాజ్యం" డిశంబరునెల విశాలాంధ్రంతటా విడుదలవుతుంది.

అంజలీదేవి, మాధురీదేవి, మనోహర్, నరసింహ భారతి, రామ్‌సింగ్ మున్నగు తారాగణంఅంతా నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు: కె. వేంబు; నిర్మాతలు : వి. పురుషోత్తం; కెమెరా: ఎం. ఎ. రహమాన్; సంగీతం: డి. బాబురావు; నిర్వహణ;

తెనుగు చిత్రవార్తలు

కూర్పు: జి. యస్. కృష్ణమూర్తి; మాటలు: కె. వి. ఆర్. ఆచార్య, ప్రసాద్; పాటలు: బి. ఎన్. చారి, కె. వసంతరావు, కోట సత్యరంగయ్యశాస్త్రి; ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: డి. ప్రేమానంద్.

రవీంద్ర ఆర్టు ప్రొడక్షన్స్ ప్రొడక్షన్ నెం. 1

రికార్డింగ్ అరుణాచలం స్టుడియోలో జరిగింది. ఈ ఉత్సవానికి నాజీ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటర్సు శ్రీ కాకర్ల వెంకటేశ్వరరావు, శ్రీ ఆంజనేయులుగార్లు, శ్రీ నందమూరి త్రివిక్రమరావు, శ్రీమతి సావిత్రీ గణేశన్, శ్రీ సి. నారాయణరెడ్డి, శ్రీ వార్ల చిరంజీవి, శ్రీ పి. గంగాధరరావు, శ్రీ జగపతి పిక్చర్సు రాజేంద్రప్రసాద్‌గార్లు హాజరైనారు.

పాట పాడినవారు : శ్రీమతి సుశీల.
పాట వ్రాసినవారు : సి. నారాయణరెడ్డి.
దర్శకుడు : శ్రీ వి. మధుసూదనరావు.
రచయిత : శ్రీ వార్ల చిరంజీవి.

కెమెరా : శ్రీ పి. నాగేశ్వరరావు; సంగీతం : శ్రీ టి. చలపతిరావు; కళ : శ్రీ ఎస్. వి. కృష్ణారావు; ఎడిటర్ : శ్రీ సంజీవి; నిర్మాతలు : శ్రీ డి. వి. రెడ్డి, శ్రీ శివమ్మారెడ్డి కృష్ణమూర్తి. షూటింగ్ వాహినీ స్టూడియోలో జరుగును.

అనురాగం

శివరంజని పిక్చర్సు సమర్పించు "అనురాగం" చిత్రం డిశంబరునెలలో సెట్లమీది కెక్కేందుకు సర్వ సన్నాహాలతో సిద్ధమవుతోంది. టి. ఎస్. రామారావు దర్శకత్వంతో నవ్య పోకడలతో రూపొందనున్న ఈ చిత్రంలో జమున, జగ్గయ్య, రమణారెడ్డి, గుమ్మడి, సి. ఎస్. ఆర్., చదలవాడ, పద్మనాభం, మీనాకుమారి, హేమలత, నటశ్రీ మున్నగువారు ప్రధాన పాత్రలు నిర్వహిస్తున్నారు. రచన: పినిసెట్టి; సంగీతం : డి. బాబురావు. అసిస్టెంట్ డైరెక్టర్: ఆలపాటి.

మహాభారతము

పేరుమోసిన తారాగణం అంతా నటించిన సువర్ణ పతాకంవారి "మహాభారతము" అతిత్వరలో ఆంధ్ర దేశమంతటా విడుదలయ్యేందుకు సిద్ధంగా ఉన్నది. నిర్మాత : తుమ్మల రామారావు. రచన: శ్రీశ్రీ.

'భక్త రామదాసు'

వి. ఎన్. ఫిలింస్‌వారు నిర్మించు "భక్త రామదాసు" చిత్రం ఈనెల 19వ తేదీన సెట్‌మీది కెక్కింది. ఈ చిత్రం వాహినీ స్టూడియోలో షూటింగ్ శరవేగంతో సాగుతోంది. నిర్మాత దర్శకుడు : చిత్తూరు వి. నాగయ్య. ప్రముఖ తారాగణం అంతా ప్రధాన పాత్రలు ధరిస్తున్న ఈ చిత్రం త్వరలోనే విడుదల కాగలదు. ★



ఆర్. ఆర్. పిక్చర్సు రాధ

కలసినంత అవసరం ఏమొచ్చిందని ? కలిసిన తర్వాత, తీసుకున్నాక, ఎందుకు ? అని ప్రశ్నించటం బావుండదు కదూ ?

మా ప్రయాణం వాయిదా పడింది రేపు వెడతామో, ఎల్లుండి వెడతామో తెలీదు నిన్ను మరోసారి చూడాలని ఎంతో ఆశగా ఉంది కానీ అది జరిగే పని కాదు అన్యథా భావించకు అది నా ఇష్టంపై ఆధారపడి లేదు.

నిన్ను ఒంటరిగా కలుసుకుని ఎన్నో విషయాలు చెప్పాలని కోరికగా ఉంది, కానీ చెప్పలేను. అందుకే ఈ కాగితంపై వ్రాస్తున్నాను.

నీ విషయాలన్నీ నాకు స్పష్టంగా తెలుసు గానీ, నన్ను గూర్చి నీ కేమీ తెలియదు మా దాంపత్యం ఎంతో ఆనందమయమై సుఖంగా ఉందనుకుంటున్నావు కదూ? నా భర్తవల్ల, నా బిడ్డలవల్ల నా కెంతో సంతృప్తి, ఆనందం కల్గుతుం దనుకుంటున్నావు కదూ ? స్త్రీ కోరుకునే సకల సౌఖ్యాలు, ప్రేమ నేను పొందుతున్నా ననుకుంటున్నావేమో.

నిర్మలా ! మతి భ్రమించి, తాను చేసేవి తెలియక యితరులను కష్టపెడితే వారిని క్షమించవచ్చు అజ్ఞాతంగా చేస్తున్న తప్పులను తప్పు లనలేము అవి వారికి తెలియకుండా మనసు పరిలేక చేస్తున్న పనులు నీమీద, తలిదండ్రులమీద, చెల్లిమీద, బిడ్డలమీద ఎంత మమకారం ఉన్నా, తనకు తెలియకుండానే మీకు బాధ కల్గిస్తే అది వారి తప్పు .... కాదుగదా—

ఐతే నిర్మలా ? అన్నీ సలక్షణంగా ఉండి, బుద్ధి స్థిమితంగా ఉండి, తనను నమ్ముకున్న భార్యా బిడ్డలను, తలిదండ్రులను మోసగించి జీవితాన్ని గడిపే రాక్షస కఠిన హృదయులను క్షమించగలమా ? తనవారికి కావలసింది డబ్బు కానీ, తను కాదు అనే భావనను గల్గి, దా న్ననుసరిస్తున్న వ్యక్తికి హృదయం ఉందంటావా ? భార్య, బిడ్డలు తన స్వేచ్ఛకు, ఐహిక సుఖాలకు అటంకాలని భావించేవాళ్లను ఏమనగలం ?

భర్త ప్రేమకు దూరమై ఎన్ని సుఖాలున్నా ఏంలాభం ? అన్నీ ఉండి, అది లేని స్త్రీ బ్రతుకూ ఒక బ్రతుకేనా ? న్యాయాన్యాయ విచక్షణా జ్ఞానం గల్గి దాన్ని ఉపయోగించుకునే శక్తి ఉన్నా దాన్ని లెక్కచేయకుండా మమ్మల్ని హింసిస్తుంటే సహించి ఊరుకోవాలా నిర్మలా ?

అందుకే అనుకుంటాను నాకంటే నీ బ్రతుకే వేయి రెట్లు మెరుగని నామీద ఆగ్రహపడకు పూర్తిగా ఆలోచించుకో

నీ జీవితం సుఖశాంతులతో నిండిఉండాలని సర్వదా భగవంతుని ప్రార్థిస్తున్నాను

అసలు విషయం నిగూఢంగా ఉంచాలని ప్రయత్నించాను, కాని నీకన్నా నాకు ఆప్తు లెవరున్నారు ?

నిర్మలా ! నా భర్తకు నే నవసరంలేదు. ఈవేళ మధ్యాహ్నం బండికి ఇంటికి వెళ్ళిపోతున్నాను

ఎప్పుడూ నీ శ్రేయస్సు కోరే,
లీల—సిన్ని

లోపల ఎంత కుళ్ళు, దుర్మార్గత ఉన్నా, బాహ్యానికెంత నిర్మలంగా అగుపిస్తారు ? ఒక్క రాత్రితో

బంగారు పంజరం

8-వ పేజీ తరువాయి

ఒక స్త్రీ జీవితమే అంధకారమయం అయిపోయింది వారిని గూర్చి ఎంత సంతోషించింది ? లీల—భర్త అంత దుర్మార్గుడా ? ఇంత అవినీతిని, దుర్మార్గతను, కఠినత్వాన్ని సంఘం ఎలా సహించి ఊరుకోగల్గుతుంది ? వైవాహిక జీవితంవల్ల ఆమెకు లభించిన సుఖం కంటే దుఃఖమే మిన్నుముడుతోంది .... ఛీ. .. ఛీ ..... ఎంత దుర్మార్గుడు!

నిర్మల హృదయం విచారంతో బరువెక్కింది. దిగులుగా కూచుని ఏమేమో ఆలోచిస్తోంది.

మాలతి వదినె వాలకం చూచి గ్రహించింది దగ్గరగా వెళ్ళి భుజంమీద చేయివేసి అంది "వదినా! రాజ్ కు బడికి టైం అయింది భోజనంపెట్టి టిఫిన్ యివ్వవూ ?"

నిర్మలకు గుర్తొచ్చింది. చటుక్కున లేచి వెళ్ళిపోయింది. టేబిల్‌మీది ఉత్తరం గాలికి రెపరెపలాడుతోంది. మాలతి దాన్నందుకుని చదవకుండానే ముక్కలు ముక్కలుగా చేసి ఆఫీసుగదిలోని చెత్తబుట్టలో పడేసి నిర్మల దగ్గర కెళ్ళింది

"అదేమయ్యా భీమారావు! నువ్వు పహిల్వానువి కదా... ఆ బక్కపాటి మనిషిని చూసి అలా పారిపోతున్నావు?"

"అతను బక్కపాటివాడా? నీ మొహం... అతనే భీమా ఏజంటు రామారావ్ తెలుసా?"

ఎమ్. రాజా, (ఆర్కోణం)

నిర్మల ఎప్పటిలాగానే తన పనుల్లో మునిగిపోయింది బాబును, పాపను గేటుదాక సాగనంపి టాటా చెప్పింది.

మెట్లు ఎక్కుతూనే ఉంది గేట్లో కారు చప్పుడైతే వెనుదిరిగి చూచింది. టాక్సీ వచ్చి ఆగింది వసుధ—తండ్రి, మరిద్దరు వ్యక్తు లందులోనుంచి దిగారు. నిర్మల వారికి నమస్కరించింది.

"ఏమ్మా—బావున్నారా ? బావగారున్నారా ?" అంటూ ఆయన మెట్లెక్కారు

తమ క్షేమం తెల్పాక అందర్నీ లోపలికి తీసుకువెళ్ళింది సిన్ని, వసుధ అంతా క్షేమమా అని ప్రశ్నించింది

"ఆఁ . ఆఁ . అంతా క్షేమమే" అంటూ కూచున్నారు.

బావమరిదిగారొచ్చారని తెలియగానే రాజారావుగారు, సావిత్రమ్మ గబగబ వచ్చారు. కుశల ప్రశ్న లనంతరం ఆయన తనతో వచ్చిన వారిని పరిచయంచేస్తూ అన్నారు: "వసుధ అత్త, మామగార్లు"

"ఓహో" అంటూ నమస్కరించారు.

"ఇలా చెప్పకుండా వచ్చేశారే .. ఎప్పుడు బయలుదేరా రేమిటి ?"

"హౌరామెయిలో వచ్చాము. వ్రాయటానికి వ్యవధి ఏదీ."

"ఏమంత తొందరపనేమిటి ?" అంది సావిత్రమ్మ

ఆయన వియ్యంకులవైపు క్షణం చూచి అన్నాడు "వసుధ విషయంలో మీ సాయంకోసం వచ్చాము"

"అదేమిటి ?" అన్నారు రాజారావుగారు విస్తుపోయి.

సావిత్రమ్మ రెడ్డిగారి భార్యవైపు వింతగా చూచింది. ఇంతలో ఆమె అంది:

"మా కోడలు వసుధ ప్రవర్తన ఏమీ బాగు లేదండీ ఏదో పెళ్ళయింది. అయిందాన్ని కాదనటానికి లేదయ్యె వచ్చింది పోనీలే ఏ పిల్లయితే నేమని ఎంతో ప్రేమగా పెద్ద కోడలిని చూచినలాగే దీన్నికూడ చూచేవాళ్ళం. వచ్చీ రాకముందే వేరే వంట మొదలెట్టింది. మన పిల్ల కాదు కదా, మడి మాన్యం, అంటూ ఉంటుంది కదా అని ఊరుకున్నాము. అంతటితో ఆగక ప్రతిదీ వేరుచెయ్యటం మొదలుపెట్టింది అప్పటికి ఏమీ అనకుండా ఊరుకున్నాము వంటచేసి తినేదాక ఆ ఛాయలకు మేము పోటానికి వీలులేదు. పండుగలు వస్తే ఇంతింత హడావిడి కాదు అందరూ కలిసి భోంచెయ్యటానికి లేదు భర్తదగ్గర లేచి అంటు, మడి మమ్మల్ని చూస్తే ఎక్కడినుంచి వస్తుందో ? చదువుకున్న పిల్ల కదా, ఈ ఆచారాలు అవీ ఉండవనుకున్నాము, కానీ మా ఉప్పు తింటూ మమ్మల్ని హీనంగా చూస్తుంటే ఎలా ఊరుకుని ఉంటాం చెప్పండి ?

వాడేమో ఇటు మమ్మల్ని కాదనలేడు; అటు భార్యమాట జవదాటలేడు. పిల్లలు లేరని పూజలు, పునస్కారాలు ఎక్కువైనై. మేమంటే గిట్టదు. మేము ఆ ఇంట్లో తిరుగుతుంటే పూజకు భంగమట అంతే కాదండీ! ఆ పూజలు చేసేప్పుడు భర్తను కూడ లెక్కచెయ్యదు వాడు చూస్తుంటే భోంచెయ్యదు అసలు పూజామందిరంలోకి వాడు వెళ్ళకూడదు. వంటింట్లో వాడికి వడ్డించదు. మేమసలు కనపడటానికే వీలులేదు. కొప్పడితే పెద్ద రాద్ధాంతం చేస్తుంది. గౌరవంగా ఇంటిగుట్టు రచ్చకెక్కకుండా కాపాడుకొస్తున్నాము.

మొన్న రాత్రి హఠాత్తుగా వచ్చి మమ్మల్ని అక్కడ ఉండకుండా వెళ్ళిపొమ్మంది ఆ ఇంట్లో ఆమెది చిల్లికానీ కూడ లేదు అంతటి ధైర్యం ఎక్కడినుంచి వచ్చిందో! నాకు కోపం భగ్గుమంది. వెళ్ళమనగానే నోరు మూసుకుని పోతామనుకుంది కాబోలు చెడాబడా తిట్టాను కాస్త తల వంచింది పోనీ మేమైన వేరే ఇల్లు చూచుకుని వేరే కాపురం పెడతాము. మాకు ఆస్తి పంచివ్వండి అంది .... చూచారా! దానికెంత అహంకారమో ! ఏం చూచుకుని యిలా మిట్టిపడుతుందో ?

ఆస్తి సంగతటుంచి, ఇప్పుడే వేరే కాపురం పెట్టండి అన్నాము. మావాడు ముందే ఇల్లు

H. M. V. వారి
"షెర్పా"

నాణ్యమైన 4 Speed
"రికార్డు ప్లేయర్స్"

AC మరియు బ్యాటరీలలో లభించును
వెల AC రు.215/-; బ్యాటరీ రు.185
(ఎక్సైజ్, స్థానిక పన్నులు అదనం)
మావద్ద L. P & E P ఇండియన్/ఇంటర్నేషనల్ గ్రామఫోను రికార్డులు లభించును

మాధవ & కో,
పార్కురోడ్ _ విజయవాడ.1

ఐటెక్స్



(కాటుక)
శాస్త్రీయంగా తయారైనది
అరవింద్
బింది
కుంకుమ చాదు
6 ఆకర్షణీయమైన రంగులలో లభించుచున్నవి

అరవింద్ లేబరేటరీస్
పి. బి. 1415, మద్రాసు-17.

తెలంగాణా జిల్లాలకూ హైదరాబాదుకూ మినహా ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు:
ప్రగతి ఏజెన్సీస్,
పులిపాటివారి వీధి, విజయవాడ-1.

మంచి పుస్తకాలు


జీవిత రహస్యాలు - మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:- ... రూ 3-50
యువతి - స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు ... రూ 3 50
సంతానము - గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు ... రూ 3 50
అమ్మకపు రహస్యాలు - వ్యాపారంలో లక్షలు సంపాదించే అనేక కొత్తదారులు. రూ. 6-00
ఉద్యోగదర్శిని - మనదేశంలోని అన్నిరకాల ఉద్యోగాలు, అర్హతలు, పొందే మార్గాలు రూ.6-00
ఆత్మజ్ఞానము - శరీరానంతరం ఆత్మను గురించిన నవీన శాస్త్ర పరిశోధనలు రూ 2-50
పోష్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే వి పి పోస్టుద్వారా మీఇంటికి పంపబడును

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, ఆంధ్ర

మంచి రహస్యం

గ్లోరియా ద్రవాన్ని, మీ ముఖానికి రుద్ది తుడిచినంతలో అద్భుతమైన కాంతిని, మంచి అందాన్ని వెంటనే తెచ్చును, ముఖంలో ముదిరూపును పోగొట్టి చక్కని లేతదనాన్ని తెచ్చును ఎండకుపట్టే నలుపును, మొటిమలను నిశ్చయంగా పోగొట్టును వెల రూ. 1-75 అన్ని షాపుల్లో దొరుకును.
JANITA PRODUCTS, ELURU A.P.

నేడు-ఒక క్రొత్త విషయాన్ని కనిపెట్టండి!



క్రొత్త

'హేజ్‌లైన్' కోల్డ్ క్రీమ్

"హేజ్‌లైన్' కోల్డ్ క్రీమ్ మీ చర్మాన్ని చక్కగా పరిశుభ్రంచేస్తుంది....మురికి, మేకప్, మృత కణాలు-లేశమైనా మిగలకుండా తొలిగించివేస్తుంది...మొటిమలు మొదలైనవి రాకుండానే వాటిని ఆపివేస్తుంది। దానిలోని గుణకారి నూనెలు మీ చర్మాన్ని పటిష్ఠంగా, యవ్వనంగా వుంచి, మీ ఛాయకు కాంతినిస్తాయి. మెత్తగా, మృదువుగా, తేటగావుండే చర్మం కోసము, ప్రతిరోజూ రాత్రి, మీ మొఖాన్ని 'హేజ్‌లైన్' కోల్డ్‌క్రీమ్‌తో పరిశుభ్రంచేసుకొనండి. ప్రతి ఉదయం మొఖం కడుక్కొన్నాక "'హేజ్‌లైన్' స్నో" రాసుకొనండి. దీనిమీద పౌడరు చక్కగా అంటడమే కాక మీ చర్మాన్ని సంరక్షిస్తుంది.

హేజ్‌లైన్ కోల్డ్ క్రీమ్
బరోస్ వెల్‌కం ఉత్పత్తి

చూచినట్లున్నాడు. వెంటనే వెళ్లిపోయారు. చిన్నకొడుకు కదా, వెళ్లిపోతుంటే బలవంతాన ఆపుచేస్తారు, లేదా నెల కింత అని యిస్తారనుకుంది కాబోలు నెలంజా లెలా గడుపుకున్నారో! కాని, మేము మాత్రం గప్‌చిప్‌గా ఊరుకున్నాము మా డబ్బు కావలసిసొచ్చింది కానీ, మేం పనికిరాలేదు. మావాడికి నిజంగా డబ్బు కావలసివస్తే ముందు భార్యను అదుపులో ఉంచుకొని వస్తే, మహదానందంగా స్వీకరిస్తాము. కాని ఇలాగయితే దూరంగా ఉండటమే మంచిది

మీ అమ్మాయిని మేము తరిమేశా మనుకోకండి మాకున్నదీ యిద్దరబ్బాయిలు వాళ్ల సుఖమే మేము కోరేది. ఇన్నేళ్లగా మీరు మీ అమ్మాయికి ఆర్థికంగా ఏ సాయం చేయలేదు కట్న కానుకలు కూడ యివ్వలేదు మా కవేమీ వద్దు కానీ, మీ పిల్ల వలన మా అబ్బాయి మాకు దూరమయ్యాడు మా యిద్దరికీ వాడంటే రెండో ప్రాణం అనుకోండి. భార్య పంతంమీద వాడు మా దగ్గరకు రాడు—అందుకని మీరు పెద్దలంతా కలిసి మీ అమ్మాయికి కనువిప్పు కల్గించాలి లేదా మొండితనం చేస్తే మీ అమ్మాయి కివ్వవలసిన డబ్బు ఎంతైనా సరే యిస్తే మావాడు సుఖిస్తాడు ."

ఈ పెళ్లి పెద్దల యిష్టానుసారం జరిగిందికాదు కదా ?—అందుకని కనీసం వాళ్లిద్దరైనా సుఖంగా మన పెద్దవాళ్ల బాధలేకుండా స్వతంత్రంగా జీవిస్తే మనకు సంతోషం, కానీ . . చేసుకున్నారు. బాధలు అనుభవించనీ అని మౌనం దాల్చలేము . . . మా ప్రేమ అలాంటిది. ఇంతకాలం మీ అమ్మాయి కేమి లోటు రానివ్వలేదు. అందుకని మీరుకూడ నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు మానుంచి దూరమయ్యారు ఇప్పుడైన వారి బాధ్యత మీరు స్వీకరించాలి మేము నెళ్లామా లొంగిపోయామనీ, మరీ విజృంభిస్తే మాకు చాల కష్టం" అని రెడ్డిగారన్నారు

వసుధ విషయం వారి కప్పుడప్పుడు చూచాయగా తెలుస్తున్నా, మరీ ఇంత మితిమీరి అత్తమామలను కష్టపెడుతుందనుకోలేదు పాపం ఎంతగా కుమిలిపోతున్నారు ! ఎంతైనా, కన్న కొడుకు—పంతాలకు పోతే నాశనమే కదా ! వసుధ యిలా ఎలా తయారైంది . ... సావిత్రమ్మ ఆలోచిస్తోంది . గబుక్కున ఏదో తలంపు వచ్చి ఒళ్లు జలదరించింది "అమ్మయ్యో—ఇంకా నయం, నా కోడలు కాలేదు " అనుకుంది

"వసుధ వ్రాసింది బావా! మీ చెల్లి ఇవన్నీ నమ్మదని నాకు తెలుసు వెంటనే వసుధ దగ్గర కెళ్లాను తర్వాత అక్కగారు, బావగారు ఉంటే మాట్లాడుదామని వెళ్తే, వా రిక్క డున్నారని తెలిసి వచ్చాను స్టేషన్ నించి తిన్నగా వారింటికెళ్లి-తీసుకొచ్చాను .. వసుధ మొండితనం నాకు తెలుసు . మీ చెల్లికి అంతా అర్థం అయ్యేలా చెప్పి, వసుధకు యివ్వవలసినవి వచ్చి, అంతేకాకుండా తిరిగి అత్తగారింట్లోనే పెద్దకోడలు లాగానే ఉండాలని తెలియజెప్పాలి ఆమె ఇంకా ఈ పెళ్లి విషయం దిగులుపడూతనే ఉంది. ఇన్నేళ్లయ్యాయి కదా ? మర్చిపోయి, రాకపోకలు ఉంటే ఎంత బావుండేది.

బంగారు పంజరం

మేము వసుధను చూచి వచ్చాము కానీ, వసుధ పెళ్లయ్యాక ఇంతవరకు రానేలేదు మీ చెల్లి అందు కంగీకరించటంలేదు "

"వదినె ఎప్పుడూ ఇంతే" అంది సావిత్రమ్మ బాహ్యంగా అంది. కాని ఆమె హృదయంలో మాత్రం వసుధ విషయం కోపం ఇంకా ఉంది. తన కూతురే కాని అలా పెళ్లాడిఉంటే తను కూడ వదినలాగేనే క్షమించేది కాదు సంవత్సరాలుగా వస్తున్న సాంప్రదాయం, గౌరవం, మంట గలిసినట్లుంటే వసుధను క్షమించటం సామాన్య విషయం కాదు

ఆమె సావిత్రమ్మ వైపు "మీ దెంతటి విశాల హృదయం" అన్నట్లుగా చూచింది

సావిత్రమ్మ కాసేపాగి అంది "వదిన మా మాట వింటుందో" లేదో .....

"మీకు తెలుసుగా? మా కోడలు కావలసింది... "

"తప్పిపోయిందే మంచిదైంది కదండీ. మా అన్నయ్యగారు చెప్పారు మీ కోడలెంత బుద్ధిమంతు

గృహిణి : ఏమోయ్! ఈ పాలు ఖాత్రిగా నీళ్ళలా పోస్తున్నా వేం?

పాలవాడు : వానాకాలం కదండీ! ఈ వానలు తగ్గేవరకూ ఇల్లాగే ఉంటాయండి!

కె. రంగారావు (మద్రాసు)

రాలో . చూస్తూనే తెలీదుటండీ టాక్సీ దిగుతుండగానే ఎదురొచ్చి ఎంత వినయంగా నమస్కరించిందో .. అదృష్టవంతులు . భగవంతుడు మీకు మేలు చేశాడు లేకపోతే యీ చండికతో వేగలేక పోయేవారు "

సావిత్రమ్మ పేలవంగా నవ్వింది "నిర్మలకు భగవంతు డలా రాసిపెట్టాడు ఆ బిడ్డకు సంతోషమే దూరమైంది "

"ప్చ్" అందామె "మీ అబ్బాయికి బాగవదాండీ"

"ఏమో—తెలీదు బాగయినా నెల, నెలన్నరే .. తర్వాత "

మగవాళ్ళు ముగ్గురు మాట్లాడుకుంటున్నారు ఆడవాళ్లిద్దరూ లోపలి కెళ్లారు మాలతి, నిర్మల మేడమీది కెళ్తున్న వాళ్లిద్దర్నీ చూచి, వెనక్కి పిల్చారు ఆమెకు ఇల్లంతా చూపించారు నిర్మల వీణ వాయిస్తుంటే మాలతి శ్రావ్యమైన కంఠాన్నెత్తి పాట పాడింది ఆమె కా వాతావరణం హాయి గొల్పింది. వాళ్లని విడిచి పోవటానికి మనసొప్పలేదు

కాఫీలు త్రాగారు బైటనుంచి పిలుపొచ్చింది సెలవు తీసుకుని వెళ్లిపోయారు వసుధ—తండ్రి మాత్రం ఉండిపోయారు

వాళ్లు నలా పోనిచ్చి సావిత్రమ్మ అంది 'అన్నయ్యా వసుధ అంతలో మారిపోయిందా ?"

"అవునమ్మా, నేనే నమ్మలేకపోయాను. మొండితనం ఎక్కువైంది తలబిరుసుతనం . పంతం మీ యింటికి కూడ రాను . ఇలాగే బ్రతుకుతాము . ఏ ఉద్యోగం దొరకదా? అంటుంది .. పాపం రెడ్డిగారి భార్య చాలసేపు ఏడ్చింది . వాళ్ళు చాల మంచివారు అంతా ఎందుకు? వసుధ నడిగితే, అంతా తనే చెబుతుంది . . . నమ్మక పోవటానికి పరాయివాళ్ల ద్వారా వింటే కదా ?"

"అసలు అలా ఎందుకు మారిం దంటారు ?"

"ఏమో—పెద్దకోడలు హీనంగా మాట్లాడేదట అందుకని వేరే కాపురం పెట్టారట "

"మరి ఎప్పుడూ లేంది ఈ మడి, పూజలు ఎక్కడివిట ?" సావిత్రమ్మ చిరుగా నవ్వుతూ అంది

"ఆడపిల్లలు, కాస్త ఏళ్లు పైబడగానే ముసలాళ్లయినలా అనుకుని ఆధ్యాత్మికచింత మొదలెడతారు" అన్నా డాయన నవ్వుతూ

"అదేం తప్పుగాదే" అన్నారు రాజారావుగారు.

"తప్పని నే ననలేదు కానీ వసుధ భక్తిలోకి దిగి, తన ధర్మాన్ని విస్మరించటం తప్పంటాను."

"ఐనా మావయ్యా! వసుధ ఎన్ని పూజలైనా చేయనియ్ గానీ—అలా పెద్దవాళ్లను బాధించటం న్యాయంకాదు. తన పవిత్రతను గొప్పగా భావించి అది నిలుపుకోవాలని తలంచిఉంటే ఆ పనీ పెండ్లి చేసుకుని ఉండకూడదు. భర్త కావలసి వచ్చింది కానీ, వారి తలిదండ్రులు కానివా రయ్యారు తనకు. భర్త వేరేవా డెప్పుడయ్యాడో అప్పుడే ఆమె అందరిలో ఒకరిలా మెలగాలి కాని, వారింట్లో ఉంటూ, వాళ్లని నీచంగా చూస్తే, అందులో ఈ కాలంలో ఎవరు సహిస్తారు ? పెళ్లి చేసుకోకముందే ఇవన్నీ ఆలోచించి ఉండాల్సింది పెళ్లయ్యాక ఇదంతా చేస్తుంటే ఆశ్చర్యంగా ఉంది" మాలతి అంది

" అవునమ్మా—అంతా నిజమే—వసుధవైపు గాధ వింటే, మరొక్కలా ఉంటుంది వాళ్ళు మాంసాహారులు ఆ వంటయింట్లో వండిన భోజనం సహించదు, మడి గిడి అంటూ అవహేళన చేస్తుంటారు, అంటూ ఎన్నో విషయాలు చెబుతుంది "

"వాళ్లు మాంసాహారులని ముందు తెలియదేమిటి ?" అంది మాలతి

"తెలుసనుకో అప్పుడు పిల్లతనం—ప్రేమ—ఆదర్శం అంటూ పెళ్లి చేసుకుంటారు. తర్వాత తలెత్తుతాయి సమస్యలు" రాజారావుగారన్నారు

"ఇలా పెళ్లి చేసుకున్నాక ఏ సమస్యలు లేకుండా చక్కగా కాపురం చేస్తున్నవారు మాత్రం లేరేమిటి మావయ్యా ?" అంది మాలతి

"లేకేమమ్మా—అంతా సర్దుకుపోయి క్రొత్త పరిసరాల కనుగుణంగా బుద్ధితో వ్యవహరిస్తుంటారే, వాళ్ళ కెంతైనా సుఖం ఉంటుంది వ్యవహార దక్షత లేక, తమ ఉద్దేశాలకు ప్రాధాన్యతయిస్తూ, ఇతరుల మనసును గ్రహించక తమ యిష్టప్రకారం నడిచే వసుధలాంటి వారికే అన్ని సమస్యలు వస్తాయి "

"ఇంతకు ఏం చేయదల్చారు ?" అంది సావిత్రమ్మ.

ఇంటిల్లిపాదికీ ఆనందం కలిగించే
ఆంధ్రసచిత్ర వారపత్రికను తప్పక చదవండి.

"సాయంత్రం మేమిద్దరం వెళ్ళి అమ్మాయిని ఒప్పిస్తాము కూతురు సుఖం కోసం కొంతవరకు గతాన్ని మర్చిపోవాలి ఇక వసుధ వారితో కలిసి ఉండేందుకు ఇచ్ఛగించదు అది మనకు తెలిసిన విషయమే దూరంగా ఉంటేనే మంచిది దూరంగా ఉండి వాళ్ళని గౌరవిస్తే అదే చాలు వారిని క్షమాపణ వేడితే వారుకూడ కరుణిస్తారు క్షమాపణ కోరే పిల్ల కాదు కానీ, ఏదో చేయాలి లేకపోతే డబ్బులేక కష్టాల పాలవుతారు"

"ఇంతకూ, వసుధ మీ రివ్వబోయే డబ్బు తీసుకుంటుందా ?"

"తీసుకోకేం చేస్తుంది ? పది, వండైతే తీసుకోదేమో వేలు కదా—తప్పక తీసుకుంటుంది" ఆయన నవ్వుతూ అన్నారు.

"అసలు వసుధ అంత కఠినంగా వాళ్ళను వెళ్ళిపొమ్మందా ?" మాలతి నమ్మలేకుండా అడిగింది.

"మీరు వెళ్ళిపొండి—అని ఖచ్చితంగా అనలేదుట. కానీ మీరు మీ యింటి కెళ్తే మంచిదన్నట్లు అర్థమొచ్చేలా చెప్పిందిట అసలు వసుధ సమర్థించుకొంది — 'ఔను' అన్నాను తప్పేముంది — వాళ్ళతో కలిసి ఉండటానికి నా మన స్సంగీకరించటంలేదు' "

మాలతి చెప్పనివ్వలేదు నవ్వుతూ అంది "ఇన్ని సంవత్సరా లున్న తర్వాత నచ్చకపోవట మేమిటో— విడ్డూరంగా లేదూ ?" అంది

"క్షణక్షణానికి మారే ఈ ఆడవాళ్ళ మనసు నర్థం చేసుకోలేము ఉన్న ఇంటి వాసాలు లెక్కబెట్టినట్లుంది వసుధ ధోరణి" రాజారావుగారన్నారు

"అసలెందు కిలా అయిందా అని అనుకుంటే ఆశ్చర్యం వేయదూ ?" మాలతి అంది

"అందరిమీద కోపం మాలతీ! ఆదర్శాలంటూ పెళ్ళాడుతారు ఆంతర్యంలో ఏముందో కాని తన నందరూ త్యజించినట్లు భావిస్తోంది తన జీవితం చక్కగా సాగుతుం దనుకుంది కానీ, యిలా మనం దగ్గరకు రానివ్వక దూరంగానే ఉంచాము ఆ కోపముతో హృదయం కఠినమైంది మనలో మార్పు రావాలట ఆ పెళ్ళిని హృదయపూర్వకంగ ఆమోదించాలట "

"బాగానే ఉంది ఇప్పుడేమిటి ఆమోదించటం, ఆమోదించక పోవటం ? పెళ్ళి చేసుకున్నది, తన మనసు మార్చుకుని అందరితో సహకరించాలి కానీ యిలా ప్రవర్తిస్తే ఎవరి కిష్టం చెప్పం డన్నయ్యా' అంది సావిత్రమ్మ

"ఇదంతా అయోమయంగా ఉంది బావ వస్తున్నాడుగా ఏదో ఈ సమస్య తీరే విధానం చూడాలి లేకపోతే "

ఆయన పూర్తి చేయలేదు కూతురి విషయమై చింత ఆయనను పూర్తిగా అదుపులో పెట్టుకుంది

అక్కడే కూచుని అంతా వింటున్న నిర్మల వసుధ కింత ధైర్యం ఎక్కడనుంచి వచ్చిందా అని ఆశ్చర్యపోతోంది ఆమెకు కూడ ఒక ఆలోచన తట్టింది ఇంకా నయం వసుధ ఈ యింటి కోడలు కాలేదు ! ఏమో, ఒకవేళ అయివుంటే బాగానే ఉండేదేమో — ఎవరు చెప్పగలరు ? అయినా కానిదాని విషయం గూర్చి ఇంత చేటుగా ఆలోచించటం సబబుగా లేదనుకుంది.

సాయంత్రం రాజారావుగారితో కలిసి ఆయన వెళ్ళిపోయారు

* * *

రాము (నిర్మల పెద్ద తమ్ముడు) ఉస్మానియాలో బి ఎ ఎస్ సి చదువుతున్నాడు అప్పుడప్పుడు వచ్చి నిర్మలను చూచి వెళ్తుండేవాడు. రెండో తమ్ముడు మధు కాకినాడలో ప్రీ యూనివర్సిటీ చదువుతున్నాడు మూడోవాడు రవి ఫిఫ్త్‌ఫారమ్ చదువుతున్నాడు.

రామును నిర్మల చదివిస్తోంది ఆ విషయం తలిదండ్రులకు, అత్తమామలకు తెలుసు కానీ రాముకు తెలియదు

తన తండ్రి కష్టపడి చదివిస్తున్నాడని రాము అనుకోవాలి డబ్బు జాగ్రత్తగా వాడాలి తప్పకుండా శ్రద్ధగా చదవాలి ప్రతి ఏడు ప్యాస్ కావాలి డబ్బు విలువ గుర్తించి పొదుపుగ ఖర్చు

ఏమయ్యా! ఈ అణా కాసు చెల్లదు అన్నాడు రావు కిళ్ళీల వాడితో: కొట్టువాడు: అది నిన్న సాయంకాలం మీరిచ్చిందేనండి ... అప్పుడు చెల్లింది కదా? ఇప్పుడెందుకు చెల్లదుటా?

ఆర్. శ్యామల (బొంబాయి)

చేయాలి నిర్మల పంపుతోందని తెలిస్తే జల్సాలకు, విలాసాలకు ఖర్చు చేస్తాడు అక్కయ్య శ్రీమంతురాలు తనకోసం ఎంతైనా వ్యయం చేయగలదు అనే ఉద్దేశంతో దురలవాట్లకు లోనై బాధ్యతను గుర్తించక యిష్ట ప్రకారం ప్రవర్తించవచ్చు ఒకసారి అలవడిన దుర్గుణాలు వెంటనే మాన్పుకోలేరు

నిజంగానే రాము శ్రద్ధగానే చదువుతున్నాడు నిర్మల కా విషయంలో చింతలేదు శ్రద్ధగా చదువుతూ బుద్ధిమంతుడుగా ఉంటే అత్త, మామల దృష్టిలో తనూ, తన తమ్ముడు విశిష్టమైన స్థానం సంపాదించుకోగలరు మాటిమాటికి తప్పుతూ ఉంటే వాళ్ళకి కూడ కష్టంగా ఉంటుంది పైకి ఏమీ అనకపోయినా మానవ స్వభావమే అంత తన తమ్ముడిని తన మామగారు చదివిస్తున్నారని—ఏ సందర్భంలోనైనా దెప్పుతారేమోనని నిర్మల భయపడేది గాని, వారి విశాల హృదయం గుర్తించి లోలోపలే వారికి కృతజ్ఞత తెల్పేది

సెలవలని ఇంటికి వెళ్ళిన రాము తిరిగి రావటంతోనే తిన్నగా స్టేషన్ నుంచి అక్కయ్య దగ్గరి కెళ్ళాడు

"మామయ్య వచ్చాడంటూ" ఏడేళ్ళ పాప లత గోలచేస్తూ చేతి సంచిలోని సామానులు బైటికి తీసి పరీక్షిస్తోంది రాము అంటే ఆ యింట్లో అందరికీ ప్రేమాభిమానాలే మాలతి రామును స్వంత తమ్ముడిలా భావించేది వారిద్దరికీ ఎంత సేపూ యూనివర్సిటీ కబుర్లే. ఎంత మాట్లాడుకున్నా, కబుర్లు తరగనట్లే ఉండేవి

భోంచేసి ముగ్గురూ రెండో హాలులో చేరారు. నిర్మల పాప—గౌనుకు పూలుకుడుతోంది మాలతి బాబుకు స్వెట్టర్ అల్లుతోంది.

'కబుర్లేమిటిరా ?" అంది నిర్మల.

"బోలెడున్నాయి. అందుకే తిన్నగ హాస్టల్ కెళ్ళకుండానే వచ్చేశాను" అన్నాడు

"పోనీ హాస్టలు కెళ్ళటం దేనికి — యిక్కడే ఉండిపోరాదూ రామూ" అంది మాలతి

రాము ఆమెవైపు ప్రేమతో చూస్తూ 'ఇంకా రెండేళ్ళు కళ్ళు మూసుకుంటే గడిచిపోతుంది మీ ఆదరాభిమానాల కెంతో కృతజ్ఞుడిని ప్రతి ఆదివారం వస్తున్నాగా ? ఫరవాలేదు అక్కడే ఉండనివ్వండి" అన్నాడు

నిర్మల మాట్లాడలేదు. వాళ్ళు బలవంతం చేస్తారేమోనని భయపడుతోంది సావిత్రమ్మ రావటంతో తల్లీ, కూతుళ్ళూ ఏకమై రామూను ఉండిపొమ్మని బలవంతం చేస్తున్నారు నిర్మల తాళలేక పోయింది వారిపై ఈ భారం కూడ వేయటం యిష్టంలేదు "ఒరేయ్ పాపను తీసుకురా, ఎక్కడో ఆడుకుంటోంది ఈ గౌను వేసి చూడాలి" అంది రాము వెళ్ళిపోయాడు

నిర్మల అత్తగారి వైపు కృతజ్ఞతతో చూస్తూ అంది "మీరింతవరకు చేస్తున్న సహాయానికే మేమంతా మీకెంతో ఋణపడి ఉన్నాము రామూను యిక్కడే ఉంచుకుంటే మీ ఋణం తీర్చుకోలేము అంత భారం మామీద వేయకండి వాడి నలా హాస్టల్లో ఉండనివ్వండి"

"వదిన వింతగా మాట్లాడుతోందే—మేము, మా, అంటావేమమ్మా అక్కడ హాస్టల్ కయ్యే ఖర్చు యిక్కడే అవుతుంది అంతేనా ?" మాలతి అంది

"ఔను కానీ, డబ్బు తీసుకోరుగా ? ఇప్పటికే ఫీజు, పుస్తకాలు, గుడ్డలు, పాకెట్—మనీ అంటూ మావయ్యగారు ఎంతో యిస్తుంటే, కనీసం హాస్టల్ ఖర్చు అయినా నాన్న—వాళ్ళను భరించనివ్వండి వాడిని బలవంతం "

అడుగుల చప్పుడు విని నిర్మల మాట మార్చేసింది

రాము రావటంతోనే వాళ్ళింకా తనను బతిమాలుతారేమోనని వెంటనే అన్నాడు "చిన్నబావ వారం క్రితం పెళ్ళి చేసుకున్నాడు"

నిర్మల నిశ్చేష్టితయైంది తమ్ముడివైపు కళ్ళార్పకుండా చూస్తోంది

"పోనీలే—ఎంతకాలమని ఒంటరిగా ఉంటాడు? ఏ ఊరమ్మాయి ? మంచిదేనా ?" సావిత్రమ్మ ప్రశ్నించింది.

"ఎవరికి తెలుసత్తయ్యా. క్రొత్త కదా ? బాగానే ఉంటుంది. మంచిదేనట యిప్పటివరకు. క్రొత్తపేటట వాళ్ల ఊరు. ఒక్కతే కూతురట. కాస్త ఉన్నవాళ్లేనట." గబగబ తనకు తెలిసిన విషయాలను చెప్పేశాడు.

"పెళ్లి చేసుకోను అన్నాడే. ఎలా చేసుకున్నాడో ?" నిర్మల బాధగా అంది.

మాలతి పకపక నవ్వింది. "భీష్ముడను కున్నావా ? ఇంకా నయం. వసంతొదిన చనిపోయిన ఆర్నెల్లకే చేసుకోలేదు."

"పెళ్లి చేసుకోబోతున్నానని చెప్పాడా ? నాన్న వెళ్లారా ?"

"లేదు. అసలు పెళ్లయ్యాక కూడ మనకు రాయలేదు. నాన్న కెవరో చెబితే పరుగెత్తు కెళ్లారు వేట్లపాలెం. భార్యను తీసుకొచ్చేశాడట. పిల్లలిద్దర్నీ పంపించమన్నారట నాన్న. అందుకామె ఎంతో నొచ్చుకుందిట .... 'నేను సరిగా చూడనని మీ రలా అంటున్నారేమో. మీ కా భయం అక్కర్లేదు. ఒకవేళ అలా చూస్తున్నట్టు తెలిస్తే వెంటనే వచ్చి తీసుకువెళ్లండి, ఇప్పుడొద్దు' అందిట. నాన్న ఒంటరిగానే వచ్చేశారు. బావ పెద్ద హుషారుగా లేడట. ఎందుకు వ్రాయలేదని అడిగితే వసంతను తలంచుకొని దుఃఖపడ్డాడు. అదీగాక "పెద్ద ఆడంబరంగా జరుపుకోవాలని లేకపోయింది. పెళ్లి మామూలుగా జరిపించాలని నే నొక్కడినే వెళ్లాను. నా స్నేహితులు కూడ రాలే" దన్నాడట.

"వచ్చినా, రాకపోయినా తెల్పవలసిన విధికదా తనది ?" అంది సావిత్రమ్మ.

అందరూ మాట్లాడకుండా కూర్చున్నారు.

రాము నెమ్మదిగా అన్నాడు "అసలు బావ మనందరికి దూరమవుతున్నాడు. కావలసి వ్రాయలేదు."

"ఎందుకు రా ?" అంది నిర్మల.

రాము అక్కవైపు సందేహంతో చూచి .... కొన్ని క్షణాలు మౌనం దాల్చాడు.

"చెప్పరా !" అంది నిర్మల.

రాము అన్నాడు "వసంత్‌కు రెండేళ్లు దాటాక ఆ పిల్లలిద్దర్నీ బావ దగ్గరకు తీసుకెళ్లాడు. బావేమో 'నా కీబాధ్యత వద్దు—మీరే చూసుకోండి' అన్నారుట. అంతకు పూర్వం క్రితం వాళ్ల తండ్రి గారు పోయారు. అందుకని చాల దుఃఖంతో ఉన్నాడుట. ఆ వైరాగ్యంతో 'నాన్న బ్రతికున్నారని నేనే అఘాయిత్యం చేయలేదు; ఇప్పు డాయన లేరు. అందుకని నేను ఎక్కడికైన వెళ్లిపోతాను. పిల్లలను పెంచి పెద్దచేసి వారి భవిష్యత్తు నొక దారికి తీసుకురం' డన్నాడట. నాన్నగారికి చెప్పలేనంత భయం పుట్టింది. ఇలా జీవితంమీద విరక్తి పుడితే లాభంలేదు. కొన్నాళ్ళకి మర్చిపోయి మామూలు మనిషి అవుతాడు. ఇంటిపట్టున ఉంచ గల్గితే మనిషి తప్పక మారుతాడు. స్మశాన వైరాగ్యము మాయమవుతుందనుకుని 'మేమే పెద్దవాళ్లం. మా కీ చిన్న కుర్రాళ్ళు, బాధ్యత దేనికి నాయనా ! నువ్వే చూచుకో' — అని చెప్పి వాళ్ల నక్కడే వదిలేసి సాయానికి మనిషిని పంపారు. ఆ కోపం బావ కిప్పటికీ ఉంది. పిల్లల్ని పెంచమంటే పెంచలేదన్న కోపం. కానీ ఏ ఉద్దేశ్యంతో

బంగారు పంజరం

పెంచనన్నారన్న విషయం గుర్తించడు. అందుకే చెప్పే చెయ్యకుండా చేసుకున్నాడు."

"ఇదంతా నాకు తెలియదే ?" అంది నిర్మల ఆశ్చర్యంతో.

"ఆ .... తెలిసి మాత్రం ఏం చేస్తావు? నాన్న వాళ్లను అక్కడ వదిలిందే మంచిదైంది. పిల్లలూ, బాధ్యతలంటూ ఇంటిపట్టున ఉంటున్నాడు. లేకపోతే నాన్న—వాళ్లకెంత కష్టం కల్గేదో. బావేమో అన్నీ వదలుకొని హాయిగా ఉండేవాడు ...... ఏమంటూ వత్తయ్యా" అన్నాడు.

"ఔను బాబూ, మంచి పని చేశారు. కానీ ఇప్పుడు పిల్లల సుఖంమీద దృష్టి ఉంటుందో లేదో—ఆమె సవతి తల్లి కదా ?" సావిత్రమ్మ అంది.

నిర్మల ఉద్రిక్తయ్యింది: "అలా జరగటానికి వీలులే దత్తమ్మా. నే నుండగా వసంత—పిల్లలు బాధపడరు."

అందరూ నిర్మల వైపు విస్తుపోయి చూచారు. నిర్మల తన మాటలకు నొచ్చుకుని "నన్ను

"ఏరా గోపీ అలా రెప్ప లారుస్తూ నిలబడ్డావు. కంట్లో యేదైనా పడ్డదా"

"అవునురా - అదుగో ఆ వెడుతున్న అమ్మాయి—"

పి. వి. కృష్ణమూర్తి, (సికింద్రాబాదు)

క్షమించండి. ఇలా జరుగుతుందని భయపడింది కాబోలు. వసంత వా రిద్దరి బాధ్యత నా కప్పగించింది. ఇక్కడికి తీసుకొచ్చి పెంచకపోయినా వారికి సవతి—తల్లి పోరు లేకుండా చూచే విధి నాది. వసంత చెప్పిన మాటలు స్ఫురణకు రావటంతో ఉద్రేకంతో అనేశాను. క్షమించండి"

సావిత్రమ్మ నిర్మల వీపును ఆప్యాయంగా నిమిరింది.

రాము అన్నాడు "ఆమె నిజంగా వాళ్లిద్దర్నీ బాధలు పెడితే నాన్న ఊరుకుంటాడా అక్కాయ్. ఆమె అలా ప్రవర్తించాలే కాని నాన్న రెక్కలు కట్టుకుపోయి తీసుకురాడూ !"

కొంతసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నాక సావిత్రమ్మ వెళ్లిపోయింది. మాలతి నవ్వుతూ లేచి క్రిప్పన్ చంకలో పర్దుతూ అంది "వదినా—మీరిద్దరూ మాట్లాడుకోవాలనుకుంటుంటే మధ్యలో నే నెందుకు ? ఎన్నో విషయాలు .... "

నిర్మల మాలతి చెయ్యి పుచ్చుకుని కూచో బెడుతూ అంది: "నీకు తెలియకూడని రహస్యాలేమున్నాయమ్మా. కూచో. అత్తమ్మ దగ్గరయితే భయం కానీ, నీ దగ్గ రేం భయం" అంది.

మాలతి నవ్వుతూ "మరి నేను ఆడబిడ్డనుగా?" అంది.

నిర్మల మాలతి భుజంమీద చేయివేస్తూ "నీలాంటి ఆడబిడ్డను గల్గిన నేను అదృష్టవంతురాలను. నా సోదరివి నీవు .... ఇంకా అంతకన్నా ఎక్కువేనేమో" అంది.

"ఇంకా ఏమిటి విశేషాలు" నిర్మల రాము నడిగింది.

"నళినక్కయ్య దగ్గర నాల్గు రోజులుండి వచ్చాను."

"ఏమందేమిటి ? కులాసానా ? అసలు జాబు లంటూ వ్రాస్తేనా ?"

"బాగానే ఉంది అక్కాయ్. ఏడాదైనా దాట లేదు. చిన్న ఏనుగు పిల్లలా తయారైంది" రాము పెద్దగా నవ్వాడు.

"అంత లావే ?" నిర్మల విస్తుపోయింది.

"పిల్లా పీచా ? మూడు పూటలా సుష్టుగా తింటుంటే మరి ఊరిపోరేమిటి ? తీర్థయాత్రల కెళ్లింది తెలుసా ? మొన్నటి కుంభమేళాకు కూడా వెళ్లింది."

"నళినికి పిల్లలు లేరు కదూ ! అందుకేనా వెళ్లటం ?" అంది మాలతి.

"ఔను వదినా! పిల్లలు లేరు. పెంచుకోదు. అదొకలాటి తరహా మనిషి. ఈ విషయంలోనే వాళ్లిద్దరికీ పెద్ద యుద్ధం జరుగుతుంటుంది. నళినక్కయ్య ఇంతగా ఎలా మారిపోయిందా అనిపిస్తుంది. రెండు రోజులు బాగానే ఉన్నారు. మూడవరోజు నేనున్నానని కూడ లెక్కచెయ్యక యిష్టమొచ్చినట్లు పోట్లాడుకున్నారు."

"ఎందుకు?" నిర్మల ఆత్రంతో అడిగింది.

తనకు పిల్లలు లేరా!—బావ, అన్న పిల్లల్ని కాస్త ఆదరించి డబ్బు సాయం చేయకూడదు. తనకు లేనప్పుడు వాళ్లనైన ప్రేమగా చూడొచ్చుగా? చూడదు—నాకు లేరే అని ఎప్పుడు దిగులుపడ్తూ కూచుంటుంది. బావ వాళ్లకు సాయం చేశాడని తెలిస్తే వెంటనే పోట్లాటకు లేస్తుంది. ఆ మూడు కుటుంబాలకు మధ్య గోడలేగా అడ్డు. అక్కయ్య చేసే హంగామా వాళ్లకు విన్పిస్తుంది. అంత యింటై పెద్ద గోల. అందరూ పోట్లాడుకుంటారు. బావేమో చూస్తూ సహించలేడు. పిల్లల్ని ఎంతో ప్రేమగా దగ్గరకు తీసుకుని ఆదరిస్తాడు. అక్కయ్య కది ఇష్టంలేదు. వాళ్లని చూసి సహించలేదు. ఆ ఈర్ష్యవల్లనే అనుకుంటా ఆమెకు సంతానం లేదు. అవునక్కాయ్ — నువ్వు నమ్మవు గానీ—రామూ! చూడరా మీ బావ వాళ్ల కెలా దోచిపెడ్తున్నాడో అని మొత్తుకుంది. బావ అసలు అక్కయ్య మాటలకి లెక్కచెయ్యడు. పిచ్చిది—మొత్తుకోనియ్ అంటూ తన యిష్టప్రకారం డబ్బు లిస్తుంటాడు. ఆమె కాయన మీద, ఆయన కామెమీద గొంతు వరకు కోపం. వాళ్లకు సంతోషం లేదు. సుష్టుగా తినటం, దెబ్బలాడుకోవటం. ఇదే వాళ్ల పని .... నీకు తెలుసుగా వాళ్ల అమ్మా, నాన్నా ఇద్దరూ పోయారని? ఆడబడుచు వాళ్ల పెద్దన్నయ్య దగ్గరుంటుంది. అందరూ వేరుబోయారు కదూ—చిన్నవాడికి ఖర్చులు లేవని, పిల్లలు లేరు కదా అని తమ్ముడిని ఆశిస్తారు. నళినక్కయ్యేమో చిల్లి కానీ ఇవ్వదు.

బంగారు పంజరం

బావేమో అక్కయ్యకి తెలియకుండా ఇస్తున్నాననుకుంటాడు కానీ అక్కకంతా తెలును. బావకు స్వంత ఖర్చుల కెంత అవుతుందో కూడ తెలుసు. ఐతే పిసినారి దయింది ... కానీ అక్కాయ్! నీకంతగా పిల్లలు కావాలనుకుంటే వసంతక్కయ్య పిల్లాడిని తెచ్చుకోరాదూ—అన్నాను—అదేవిటిరా! ఇదంతా కూడబెట్టేది ఎవరి పిల్లాడికోనా? నాకు పుట్టకపోతారా రామూ? అంటుంది. బావంటాడూ అంతదూరం పోవటం దేనికి? ప్రక్కఇంట్లో బోలెడుమంది పుట్ట లేదూ? ఎవరినైన తీసుకోవచ్చు — ఆ బుద్ధి దానికి లేందే .... ఆ నాల్గు రోజులు నాకు బాగా కాలక్షేపంలే. అక్కయ్యకి ఎంతసేపూ నగలు, గుడ్డలు, డబ్బు, ధాన్యం, పుట్టబోయే బిడ్డలను గూర్చిన చింతే ....'' రాము హాయిగా నవ్వాడు.

నిర్మల మాట్లాడలేదు. అయితే నళిని యిలా తయారైందన్నమాట. అంతా ఉంది. లక్షణంగా జీవితం గడపక ఇదేమి పోట్లాట? దానికేం మనశ్శాంతి ఉంటుంది? బావగార్ల పిల్లలను చూచుకుంటూ తృప్తిచెంది వాళ్లను ప్రేమతో చూచుకోకూడదూ? ఇదేం బుద్ధి? లేకపోతే పరాయివాళ్లనే పెంచుకోకూడదా! ఏమో, ఎవరి బుద్ధి వారిది—ఇలాటివారికి ఒకళ్లు చెబితేఅర్థంకాదు.

రాము అందుకున్నాడు: "నిర్మలక్కాయ్—కుసుమక్కయ్య దగ్గర ఉంటే ఇంకా ఉండాలనిపించింది. సుబ్బులు బావ, అక్కయ్య ఎంతో ఆదరించారు. వాళ్ల అత్తయ్య మాత్రం ఉంది కదూ? ఆమెకు కుసుమంటే చెప్పలేనంత ప్రేమ. అమ్మా, కుసుమా! అంటూ పిల్చుకుంటుంది. వారం రోజు లున్నానా, ఒక్కరోజైన, కానీ ఒక్కసారైన వా రొకరిమీద మరొకరు కోపగించుకోవటం చూడలేదు. అక్కయ్యకి కాస్త జ్వరం తగిలితే బావ చేసిన హడావిడి యింతింత కాదు. వాళ్లత్తయ్య తల దగ్గరే కూచుని గంటసేపు తల పట్టింది. బావైతే సెలవు పెట్టాడు. అబ్బ! అంత ప్రేమ చూపేవాళ్లను వేళ్లమీద లెక్కించవచ్చు. వాళ్ల ఆదరణ, సేవకే అక్కయ్యకు సగం జ్వరం వదిలిపోయినట్లయింది కాబోలు, అంత బాధలోను నవ్వుతూ పలకరించేది. భలేవాళ్లేలే. వాళ్లంతా ఇహలోక బాధలకు దూరస్థులైనట్లుగా ప్రవర్తిస్తుంటే, నాకెంతో తృప్తిగా ఉండేది ...."

"కాదూ మరి? పాపం! అనుభవించవలసిన యమయాతనంతా ముందే అనుభవించింది. కనీసం యిప్పుడైనా దాని జీవితం సౌభాగ్యవంతమై ఆనందం అనుభవిస్తోంది. కానీ ఒక్కరినైన భగవంతుడు దయదల్చాడు." నిర్మల ఆనందబాష్పాలు రాలుస్తూ అంది.

"చిన్నపాపను చూడలేదుగా నువ్వు? అచ్చు అమ్మలా ఉంటుంది. రెండోవాడు పండు—అంతా పండులాగే ఉంటాడు."

"బాపురా—వాడి కేం పేరు పెట్టారు?"

"పండు ప్రసాద్."

"నాన్న పేరే?"

"ఆ .... వాడికింకా పేరు పెట్టలేదు. అంతా పండూ అంటారు. 'అరిటిపన్ను కావాలి' అంటాడు."

"కుసుమని చూడాలని ఉంది. రమ్మనమని వ్రాశా. కాని ....."

"రాదులే .... వాళ్లత్త చాల బలహీనంగా ఉంటారు .... ఆమె ఎక్కడికీ వెళ్లదు. అందుకేగా అక్కాయ్ పుట్టింటికి రాంది!"

"నీవు చెబుతూంటే కుసుమను, దాని సంసారాన్ని చూడాలని మరీ కోరికగా ఉంది."

"అన్నట్టు మర్చిపోయా. నాకు, బాబుకు తాను కుట్టిన గౌను, షర్టు పంపింది. చాలా బాగా కుడుతుంది. మెషిన్ ఉంది. అన్ని గుడ్డలు తనే కుడుతుంది. అన్ని కత్తిరింపులు నేర్చుకుంది. ఒక్క క్షణం వృథాగా పోనివ్వదు .... నళినక్కయ్యకు దానికీ ఎంత తేడా అక్కాయ్!" రాము పోలోవనగా అన్నాడు.

నళినిని గూర్చిన బాధ తొలగిపోయింది. కుసుమ సంసారం సుఖంగా ఉన్నదనగానే నిర్మల హృదయంలోని ఏదో వెలితి పూర్తయినట్లుగా ఉంది. కుసుమకు భగవంతుడు ప్రసాదించిన ఈ మాత్ర జీవితాని కామె మనసు సంతృప్తి చెందింది. మనసులోనే భగవంతునికి భక్త్యంజలు లర్పించింది.

"పోనీ వదినా! నువ్వే వెళ్లి రాకూడదూ" మాలతి అంది. ఆమె ముఖంలో కూడ ఆనందం స్పష్టమవుతోంది.

"ఇప్పుడు కాదు—ఎల్లుండి బొంబాయికి వెళ్లాలి. రుక్మిణి—అత్తయ్య వాళ్లు రిటైర్ అయి వచ్చేస్తున్నారుగా? మీ అన్నయ్య విషయం ఆలోచించాలి?"

మాలతి ఆలోచిస్తూ వదినవైపు చూచింది. నిర్మల ఆమె దృష్టిని తప్పించుకుని ఏదో పని మీద లేచి వెళ్లిపోయింది.

రాము మాలతివైపు ప్రశ్నార్థకంగా చూచాడు.

మాలతి అంది: 'తన నేదైన విషయం బాధిస్తుంటే అలాగే ప్రవర్తిస్తుంది. మనకు చెప్పదు. ఆ బాధను తానొక్కతే భరించాలని ఆమె అభిమతం. అంతటి ఆత్మబలం ఎక్కడినుంచి వచ్చిందో! మనసులో ఎంత దుఃఖం ఉన్నా సరే, పైకి తొణకదు. ఒక్కతే సహించి ఊరుకుంటుంది. ఏదో, ఎప్పుడో కాని నాతోకూడ చెప్పదు. పాపం వదిన ....." మాలతి కంఠం గాద్గదికమైంది.

రాము నిర్మల—విషయం ఆలోచిస్తూ కూచున్నాడు. (సశేషం)

రాజధాని కబుర్లు

9 వ పేజీ తరువాయి

ప్రాంతాల్లోనే కళ్లకు ఇంపైన భవనాలు కనిపించేవి. మరి ఈనాడు ఆ కళకళలు, చాలా ప్రాంతాలకు ప్రాకిపోయినాయి. ఇన్ని భవనాలు నిర్మించారు. ఇన్ని ఇళ్లు కట్టారు. మళ్లీ ఈ వాటికి కూడా ఆ ఇళ్లకొరత కొరతగానే ఉండిపోయింది. దీన్ని పరిష్కారం చేయటం ఎట్లాగా అని మతులు పోగొట్టుకుంటూనే ఉన్నారు. మనం ఎన్ని కట్టడాలు కట్టినా, ఇంకా వసతి తక్కువగానే కనిపిస్తుంది. ఎన్నిప్లానులు వేసినా, ఎన్ని పథకాలు అమలు చేసినా, ఎంత ఆహార పదార్థం ఉత్పత్తి అయినా లోటు లోటుగానే కనిపిస్తుంది. మనం ఎంత పురోభివృద్ధి సాధించినా, ఇంకా వెనకబడ్డవాళ్లు ఉంటూనే ఉన్నట్టు! మానవ శక్తియొక్క విజృంభణకు ఎవరూ తట్టుకోలేరు.

ఇంతకే ఇదవుతుంటే హైదరాబాదు పట్నంలో రెండు భారీ పరిశ్రమలు నెలకొల్పబోతున్నారు. ఈ వాటికైనా, మన భారత ప్రభుత్వానికి ఈ హైదరాబాదు కనిపించటము సంతోషమే! ఒకటి భారీ విద్యుత్తు పరికరాల పరిశ్రమ, రెండోది సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ. కోట్ల కొలది రూపాయలు ఖర్చైంది, వీటిని స్థాపించబోతున్నారు. నిపుణులకు ఉద్యోగస్థులకు, కార్మికులకు, ఇతర సిబ్బందికి మళ్లీ ఇళ్లు కావలసిందేగా! మరి ఇంతమందినివసింపజేసే ఎట్లా అనిపిస్తుంది. మళ్లీ దానికీ ఓ పథకంఉంది. ఈ ఉద్యోగస్థులందరికీ నివాసయోగ్యం కల్పించటానికి దాదాపు మూడువేల గృహాలు నిర్మించటానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ఇళ్ల కొరత అని ఓవైపు ఘోష వినిపిస్తూనే ఉంటుంది. మరోవైపు కట్టడాలు, ఇట్టే గారడీవాడి మామిడిమొక్కలాగ పైకి వస్తూనే ఉంటాయి.

ఇవన్నీ రాజధాని నగరం మహాపట్నంగా రూపొందటానికి ఉపకరిస్తున్నాయి. బొంబాయి మాదిరిగా అంతస్తుల భవనాలు ఆట్టే లేవు.

హుస్సేన్‌సాగర్ అని పేరే గాని, అది సముద్రం కాదుకదా! దాన్ని అధిగమించి ఎక్కడైనా వెళ్లచ్చు. విశాల మైదానాలు ఎప్పటికప్పుడు మనల్ని నిండు హృదయాలతో ఆహ్వానిస్తూనే ఉన్నాయి. విస్తీర్ణం ఎక్కువ చేసుకుంటూ, విశాల హైదరాబాదు పట్నానికి కొత్త రూపు రేఖలు ఇస్తున్నారు. అయితే అయిదారంతస్తుల మేడలు కూడా కొన్ని ఉంటే, నగరానికి కొత్త శోభ నిస్తుందేమో! అందువలనే గాబోలు, మొజంజాహి మార్కెట్టునకు ఆరంతస్తుల భవన నిర్మాణం చెయ్యాలని ప్రభుత్వంఅనుకున్నట్లు ఓవార్త వచ్చింది.

ఇంతకీ చెప్పొచ్చిందేమిటంటే ఎంతమంది జనాభా, ఎన్ని విధాలుగా వచ్చినా, మన రాజధానినగరంయొక్క ఆతిథ్యానికి ఏమీ లోటుండదని, ఎప్పటికప్పుడు కొత్తవాళ్లని చిరునవ్వుతో ఆహ్వానిస్తూ, తన వాళ్లనిగా చేసుకుంటుందని. పైగా కూకటిపల్లి ప్రాంతం అంటే సికిందరాబాదుకు ఆరు మైళ్లలో ఉంటుంది. సరే, హైదరాబాదుకు ఇంకో రెండు మైళ్లు కలపాలి. ఇంకో మహా నగరాన్ని నిర్మించటానికి ప్రభుత్వం నిర్ణయించింది కూడా. ఇప్పటివరకు జంటనగరాలని, సికింద్రాబాదును, హైదరాబాదును అంటూ వచ్చారు. రెండు మునిసిపాలిటీలు విలీనమయినతర్వాత, విశాల హైదరాబాదు అన్నారు. మరి ఆ నగరానికి ఏం పేరు పెడతారో ఏమో! సర్దార్ నగరంటారా? పటేల్ నగర్ అంటారా! ఏమైనా మళ్లీ జంటనగరాలు అనే పేరు పునరుద్ధరింపబడుతుందన్నమాట. అయితే ఈ కొత్తనగరం నిర్మిస్తున్నప్పుడే మురికివాడల బెడద లేకుండామూ, పరిశుభ్రంగా ఉండేటట్లు పథకాలు వేస్తే ఎంతో బాగుంటుంది. కళకళలాడే భవనాలకు వెలవెలలాడే జనాభా ఎంతైనా ఆశ్చర్యకరంగా ఉంటుంది. ★

విచిత్రవివాహం

11-వ పేజీ తరువాయి

రాజువెంట శాస్త్రిగారు, జమీందారుగారు కూడా బయల్దేరారు. జమీందారు భవనం చేరే లోగా ఎవరికి వారు ఎవరి ఆలోచనల్లో వాళ్ళు ఉన్నారు.

తన కుమార్తె రోజ్ అంటే రాజా అభిప్రాయం ఎలా ఉందో, రోజ్‌ను రాజా వివాహం చేసుకునేందుకు అంగీకరిస్తాడో లేదో అని శాస్త్రిగారికి ఆందోళన ఆయినది.

తన స్నేహితుడు శాస్త్రిగారి కుమార్తెను రోజ్‌ను ఎలాగైనా పెళ్ళి చేసుకుంటే, విదేశాల్లో గొప్ప పలుకుబడిగల వ్యక్తి, బర్మా ప్రభుత్వంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ఉన్నత వేతనం పొందుతున్న వ్యక్తి—రాజును వివిధంగానైనా తన అక్రమ వ్యాపారాన్ని అభివృద్ధిచేసేందుకు రాజును ఉపయోగించుకోవచ్చుగదా అని జమీందారుగారు పాచిక వేస్తున్నారు.

పిల్లిద్దరికన్నా గట్టి బుర్ర రాజుది. అతను ఏ పని చేయాలన్నా లాభనష్టాలు ముందుగా అంచనా వేసి స్థిమితంగా ఆలోచించి కార్యాలు పొనుకూలపరచుకోగల ప్రజ్ఞ అతనిలో ఉంది. ముందుముందు తను నడుచుకోవాల్సిన విధానాన్ని గురించి ఆలోచించుకుంటున్నాడు. జమీందారు భవనం ముందు కారాగింది. అంతా ఇంట్లోకి వెళ్లారు.

ఆవరదాకా నవ్వుతూ సరదాగా ఉన్న రాజా అకస్మాత్తుగా పాచిక మార్చివేశాడు. తను ప్లేటు ఫిరాయించడం మొదలెట్టాడు. తీవ్ర స్వరంతో "అయ్యా! శాస్త్రిగారు! మీ అమ్మాయి అందంగా, సంసారపక్షమైన గుణాలతోటి ఉందనుకోండి. అయినా నాతోపాటు విదేశాల్లో నా పత్నిగా చలామణీ కావటానికి తగ్గ వ్యక్తి కాదు. ఈ సంబంధం మీ అమ్మాయికి అంతగా ఇష్టమున్నట్లు లేదు. అసలు నన్ను గురించి మీరు చాలా తప్పు అభిప్రాయం పడినట్లుంది. నేనూ గొప్ప వంశంలో పుట్టాను. వేదాలు, శాస్త్రాలు చదువుకున్నాను. ఏమైనా, వివాహాలు విధి—లిఖితం; ఎవరి కెవరు ప్రాప్తమో చెప్పలేం. కనుక మీరు మీ అమ్మాయితో కూడా ఆలోచించి ఇష్టపడితే ఎల్లుండి పొద్దుటే వివాహం జరిపించాలి. ఇష్టపడకపోతే నాకు ఆ విషయము వెంటనే రేపొద్దుటికల్లా ఏ సంగతి చెప్పేస్తే, నేను ఇంకో లేడీ—డాక్టరును చూచుకోవాల్సి ఉంది. ఆమె కూడా పెళ్లిచూపులకు రమ్మని వ్రాసింది. ఆపైన మీ ఇష్టం" అని ఒకే బిగిన ఉపన్యాసం దంచేసి జమీందారుగారితో "అయ్యా! ఈ రాత్రికి మీ గృహంలో తలదాచుకోనివ్వండి. రేపొద్దున్నే పెట్టె బేడా సర్దుకుని పోతాను" అని వెంటనే అక్కణ్ణుండి చరచరా లేచిపోయి తోటలో జమీందారు భవనం చుట్టూ మొక్కలు పరిశీలిస్తున్నట్లు నటిస్తూ, అక్కడ కనబడ్డ డ్రైవర్‌కు పెద్ద సహాయాలు చేస్తానని వాగ్దానంచేసి అతణ్ణి వశపరుచుకున్నాడు.

ఈ అదను కోసమే చూస్తున్న జమీందారుగారు రాజా చాలా గొప్పవాడని, అతను రోజ్‌ను చేసుకుంటానని రావటం, అలాంటివాడు అల్లుడు కావాలనుకోవటం నిజంగా శాస్త్రిగారి అదృష్టమే ననీ నచ్చచెప్పి రాజా చెప్పిన ఆ 'ఎల్లుండి' ముహూర్తానికే వివాహం జరిపించమని ఊదరపెట్టేశాడు. ఏం చేస్తాడు మరి, ఈ అవకాశం తప్పితే మళ్ళీ ఆయన వ్యాపారాభివృద్ధికి తగ్గ అవకాశం దొరకదు మరి.

శాస్త్రిగార్రు ఇంటికి వెళ్ళి, తమ వంశ సంప్రదాయం ప్రకారం కాబోయే అల్లుడికి భోజనం వగైరా సమకూర్చేందుకు కుమార రత్నం సుబ్బును, కామజ్యోతిని పంపాడు.

తన భార్యకు, కుమార్తెకు నచ్చచెప్పాలని చూశాడు. పెళ్ళి కాకపోతే వచ్చే ఇబ్బందులు ఆలోచించమన్నాడు. ఎన్నో విధాల బోధించి చూశాడు.

ఒక అడవిలో సింహం పేరు పేరునా ప్రతి జంతువు వద్దకు పోయి మీ రాజెవరు? అనడుగుతోంది. కోడి: తమరే! నక్క: చిత్తం! సింహంగారే! ఆవు: మరేనండి మీరే! మా రాజు. కోతి 'మీరే సింహంగారే మా రాజు' అన్నారు. ఆనక ఏనుగు దగ్గరకు వెళ్లింది. ఏనుగు ప్రశ్న వింటూనే తొండంతో చుట్టి సింహాన్ని నేలనుకొట్టింది. "ఛీ! ఛీ! జవాబు తెలీపోతే తెలీదన రాదూ? ఇంతపిచ్చి ఎందుకూ?" వొళ్లు దులుపుకుని మరీ వెళ్ళి పోయింది సింహం.

"సింహం" (విజయవాడ)

అయ్యో! తల్లి, కూతురు పట్టిన పట్టు విడిచేనా! అవును, చూస్తూ చూస్తూ ఇష్టంలేని పెళ్లి చేసి కన్న కూతురు గొంతు కోయడానికి ఏ తల్లి ఒప్పుకుంటుంది!

ఎంతసేపటికి ఒప్పుకోకపోవటంతో ఆయనకు చిరాకెత్తింది. "ఇదుగో ఇందాకట్నుంచి చూస్తున్నా మీ వాలకం. మీ మొండి పట్టే తప్ప ఇంకోమాట విన్పించుకోరేం. ఏది ఏమైనా సరే ఈ పెళ్లి జరిగి తీరాల్సిందే, లేదా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి సన్యాసుల్లో కలిసిపోతా. లేదా, ఏ పాడు నూతిలోనన్నా పడి చస్తా. మీ ఇష్టం." బెదిరించాడు శాస్త్రిగారు.

తండ్రిమాట కాదనలేక, రోజ్ ఇష్టంలేని పెళ్లికి ఒప్పుకోక తప్పిందికాదు. చేసేది లేక ఏడుస్తూ ఇంట్లోకి వెళ్లిపోయింది. ఆ రాత్రి శాస్త్రి కుటుంబానికి కంటిమీద కునుకు లేకుండా తెల్లవారింది.

ఇక్కడ జమీందారు భవనంలో ఆ రాత్రంతా పట్టపగలే అంది. రాక రాక వచ్చిన అతిథి గౌరవార్థం జమీందారీ జనానాలో వారవనితా, జన సంఘాన్ని నృత్యగీతాది విలాసాలతో కాలక్షేపం కలిగించవలసిందిగా జమీందారు ఆజ్ఞాపించాడు. అదే అదనుగా కావలసినంత సారా రవాణా అంది. సుబ్బును పట్టి బలవంతాన మొహమాటంగా కొద్దిగ తాగించారు. అతను కావాలని మరి రెండు బుడ్లు సేవించి మరునాటి ప్రొద్దుటిదాకా లేవలేని స్థితికి వచ్చాడు.

కాలక్షేపం చేసిన జమీందారు తన శయ్యాగృహానికి వెళ్లిపోయారు. గదిలో రాజా, కామజ్యోతి, ఇద్దరూ—అర్ధనగ్నంగా .... మిగిలిపోయారు. కామజ్యోతిలోని శరీర సౌష్టవం రాజాలో రాజుకున్న కామాన్ని రెచ్చగొట్టింది. ఆ పరిష్వంగనంలోనే కామజ్యోతి, రాజా—భార్యాభర్తలుగా ఉండేటట్లు, ఈ విషయం తామిద్దరు బర్మా చేరేవరకూ గోప్యంగా ఉంచేటట్లు నిర్ణయించుకున్నారు. పైగా రాజా, విదేశీ చిత్రాల్లో నటిగా చేస్తానని కామజ్యోతికి ఆశ చూపించాడు. కామజ్యోతి అతన్ని నమ్మింది. ఆ ఇద్దరికీ అలా తెల్లవారింది. గతంరాత్రి ఏమీ జరగనట్లే ఎవరి పనుల్లోకి వాళ్ళు వెళ్లిపోయారు.

ఆ మర్నాడు రాజా కోరినట్లు అతి నిరాడంబరంగా వివాహం జరిగింది. ఒక ముహూర్తం లేదు, తిథి, వారం పట్టింపు అంతకన్నా లేదు. సుబ్బుకు ఈ విషయాలేమీ అంతగా పట్టలేదు. జమీందారుగారి ఘరానా వ్యాపారం ఆతన్నాకర్షించింది. చెల్లెలుపైన ఉండే మమత కూడా కొంత తగ్గిపోయింది. 'ఏమైనా సేవాసదనంలో చేరు; లేదా రాజాకు విడకులిచ్చేసెయ్' అని రోజ్‌కు బోధించాడు. రాజా అంటే ఇష్టం లేనప్పుడు ఇంకో వివాహమే మంచిదని బోధించాడు.

రాజా కామజ్యోతి—తండ్రిని కలుసుకొని తను కామజ్యోతిని రిజిష్టర్డు పద్ధతిన వివాహం చేసుకున్నానని, కొన్నాళ్లపాటు ఈ విషయాన్ని దాచమనీ, తను అప్పుడప్పుడు వచ్చి వెళ్తుంటానని చెప్పేడు. అసలు సంగతి తెలియనిరావుగారు నిజమని నమ్మాడూ. ఒక విధంగా తన తోవ సాఫీగా చూసుకుని రాజా శాస్త్రి ఇంట్లో మకాం పెట్టాడు.

రోజ్‌ను ఏకాంతంగా కలుసుకొని రాజా పతిప్రతాధర్మాలు, పతిభక్తి, ఇంకేవో (మనకనవసరమైనవి) బోధించి తనపట్ల అనురాగం చూపేట్లు చూసుకున్నాడు. రోజ్ ముఖానికి తిరిగి కళాకాంతులు, శాస్త్రి, శ్రీమతి శాస్త్రి మనసులకు ఎంతో ప్రశాంతి లభిస్తుండేవి.

రాజా ప్రతి రెండుమూడునాళ్ళకు జమీందారుని చూడాలని భవనానికి వచ్చేవాడు. అక్కణ్ణుంచి కామజ్యోతి ఇంటికి వెళ్లి ఒకటరెండు రోజులు ఉండేవాడు. ఈ విధంగా ఒకళ్లకు తెలియకుండా ఇంకొకళ్ళకి దగ్గర కాలక్షేపం చేస్తుండేవాడు. రోజ్‌కు మాతృత్వం సిద్ధించబోయే సమయం కూడా దిగ్గ్భఢింది. తొమ్మిదినెల్ల కాలంలో జరిగిన సంఘటనలివి. (సశేషం)

కన్నులుంచి చూచును. ఆచార్యాణి అంతలో తేరుకొని తాను మందహాసము చేయును. ఆచార్య సాందీపని యనును. "శ్రీకృష్ణ! దీనిని, ఈ పిచ్చివానిని నీవు రక్షించవలయును" అనును. ఆ మాట అనినప్పు డాయన కన్నులలో దుఃఖమో, ఆనందమో విరియును. అది దుఃఖమునుకాదు, ఆనందమును కాదువలె, తదరతమైన ఏదో సాధుభావమువలె నుండును. భగవంతుడు మెల్లన హసించును. ఆ మందహాసము శిప్రమీద పారాడు హంసయొక్కటి పైకెగిరి, దూరమున నీలాకాశమున తటిత్తువలె ఎర్రని పాదములతో, తెల్లని రెక్కలతో విచిత్రముగా మెరసినట్లుండును. ఆచార్యాణి ఆ మందహాసమును చూచి యాశ్చర్యపోవును.

విందాను విందులన్నచో ఆచార్యాణికి సరిపడుట లేదు. వా రామె ఎదుట శ్రీకృష్ణ నేవో మాట లందురు. ఆమె వారినేమో మాట లనును. వారు నవ్వెదురు. "తల్లీ! మీరు చెప్పుడు. మేమందరమును క్షత్రియులము. ఎట్లున్నాము. ఆ యశోద బిడ్డవలె నల్లగా నున్నామా! ఏ క్షత్రియు డట్లున్నాడు. అందువలన నతడు క్షత్రియుడుకాడు. ఇతడెవడో ఆభీరుడు. వానిని మా వసుదేవులవారు తమ బిడ్డ యనుచున్నారు గనుక, మేమును అనుచున్నాము. ఇంకొక విషయమున్నది. వీరు క్షత్రియులలో యాదవులు. తల్లీ! వారికి యయాతి శాపమున్నది. ఆ శాప మెట్లు వచ్చినదని?" అందురు.

"ఎట్లు వచ్చినదేమి!" అని ఆచార్యాణి యనును.

"చెప్పుమందురా" అని వారందురు.

"చెప్పినచో విందురు" అని ఆమె యనును.

"మీకు కోపము రావచ్చును" అని వారందురు.

"వచ్చినచో మీ కేమి" అని ఆమె అనును.

"తల్లీ! మీరు మా అమ్మవంటివారు. మీకు మేమేల కోపము తెప్పించవలయును" అందురు.

ఆమె నవ్వును.

"ఓరీ! అనువిందా! నీవు విందుని కన్న చిన్నవాడవు. నీవు చెప్పుమురా! నేను విందును" అనును.

"తల్లీ! మీకు తెలియునట్లు" అని వాడనును.

"నీవు చెప్పిన ఎట్లు తప్పెదవో, అయ్యవారు చెప్పెడి చదువు నీ కెట్లబ్బుచున్నదో చూడవలయునని యున్నది" అనును.

విందుడు విచిత్రముగా నవ్వి, ఇట్లనును.

"తల్లీ! వాడు చిన్నవాడు......"

"నీవు పెద్దవాడవు......"

"అదే! అందుకే నేను చెప్పెదను" అనును.

"సరే! నీవే చెప్పుము" అనును.

"తల్లీ యదువు యయాతి కొడుకు. వాడు క్షత్రియుడా! శర్మిష్ట క్షత్రియ. దేవయాని మీ బ్రాహ్మణి. ఆమె యయాతిని పెండ్లియాడినది. ఎట్లు పెండ్లియాడినది. "ఓయి! రాజా నీవు నన్ను పెండ్లిచేసుకోవలయును. నేను శుక్రుని కూతురను. మా తండ్రి ఎవరో తెలియునుగదా! తెలిసి పెండ్లియాడుము" అని పెండ్లియాడినది. యయాతి

హరివంశము

12వ పేజీ తరువాయి

ఏమి చేయును. అయినను ఇట్లనెను. "బ్రాహ్మణి! నేను క్షత్రియుడను. నీవు కాదు. నిన్ను పెండ్లియాడినచో ఏమగును. వర్ణ సంకరమైపోవును". ఆమె వర్ణ సంకరమునకైన తెగించినది. యయాతికి ఆమెను పెండ్లికాక తప్పలేదు. అప్పుడీ యదువు నామె కన్నది. యయాతికి కన్నది. తల్లీ! మీరు చెప్పుడు! ఆ యదువెట్టి క్షత్రియుడు! అట్టివాడు తండ్రిని గౌరవించునా! తల్లిని గౌరవించునా! ఆ తండ్రిని రాక్షస గురువు శపించెను. శాపము గూడ దేవయానివలననే వచ్చినది. ఆమె తల్లీ! మీకు తెలియునో తెలియదోగాని, పట్టి ఓర్వలేనిది. పూర్వాశ్రమమున కచునిచూచి ఓర్వలేకపోయినది. ఇప్పుడు తల్లి శర్మిష్ఠనుచూచి ఓర్వలేకపోయినది. అప్పుడా కచు డామెను శపించెను. ఇప్పు డామె భర్తను ఆమె తండ్రి శపించెను. ఆ శాపము ఈ యాదవులను కొట్టినది!..." అని యత డాగెను. ఆగి, తనలో తాను నవ్వుకొనెను.

"ఏమిరా! విందుడా! అట్లు నీలో నీవే నవ్వుకొనెదవు. ఆ శాపము యాదవుల నెట్లు కొట్టినదో చెప్పవు" అన్నది.

"అదియే చెప్పబోవుచున్నాను తల్లీ! ఆ శుక్రుడు పట్టి బ్రాహ్మ. దేవయాని తన కూతురుకదా! యయాతి ఆమె భర్త కదా! ఆ భర్త ఇంకొక స్త్రీతో కాపుట సహించలేక ఆమె తండ్రితో మొరపెట్టుకున్నది గదా! ఆ తండ్రి ఏమి చేసినాడు. అల్లునిచూచి, "ఓరీ! దుష్ట క్షత్రియ! నీవు తక్షణము వృద్ధుడవుకమ్మురా!" అని తిట్టినాడు. అంతటి యయాతి ఆ క్షణములోవంగి తగ్గి ముసలి యైనాడు. దేవయాని కోరినది ఇదియా! ఆ భర్త శర్మిష్ఠను చూడరాదని ఆమె పట్టుదల. తండ్రి శర్మిష్ఠను శపించునను కొన్నది దేవయాని. ఆమె కీ ఆలోచనయే రాలేదు. తనతండ్రి శర్మిష్ఠ తండ్రికి పురోహితుడు. శర్మిష్ఠ నెట్లు శపించును. అందుకు యయాతిని శపించెను. ఇట్లు జరుగునని దేవయాని యాలోచించలేదు. అప్పుడు తండ్రితో నన్నది గదా! "తండ్రీ! నా భర్త నిట్లు శపించితివి. నా కాపుర మేమైనది! వృద్ధునితో నే నెట్లు కాపురము చేయుదు" అని. శుక్రు డాలోచించినాడు. అప్పటికే ఆయన ఒక కన్నుపోయినది. మిగిలిన యొక్క కంటితో కాకివలె కూతురును చూచినాడు. చూచి ఇట్లనినాడు. "దేవయాని! నిన్నుచూచి వీనిని క్షమించుచున్నాను. సరే! కొడుకుల యౌవనమును గ్రహించి అఘోరించ నిమ్ము." దేవయాని సంతోషించినది. భర్తను వెంటబెట్టుకొని ఇంటికి వచ్చినది. శర్మిష్ఠ నా భర్తను చూడనీయలేదు. తన పుత్రుని, యదువును పిలిచినది. "ఓరీ! యదువు! నీ యౌవనమును నీ తండ్రికిమ్మురా!" అన్నది. యయాతి కన్నులు నిప్పులు కురిసినవి. "ఓసి! బ్రాహ్మణి! ఎంతగా దుష్టురాలవే" అన్నాడు. ఆమె నవ్వినది. "రాజా! నేనేమనుకొన్నావు. కామమే అవతారమెత్తిన దానను! ఆ యౌవన మెవ్వనిదైననేమి, నీయందు నిష్ఠమైనచో నీదే. ఏమిరా! యదువు! ఏమి యాలోచించుచున్నావు" అన్నది. యదువు మెల్లన హసించినాడు. "దేవయాని! శుక్రుని కూతురనిపించినావు! నీ మాట విన్నచో మా వంశమున కుత్తమ గతులుండవు. నీవు దుర్మార్గురాలవు. పరోక్షముగ పుత్రుని యౌవనము ననుభవించుటకు గూడ వెనుదీయని దానవు. నీ ముఖము చూడను" అనినాడు. యయాతి పట్టి భార్యాచార పరాయణుడు. దేవయాని కోరిక ధర్మమైనదికాదు. సరే. మరి నీవి తల్లి నగౌరవపరచు తనమేమి! వీడును ధర్మమెరిగినవాడుకాదు. విలోమ బుద్ధి. వాని జన్మగూడ పట్టిదే. శాపముచేత గ్రసింపబడిన ఆ ముదుసలి యయాతి కన్నులెఱ్ఱబడినవి. "ఓరీ! యదువా! బుద్ధిలేదురా! తల్లి కెదురు చెప్పుచున్నావు" అనినాడు. "తల్లియా! ఈమె! అధర్మము నాచరించుమనునట్టిది తల్లి ఎట్లగును" అనినాడు యదువు. "ఓరీ! భ్రష్టుడా! నీకు ధర్మము గూడ తెలియునురా! తల్లిమాట జవదాటుట ధర్మమురా! నీవు నా పెద్ద కొడుకవు. నా తర్వాత రాజ్యమునకు వత్తువనుకొన్నాను. మరి నీయీ అధర్మాచరణమువలన భయపడుచున్నాను. ఓరీ! యదువా! ఇది నా శాపమురా! నీకు రాజ్యార్హత లేకుండ చేయుచున్నాను. నీకేకాదు. నీ వంశమువారి కెవ్వరికి అర్హత యుండదురా! భ్రష్టుడా! పాప్మావల!" అనినాడు. యదువు నవ్వినాడు. "ఈ రాజ్యము కావలయునని నేను ఏడ్చుచున్నానా! నాకు కావలయునది ధర్మము. ధర్మముకొరకు రాజ్యముమీది అధికారమును నేనే త్యజించుచున్నాను" అనినాడు. ఇట్లు యాదవులు రాజ్యార్హతలేనివారైనారు. మరియును వారివలన క్షత్రియ వంశములన్నియు సంకరమైనవి. ఆ వంశములో నీ శ్రీకృష్ణుడు పుట్టినాడనిగదా చెప్పబడుచున్నది. వానికి గూడ రాజ్యార్హతలేదు."

ఆచార్యాణి యంతయు విన్నది. మందహాసము చేసినది: "ఓరీ! కథ చెప్పినావుగాని, అందులోని అసలు రహస్యము నీ కర్థము కాలేదురా! నేను చెప్పుచున్నాను విను. యదువు సామ్రాజ్యాధికారమును వదలి, ధర్మ సామ్రాజ్య పట్టాభిషిక్తుడైనాడురా! మా తండ్రి శ్రీకృష్ణుడును అట్టిలే ధర్మ సామ్రాజ్యాభిషిక్తుడగునురా! ఇది తెలియనివాడవు, ఏమి చదువు చదువుచున్నావు. నేను ఆచార్యులతో చెప్పెదను. స్వామి! ఈ విందానువిందులు మందబుద్ధులు. వారిని కొంచెము గట్టిగా శిక్షించవలయును" అని అన్నది.

విందానువిందు లిద్దరు తెల్లబోయిరి. ఆశ్రమ హరిణము, కుంటుకొనుచువచ్చి, ఆచార్యాణి యొడిలో తలపెట్టి, మరలలేచి, విందానువిందులను తన బిత్తరి చూపులతోచూచి, వారి ప్రతిభను చూచి నవ్వుచున్నదివలె తల యాడించుచు చెట్లచాటునకు పోయినది.

ఆచార్యాణి యా మృగమును చూచుచు క్షణముండి, "విందా! అనువిందా! ఆ మృగమునకు భగవంతుడు జ్ఞానము నిచ్చినాడురా" అన్నది. ★

న్యూఢిల్లీ లేఖ

7-వ పేజీ తరువాయి

అయితే ఇలాటి వాటిలో విదేశీ మారక ద్రవ్యం హెచ్చుగా కావలసివస్తే, దాన్ని వీలైనంతవరకు తగ్గించుకోవాలి.

పారిశ్రామిక పథకాల విషయంలో:—(1) ఇప్పటికే చాలావరకు పూర్తైన ప్రాజెక్టులకు పూర్తి చేసే కార్యక్రమం త్వరితం చేయాలి. (2) పనులు మందకొడిగా జరుగుతున్న ప్రాజక్టులు అత్యవసర వస్తువుల, రక్షణావసర వస్తువుల ఉత్పత్తికి సంబంధించకపోతేమాత్రం వాటిని వాయిదా వేసుకోవటమో, మానివేయటమో చేయాలి. (3) పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన పథకాలను వాయిదా వేసుకోవచ్చు. లేదా అంచెల వారిగా నడువుకోవచ్చు. రాష్ట్ర ఆర్థిక సహాయ సంస్థ పారిశ్రామిక అభివృద్ధి సంస్థలనుండి వచ్చేఅప్పులూ, సహాయాలనూ దేశరక్షణ లాంటి అతిముఖ్య ప్రాథమిక విషయాలకు మళ్ళించాలి. వ్యవసాయోత్పత్తిని తీవ్రతరం చేసే విషయంలో : (1) దీనికి రాష్ట్ర పథకాలు చేయగల సాయం ఒక్కటే, వ్యవసాయ ఉత్పత్తులను వీలైనంత ఎక్కువ చేయుటమే. అసలు ఈ వ్యవసాయానికి సంబంధించినంతవరకు తృతీయ ప్రణాళికలో భారీ పథకాలు వాటికితగ్గ వస్తుసముదాయం ఉండనే వున్నాయి. అయితే ఆ అధికోత్పత్తి ప్రణాళికలు ఉండాల్సినంత చురుకుగాలేవు. సరఫరాల నిర్వహణం మరింత పటిష్టంగా, శక్తిమంతంగా ఉండాలి. (2) ఆగస్టు 1962లో (ఆహార వ్యవసాయశాఖనుండి, 20 ఆగస్టు 1962 లేఖ నం ఎఫ్ 25—1—62 —సి. యం. ఎఫ్ (కో) చిన్న నీటివసరుల, తదితర వ్యవసాయపు భూములలోని ఉత్పత్తిని తృతీయ ప్రణాళికాలక్ష్యంకన్న 20% పెంచవలసిందిగా రాష్ట్రాలను కోరటం వాటికితగినట్లు అదనపు అవకాశాలు సమకూర్చటం జరిగింది. ఇప్పుడు ప్రతిరాష్ట్రంలోను ఆ వ్యవసాయోత్పత్తుల లక్ష్యాన్ని 50 పెంచాల్సి వుంటుంది. (3) ప్రత్తి, నూనెగింజల ఉత్పత్తిని శీఘ్రతరం చేసేందుకుగాను తగిన చర్యలకు ప్రాధాన్యంఇవ్వాలి.

సమాజ వికాస కేంద్రాల విషయంలో (1) సమాజ వికాసకేంద్రంలోని కార్యకర్తలకు విస్తృత వ్యవసాయం, సరఫరాలు, సహకార, తదితరమైన గ్రామ పంచాయతీపనుల నిర్వహణలు, ఆద్వారా గ్రామీణమైన ఉత్పత్తుల పథకాలవంటివి మాత్రమే అప్పగించాలి. (2) ఇప్పటికే ప్రచారంలో ఉన్న గ్రామీణ నీటి సరఫరా పథకాలు, సంఘ సేవా దళాలతోపాటు, సమాజవికాస కేంద్రాలకు కేటాయించిన ధనాన్ని వ్యవసాయ ఉత్పత్తులను వీలైనంత ఎక్కువగా పెంచేందుకు వినియోగించాలి. (3) తృతీయ ప్రణాళికలో మెట్టపైరుల ఉత్పత్తికి 22000000ల ఎకరాల భూమిని లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది. దీన్నిఇప్పుడు 50000000 ల ఎకరాలకు పెంచాలి. ఈ బాధ్యతను సమాజాభివృద్ధి సంఘంకు అప్పగించాలి. దీన్ని జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితులు, బ్లాకులు గ్రామాలు నిర్వహించాలి.

పాలు, పండ్లు కాయగూరలు చేపలు కోడిగుడ్ల ఉత్పత్తి విషయంలో త్వర త్వరగా ఏయే కాయగూరలు ఉత్పత్తి చేయుటానికి వీలుంటుందో అంత త్వరగానూ ఉత్పత్తి చేసేందుకు ప్రయత్నించాలి. నగరాల్లోనూ, పట్నాల్లోను ప్రత్యేక ప్రయత్నాలు చేయాలి. ప్రస్తుతం పథకాలను తీవ్రతరం చేసేందుకు సవిరమైన ప్రతిపాదనలతో వివిధ రాష్ట్రాలకూ పంపించాలి.

సహకారానికి సంబంధించినంతవరకూ సహకార ఋణాల అమలు, కోఆపరేటివ్ మార్కెటింగ్, సహకార సేద్యాల పథకాల అమలు చాలా త్వరితంగా జరగాలి. కార్మిక సహకారం, వినియోగదార్ల సహకార సంఘాల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాలి.

రోడ్లు, రోడ్లమీద రవాణా సంబంధించినంతవరకు బలహీనంగా ఉన్న వంతెనలూ కీలక ప్రధానమైన రోడ్ల విషయంలోనూ చాలా శ్రద్ధ తీసుకోవాలి. రోడ్లతో సంబంధంలేని గ్రామాలకు కీలక కేంద్రాలకు కలుపుతూ రోడ్లు నిర్మించాలి మిగిలిన రహదార్ల నిర్మాణం విషయం కొంత కాలం వాయిదా వేసుకోవచ్చు.

జాతీయాకరణం చేయబడిన వ్యవస్థలలో ప్రయాణికులకు చేరవేసేందుకు అదనపు బస్సుల సరఫరా వీలైనంతవరకు తగ్గించుకోవటమో వీలైతే ప్రస్తుతానికి వాయిదా వేసుకోవటమో మంచిది.

విద్యారంగంలో (1) సెకండరీ స్థాయి బోధనను విస్తృతంచేసే కార్యక్రమం వీలైనంతవరకు నెమ్మదిగానే సాగించుకోవాలి. (2) ఉన్నత పాఠశాలను, హైయర్ సెకండరీ పాఠశాలలుగాను, ప్రాథమిక విద్యా కేంద్రాలను ప్రాతిపదిక విద్యా కేంద్రాలుగాను మార్చే కార్యక్రమాలు ప్రస్తుతం మందకొడిగా సాగించాలి. ఆపివేయాలి.. (3) కొత్త విశ్వవిద్యాలయాలు, కళాశాలలు స్థాపించే కార్యక్రమం మానివేసి దానికి బదులుగా చిన్న చిన్న కళాశాలల్లో ఎక్కువమందిని చేర్చుకోవాలి. (4) సాంస్కృతిక కార్యకలాపాలను విస్తృతంచేసే ప్రణాళికలు ప్రస్తుతానికి వాయిదావేయాలి.

ఆరోగ్యానికి సంబంధించినంతవరకు, ఎంతో అవసరమైతే తప్ప ఏ కొత్త ప్రణాళికల అమలుకూ పూనుకోరాదు.

తక్కువ వేతనాల ఉద్యోగులకు, ఇళ్ళు పారిశ్రామిక వాడలు, ఏర్పాటు మురికిపేటల నిర్మూలన లాంటివి వాయిదా వేయాలి.

గృహనిర్మాణాదుల విషయమై భూములను కొనటం మాత్రం మానరాదు. అయితే ఆ మూల్యం రక్షణ నిధి పత్రాల రూపంలో గానీ, రక్షణ బాండ్ల రూపంలో కానీ చెల్లించాలి. ★

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Stre t, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA

